RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 352 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మార్చి, 29, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## మయన్మార్, థాయిలాండ్‌లలో...

# భారీ భూకంపం..

## 182 మంది మృతి

### ఆగ్నేయాసియా దేశాలను వణికించిన భారీ భూకంపం - 7.7 తీవ్రతతో భూకంపం...

### - మయన్మార్ లో ఒక్కరోజే మూడు వరుస భూకంపాలు



న్యూఢిల్లీ,మార్చి 28:మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం విలయం సృష్టించింది. భారీ భవనాలు సైతం నేలమట్టం అయ్యాయి. మయన్మార్ లో పలు చోట్ల రోడ్లు బీటలు వారాయి. ఒక్కరోజులోనే మూడు వరుస భూకంపాలు ఈ చిన్న దేశాన్ని వణికించాయి. మయన్మార్ లో భూకంపం కారణంగా ఇప్పటివరకు 182 మంది మృతి చెందారు. భవనాల శిథిలాల్లో చిక్కుకుని 370 మంది గాయపడ్డారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితుల దృష్ట్యా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అటు, థాయిలాండ్, బంగ్లాదేశ్ లోనూ నేడు భూకంపాలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.3గా నమోదైంది. వరుసగా మూడుసార్లు వచ్చిన భూకంప ధాటికి పలు ఎత్తైన భవనాలు పేక మేడల్లా కూలిపోయాయి. శిథిలాల కింద భారీగా ప్రజలు చిక్కుకు పోయినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ భూకంపం నేపథ్యంలో, అక్కడి భారతీయ పౌరులకు సహాయం అందించేందుకు భారత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది. ఈ సేవలు మయన్మార్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఉంచింది. భూకంపం వల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితుల్లో భారతీయులు తమ భద్రత, సహాయం కోసం ఈ హెల్ప్‌లైన్



నంబర్‌లను సంప్రదించవచ్చు నని పేర్కొంది. హెల్ప్‌లైన్ వివరాలు : హెల్ప్‌లైన్ నంబర్ 095-9255412602. మయన్మార్, బ్యాంకాక్ లో చిక్కుకున్న భారతీయులు ఎవరైనా భారత ఎంబసీని నేరుగా సంప్రదించవచ్చని తెలియజేసింది. వరుసగా మూడుసార్లు వచ్చిన భూకంప ధాటికి పలు ఎత్తైన భవనాలు పేక మేడల్లా కూలిపోయాయి. కూలిపోతున్న భవనాలు, భయంతో పరుగులు తీస్తున్న జనంతో కూడిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం రేపుతున్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 55 మంది మృతి చెందినట్టు ప్రభుత్వం ప్రకటించగా.. వందలాది మంది గల్లంతైనట్టు తెలిపింది. కాగా బ్యాంకాక్ పర్యటనకు వెళ్ళిన తెలంగాణకు చెందిన ఓ ఎమ్మెల్యే కుటుంబం భూకంప ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారని సమాచారం.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో మోదీ పర్యటన ఖరారు..!



న్యూఢిల్లీ,మార్చి 28: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ , శ్రీలంక పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఏప్రిల్ 3 నుంచి 6 తేదీ వరకూ ఆయన పర్యటను ఉంటుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు థాయ్‌లాండ్ వెళ్తున్న మోదీ.. ఏప్రిల్ 3,4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరిగే 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' సదస్సులో పాల్గొంటారు. కొత్తగా ప్రకటించిన "మహాసాగర్ పాలసీ" కింద ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించాలనే భారత్ విజన్‌కు అనుగుణంగా పీఎం పర్యటన సాగనుంది. ప్రధాన మంత్రి థాయ్‌లాండ్‌లో పర్యటించనుండటం ఇది మూడోసారని కేంద్ర విదేశాంగ శాఖ (ఎంఈఏ) తెలిపింది. థాయ్ లాండ్, శ్రీలంకలో ప్రధాని పర్యటించనుండటం, 6వ బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనడం ద్వారా ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్, ఇండో-పసిఫిక్ విజన్‌లపై భారత్‌కు ఉన్న కమిట్‌మెంట్‌ను చాటుతుందని పేర్కొంది.

## పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా కల్పించలేం

### తేల్చిచెప్పిన కేంద్రం...



న్యూఢిల్లీ, మార్చి 28: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## అమెరికాలో పర్యటించనున్న రాహుల్..!



న్యూఢిల్లీ,మార్చి 28: కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఏప్రిల్ 19 నుంచి అమెరికాలో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. తన పర్యటనలో భాగంగా బ్రౌన్ యూనివర్శిటీని ఆయన సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. రాహుల్ ఎన్ని రోజులు పర్యటిస్తారనే దానిపై పార్టీ నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన లేదు.రాహుల్ గాంధీ ఇంతకు ముందు 2024 సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటించారు. తన పర్యటనలలో భాగంగా డల్లాస్‌కు వెళ్లి టెక్సాస్ యూనివర్శిటీ విద్యార్థులు, టీచర్లతో భేటీ జరిపారు. ప్రవాస భారతీయలను ఉద్దేశించి కూడా మాట్లాడారు. డల్లాస్ నుంచి వాషింగ్టన్ డీసీ వెళ్లారు. అక్కడి జార్జిటౌన్ యూనివర్శిటీలో విద్యార్థులు, ఫ్యాకల్టీతో సమావేశమయ్యాయి.

## భావప్రకటనా స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో భాగమే : సుప్రీం



న్యూఢిల్లీ,మార్చి 28: భావ ప్రకటనా స్వేచ్ఛపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్య దేశంలో ఒక భాగమని.. దాన్ని పరిరక్షించడం కోర్టుల బాధ్యత అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇ మ్రాన్ ప్రతాప్‌గర్హి కేసు విచా రణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వాక్ స్వాతంత్ర్యం అనేది ప్రజాస్వామ్య సమాజంలో ఒక అంతర్భాగమని.. దాన్ని రక్షించడం కోర్టుల విధి అని స్పష్టం చేసింది.గుజరాత్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి గతేడాది అనగా 2024, డిసెంబర్‌లో తన ట్విట్టర్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేశారు.

## ఎపిక్ నంబర్లు, స్టాండింగ్ కమిటీపై చర్చకు ప్రతిపక్షాల పట్టు...

న్యూఢిల్లీ,మార్చి 28:ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశం నుంచి వెళ్లిపోయారు. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మర్యాద, ఔచిత్యం లేకపోవడంతో అసంతృప్తి చెందిన జగదీప్ ధన్‌కర్ సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు రాజ్యసభ సెక్రటేరియట్ వర్గాలు తెలిపాయి. బడ్జెట్ సమావేశాల చివరి వారం కావడంతో.. రాజ్యసభలో చర్చించాల్సిన అంశాలపై శుక్రవారం బీఏసీ ఏర్పాటు చేశారు. కాగా, సమావేశానికి హాజరైన ఎంపీలు డూప్లికేట్ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు నంబర్లు, బిల్లులను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పరిశీలనకు పంపడంపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది.

## అభివృద్ధి చేయడం నేర్చుకోండి..



### కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సలహా

హైదరాబాద్,మార్చి,28,తెలంగాణ పత్రిక: హైదరాబాద్ నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అభాగ్యంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49% తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41% క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్దాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు.

## చరిత్రలో నిలిచిపోయేలా అసెంబ్లీ సెషన్స్ : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,మార్చి,28,తెలంగాణ పత్రిక: 2025-26 బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని ఈ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఎంతో ఉందన్నారు. శుక్రవారం శాసనమండలి మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయట పడ్డాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర అప్పులు మొత్తం రూ.4 లక్షల 42 వేలు అని పార్లమెంటులో కేంద్రప్రభుత్వం ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత మండిపడ్డారు. శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించిందని సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టినట్లు చెప్పారు.

## కునాల్ కామ్రాకు ముందస్తు బెయిల్

న్యూఢిల్లీ,మార్చి 28:స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు మద్రాసు హైకోర్టుముందస్తు బెయిల్) మంజూరు చేసింది. ఇటీవల కామ్రా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తీవ్ర దూమరాన్ని రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామ్రాపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా.. వచ్చేనెల 7 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది ధర్మాసనం.

## సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ రాయికోడ్ మండల వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 28 సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ శివప్రసాద్ రాయికోడ్ మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ చేసిన దుఃఖాన వివరాలు శ్రీ సాయి ఫర్టిలైజర్స్– చిమ్నాపూర్ మన గ్రోమోర్ సెంటర్ – రాయికోడ్ శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ – రాయికోడ్ ఇందూర్ సొసైటీ దుకాణాల ను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో బాగంగా ఫర్టిలైజర్ దుఖాన డీలర్లకు క్రింది సూచనలు ఎరువుల,విత్తన మరియు పురుగుమందుల లైసెన్సు లను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి రోజు వారీ ఎరువుల వివరాలను స్టాక్ రిజిష్టర్ లలో తప్పనిసరిగా పొందుపరచాల అలాగే ప్రతి ఎరువుల షాప్ లలో స్టాక్ బోర్డులు పెట్టీ,రోజువారీ ఎరువుల వివరాలు పొందుపరచాలి అని తెలియజేశారు ఈ తనిఖీలో రాయికోడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక పాల్గొన్నారు

## బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో వ్యాయామశాల ప్రారంభం



గజ్వేల్ టౌన్, మార్చి 28, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం మైలారం గ్రామంలో గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో వ్యాయామశాల ఏర్పాటు చేశారు. మైలారం గ్రామస్థుల ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన వ్యాయామశాలను సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. అందరూ వ్యాయామశాలను ఉపయోగించుకొని శారీరకంగా, దృఢంగా ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో హనుమాన్ వ్యాయామశాల ఏర్పాటే లక్ష్యంగా బజరంగ్ దళ్ శాఖ పని చేస్తుందన్నారు. వ్యాయామశాల ఏర్పాటుకు ఆర్థికంగా సహాయం అందజేసిన డాక్టర్ నాగేందర్ సన్ రైస్ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బజరంగ్ దళ్ శాఖ సభ్యులు, మైలారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే-జహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 28)ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే అని విధుల నిర్వాహనలో చేసిన సేవలను ప్రజలు కలకాలం గుర్తించుకుంటారని జహీరాబాద్ ఆర్ టిసి డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ అన్నారు గురువారం డిపోలో కండెక్టర్గా సేవలు అందించిన బొంతప్ప వదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో కండెక్టర్ దంపతులను మేనేజర్ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు విధి నిర్వాహణలో బొంతప్ప చేసిన సేవల గుర్తింపుగా సంస్థ ఎండి సజ్జనార్తో బొంతప్ప సన్మానం అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు

## మాకు జీతాలు ఇవ్వండి- 1962 సిబ్బంది వేడుకలు

ఏటూరునాగారం(ములుగు) మార్చి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:ములుగు జిల్లా 1962 పశు సంచార వాహన సేవ సిబ్బంది బాధ చెప్పలేనిది, తీరనిది కొన్ని నెలలుగా జీతాలు రాక,ప్రభుత్వం నిధులు విడుదల చెయ్యక అర్థాకలితో విధులకు హాజరై పండుగలకు ,కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలకు దూరంగా ఉండి ,నెలవారీ ఖర్చులు చెల్లించక ఎవరికి చెప్పికోవాలో తెలియక సతమతం అవుతున్నారు.ఒకటి కాదు రెండు కాదు మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ములుగు జిల్లా మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1962 కి నిధులు కేటాయించామని చెప్పిన సందర్భాలు గాలికి వదిలేశారని కనీసం అత్యవసర సేవలు చేసే సిబ్బందికి చెల్లించాల్సిన కొద్దిపాటి వేతనాలు కూడా చెల్లించకుంటే ఎలా అని వారి బాధనుచెప్పుకొచ్చారు.తక్షణమే మాకు రావాల్సిన వేతనాలు విడుదల చేసి మమ్మల్ని అద్దుకొని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని జిల్లాల్లోని 1962 సిబ్బంది సమ్మె చేస్తామని అన్నారు. ఉన్నవారు డాక్టర్ అనూష,పారవేట్ ధనుంజయ్,హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ నవీన్ ఉన్నారు.



# చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా

### - అక్రమంగా నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ ని వెంటనే సీజ్ చేయాలి

### - చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డిమాండ్

మార్చి 28 (తెలంగాణ ప్రతిక):చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఎదుట శుక్రవారం రోజున ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని శుభోదయ ను స్కూల్ ఎలాంటి పర్మిషన్ లేకుండా శ్రీ చైతన్య స్కూల్ అని అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులకి అడ్వాన్స్ టెన్త్ పరీక్షలు జరుపుతున్నారని వారు అన్నారు అదేవిధంగా ముందస్తు పుస్తకాలని ఇప్పుడే కొనుగోలు చేయాలని విద్యార్థులని విద్యార్థి తల్లిదండ్రులని ఇబ్బందులకి గురి చేస్తున్నారని వారు అన్నారు ఈ శ్రీ చైతన్య స్కూల్ పై అనేక సార్లు విద్యాశాఖ అధికారులుమీకు కంప్లైంట్ ఇచ్చిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం ముమ్మాటికి సిగ్గుచేటని వారు అన్నారు వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చేర్యాల పట్టణంలోని శుభోదయ స్కూల్లో అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు చేస్తూ నాన్ క్వాలిఫైడ్ వారితో అడ్వాన్స్ టెన్త్ క్లాసెస్ చెప్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి



లేని పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ డివిజన్ నాయకుడు రాకేష్ సంజు శివ రాజు చరణ్ ఇతరులు పాల్గొన్నారు

# యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు సన్నద్ధం కావాలి

### - జిల్లాలో 419 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.!- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 28 (తెలంగాణ పత్రిక): జిల్లా వ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను అదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 419 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని ఆయా ప్రాంతాలలో వరి కోత జరుగుతున్న క్రమంగా ఏప్రిల్ మొదటి వారం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్న రకం ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో దొడ్డు రకం సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు? ఏప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలకై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్ని లలో లోడ్ చేసి వివిధ గోదాములకు తరలించేందుకు సరిపడినన్నీ లారీలను అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ లకు తెలిపారు. కేంద్రాల్లో ఎలాంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాలలో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ అధికారులకు తెలిపారు. అకాల వర్షాలు మరియు రాళ్ల వానలు బారిన పడకుండా కేంద్రాలలో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మరియు సెంటర్ అధికారులకు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే రెండు నుంచి మూడు రోజుల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. జిల్లాలో బ్యాంకులలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్డీఎం కి తెలిపారు. క్రితం లాగానే రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి సహకరించాలని ఎలాంటి జాప్యం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా సివిల్ సప్లై అధకారి తనుజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీష్, ఎల్ డి ఎం హరిబాబు, డి ఎం మార్కెటింగ్ నాగరాజు, డి ఏ ఓ రాధిక, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి :సిఐటియు డిమాండ్

తెలంగాణ పత్రిక/కొల్చారం/ ఆటో కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కేదార్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ఏడుపాయల రోడ్డు ఆటో కార్మికులతో సమావేశమై మాట్లాడుతూ ఆటో కార్మికులు గత 16 నెలల కాలం నుండి గిరాకిల్ లేఖ దివాలా తీస్తున్నారు అన్నారు చదువుకున్న యువతకు ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో ఆటోలు తీసుకొని రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేసిన తర్వాత ఆటో కార్మికుల జీవితాలపై దెబ్బ పడింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో రాసుకున్నప్పటికీ 16 నెలలు గడిచిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయి ఆటో కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు ఆటో కార్మికులు ఆటో నడపకుంటూ ఆ రోజు వరకు వచ్చిన కిరాయిలతోనే రాకపోతే వస్తువులతోనే జీవితం గడుపుతున్నా రన్నారు భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్టుగా ఆటో కార్మికులకు




వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను ఆ బోర్డు ద్వారా ఆటో కార్మికులకు అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆటో కార్మికుని కి ఏదైనా ప్రమాదం జరిగితే అతని కుటుంబం రోడ్డున పడుతుందన్నారు జీవనోపాధి కోసం ఆటో లు నడుపుకుంటున్నార న్నారు. వెంటనే వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. ఆటో కార్మికులు సుధాకర్ ఆంజనేయులు శ్రీనివాస్ పాషా బాయ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

ఏటూరునాగారం(ములుగు) మార్చి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్ లతొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు



కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డి ఎస్ పి రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,28, (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట, మేదరమట్ల వెళ్లే దారి మధ్యలో తరచూ యాక్సిడెంట్ అవుతుండేవి ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టించి శుభ్రం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని మద్యం సేవించి వాహనాలను నడపడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో అనేక కుటుం బాలు వీధిన పడుతున్నాయన్నారు. వాహనాలు నడిపే వారు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. అతి వేగం, ఓవర్ లోడ్, అజాగ్రతతో ప్రమా దాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మె ట్, కారు నడిపే వ్యక్తులు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ ప్రమాదాలు జరగడంతో పాటు చట్ట ప్రకారం నేరమని, అదే మైనర్‌లు వాహ నాలను నడప కూడదని తెలిపారు.

## మస్జిద్-ఎ అక్స నూతన కమిటి



(బంగాళ పత్రిక)ఇనుగుర్తి మార్చి 28: స్థానిక మస్జిద్–ఎ అక్స నూతన సదర్ సహాబ్ గా మహమ్మద్ నబి తో పాటు కమిటీని గురువారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నాయిబ్ సదర్ గా మహమ్మద్ అమీర్,కార్యవర్గ సభ్యులుగా ఖలీల్, షేక్ యాకుబ్ పాషా, జలీల్, సలీం, మహబూబ్ పాషా, హకీమ్, యాకుబ్ పాషా లను ఎంపిక చేశారు.గౌరవ అధ్యక్షులుగా తాజుద్దీన్ ఖాన్, అమీర్ లను ఎన్నుకున్నారు. నూతన సహాబ్ నబి మాట్లాడుతూ..తన పై నమ్మకం ఉంచి సదర్ గా ఎన్నుకున్నందుకు నాయకులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోలిసాబ్ అబ్దుల్ రహమాన్ ముస్లింలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి కృతజ్ఞతలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు భూక్య దస్రు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చేందుకు తీర్మానం చేసి, కేంద్రానికి పంపినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, కొత్తగూడెం ఎమ్మెల్యే గారికి, గిరిజన ఎమ్మెల్యే లందరికీ ధన్యవాదాలు.గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా జబ్బర్ లాల్ , జిల్లా నాయకులు అజ్మీరా జానీ , భూక్య కృష్ణ , మూడ్ హరి బాబు , భూక్య రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం లోని వికేఓసిని పూర్తిగా సింగరేణి కార్మికులతోనే నడపాలి

### కాపు,కృష్ణ, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 28 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న వి.కే.ఓ.సీ ని ప్రైవేటు వ్యక్తులకు కాకుండా గతంలో జికేఓసి ని నడిపించన విధంగా ఓబీ,మరియు కోల్ పూర్తిగా మన సింగరేణి ఉద్యోగులతో తీసి నడిపించాలని జికేఓసి మేనేజర్ శ్రీ మురళి కి వినతి పత్రం ఇచ్చి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్.కి కార్మికుల వినతిని పంపవలసిందిగా కోరడం జరిగింది. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత. ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల అనేక హక్కులు తీసుకురావడం జరిగిందని అన్నారు. గెలిచిన యూనియన్లు సింగరేణిలో గెలిచిన నాటినుండి కార్మికులకు ఏ ఒక్క హక్కు తీసుకురాలేదు కార్మికులకు ఇచ్చిన హామీలు పట్టించుకోవడమే మరిచారని ఇప్పటికైనా అన్ని యూనియన్ కలుపుకొని అయినా వికే ఓసి ని సింగరేణి కార్మికులతో నడిపే విధంగా ఎండి ని, ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య సెంట్రల్ కమిటీ మెంబెర్స్ కాగితపు విజయకుమార్, బొరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రెటరీ రాజ్ కుమార్, పివికే 5 ఫిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, టీబీజీకేస్ నాయకులు మరియు జికేఓసి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సుంకాల యుద్ధం - బలహీన పడుతున్న అమెరికా ఆధిపత్యం

ప్రపంచం మీద పెత్తనం చెలాయిస్తున్న శక్తులు తమ ప్రచార దిశను మార్చుకున్నట్టుంది. నిన్నటిదాకా అంతర్జాతీయ వాణిజ్యం మీద ఏ దేశమూ ఎటువంటి ఆంక్షలూ విధించకూడదని, ఆంక్షలు లేని వాణిజ్యం భాగస్వాము లందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తమ తమ దేశాల ప్రయోజనాలను రక్షించుకోవడమే ప్రధానంగా మారినట్టు కనిపిస్తోంది. దానితోబాటు పాత కాలపు వలసాధిపత్య భావాలను కూడా మళ్ళీ ప్రకటిస్తున్నారు. ఈ ప్రపంచాన్ని శాసించే హక్కు తమకే ఉందన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అమెరికా వివిధ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులే ఎక్కువ. అమెరికా నుండి ఆ దేశాలకు జరిగే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ట్రంప్ అటువంటి దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తున్నాడు. ఈ చర్యల్లో ఆర్థిక హేతుబద్ధత కన్నా ప్రజలను ఆకట్టుకోవడమే ప్రధానంగా కనిపిస్తోంది. గతంలో అమెరికా చాలా ఉదారంగా ఇతర దేశాల ఎడల వ్యవహరించినట్టు, దానివలన ఆ దేశాలన్నీ ప్రయోజనాలు పొందినట్టు, ఇప్పుడు అమెరికా తన స్వంత దేశపు పరిశ్రమల రక్షణకు, తన స్వంత కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడానికి సుంకాల పెంపు తప్పదన్నట్టు ఈ నాటకం నడుస్తోంది. పెట్టుబడి ఎప్పుడూ రంగులు మారుస్తూనే వుంటుంది. నయా ఉదారవాద శకం ప్రపంచం మీద తన విధానాలను రుద్దడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ వంటి సంస్థలను సాధనాలుగా వాడుకోవడంతో ఆవిష్కరించబడింది. ప్రపంచంలో ఎక్కడెక్కడ చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టవచ్చో, అక్కడికల్లా ప్రపంచ పెట్టుబడి తరలిపోయింది. ఎక్కడ సహజ వనరులు చౌకగా దొరుకుతాయో అక్కడ వాటిని చేజిక్కించుకుంది. ఒకదాని వెంట మరొకటిగా దేశాలు ఈ నయా ఉదారవాద పెత్తనానికి లొంగిపోయాయి. పోటీ ప్రపంచం అనే పేరుతో తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద తమకున్న నియంత్రణను విడిచిపెట్టి, తమ పాలనా విధానాలను తామే రూపొందించుకునే హక్కును సైతం గాలికొదిలేశాయి. దిగుమతుల మీద ఆంక్షలు ఎప్పుడైతే సడలించడం జరిగిందో అప్పుడు ఆ యా దేశాల్లోకి పెద్దపెట్టున సరుకులు వచ్చిపడడం మొదలైంది. దాని వలన దేశీయ పరిశ్రమలు దెబ్బ తిన్నాయి. ఈ విధానాలకు లోబడి వ్యవహరించడానికి నిరాకరించిన చైనా వ్యూహాత్మకంగా తన స్వంత శక్తి సామర్ధ్యాలను పెంచుకోవడం మీద కేంద్రీకరించింది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడగల సామర్ధ్యాన్ని పెంచుకుంది. చాలామంది ఆర్థిక వ్యాఖ్యాతలు చైనా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్న వాస్తవాన్ని గుర్తిస్తున్నారు కాని అలా ఎదగడానికి కారణం చైనా నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇమిడేందుకు తిరస్కరించి తన స్వంత విధానాలను అమలు చేయడమేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించరు. ప్రస్తుతం జి-7 దేశాలు నమోదు చేస్తున్న ఆర్థిక వృద్ధిరేటు కన్నా ఎక్కువ వృద్ధిరేటుతో ఉన్న దేశాలు బ్రిక్స్ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అగ్ర స్థానం క్రమంగా చేజారుతోంది. అందుకే దిక్కు తోచని స్థితిలో పడి గతంలో తాను ప్రవేశపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య సూత్రాలను ఇప్పుడు తానే ఉల్లంఘిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు 'జాతీయ ప్రయోజనాల' గురించి మాట్లాడుతోంది. ఎంత గొప్పగా జాతీయ ప్రయోజనాల గురించి మాట్లాడినా, అదనంగా విధించిన సుంకాల వలన అమెరికాకు దిగుమతి అయ్యే సరుకుల ధరలు పెరుగుతాయి. దానివలన అమెరికన్ పౌరులు ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి వస్తుంది. ఇంకో పక్క ఈ కొత్త సుంకాలపై అంతర్జాతీయ పెట్టుబడి ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో, ఆ యా దేశాలు అమెరికాతో తమ వాణిజ్య సంబంధాలను ఏ విధంగా మార్చుకుంటారో చూడాలి. దీని పర్యవసానాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏ విధంగా స్వీకరిస్తుందో అదీ చూడాలి. వాణిజ్య సంబంధాలలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి, సరఫరా చెయిన్లను ఏ విధంగా దెబ్బ తీస్తాయో అది కూడా పరిశీలించాలి. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు రానున్న కాలంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో చూడాలి. భారతదేశానికి, అమెరికాకు నడుమ 125 బిలియన్ల డాలర్ల (12,500 కోట్ల డాలర్లు లేదా రూ.10, 79,500 కోట్లు) వాణిజ్యం సాగుతోంది. అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసే సరుకులపై విధించే సగటు సుంకం ఇప్పుడు 2.8 శాతం ఉంది. అదే అమెరికా భారతదేశానికి ఎగుమతి చేసే సరుకుల మీద సగటు సుంకం 7.7 శాతం ఉంది. ఇప్పుడు అమెరికా కూడా భారతదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకుల మీద 7.7 శాతానికి సుంకాన్ని పెంచనుంది. దీని వలన వివిధ రంగాలలో వివిధ రకాలుగా ప్రభావం పడుతుంది. ట్రంప్ కోరుతున్నట్టు అమెరికా నుండి మనకు దిగుమతి చేసుకునే సరుకులపై మనం సుంకాన్ని గనుక తగ్గిస్తే అప్పుడు అక్కడి నుండి ఎక్కువగా దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్ లో చౌకగా లభిస్తాయి. మన స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు రేట్లు ఇంకా తగ్గిపోతాయి. అదే మనదేశం నుండి ఎగుమతి అయే సరుకులపై అమెరికా ఎక్కువ సుంకాన్ని విధిస్తే ఇక్కడి నుండి మనం పంపే ఆటో విడి భాగాలు, మాంసం తదితర ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులు, వజ్రాలు, బంగారు ఆభరణాలు, రసాయనాలు, ఔషధాలు వంటివి మరింత ఖరీదౌతాయి. అప్పుడు వాటికి అమెరికాలో డిమాండ్ తగ్గుతుంది. ఒక తాజా అధ్యయనం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి చేసే ప్రాసెస్డ్ ఫుడ్ మీద సుంకం 32.37 శాతం పెరుగుతుంది. అదే విధంగా ఆటో విడి భాగాల మీద 23.10 శాతం, వజ్రాలు, ఆభరణాల మీద 13.32 శాతం, రసాయనాలు, ఔషధాల మీద 8.63 శాతం పెరుగుతుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మీద, లెదర్, పేపర్, గ్లాస్, ప్లాస్టిక్ వస్తువుల మీద, జౌళి, దుస్తుల మీద, యంత్రాల మీద, కంప్యూటర్ తయారీలో ఉపయోగించే ఖనిజాల మీద, వివిధ రకాల లోహాల మీద సుంకాలు పెరుగుతాయి. సుంకాలు పెరిగితే మనం ఎగుమతి చేసే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతులు తగ్గవచ్చు. మరోపక్క అమెరికా తాను భారతదేశానికి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తుల మీద విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని పట్టుబడుతోంది. ప్రస్తుతం ఇండియా నుండి అమెరికాకు ఎగుమతి అయే వ్యవసాయోత్పత్తుల మీద అక్కడ 5.3 శాతం సుంకం పడుతోంది. అదే అమెరికా నుండి ఇండియాకు వచ్చే వ్యవసాయోత్పత్తుల మీద 37.7 శాతం సుంకం విధిస్తున్నాం. ఇప్పుడు గనుక అమెరికా కోరిన విధంగా అక్కడి నుండి వచ్చే దిగుమతులమీద సుంకాన్ని 5.3 శాతానికి తగ్గిస్తే అది మన భారతీయ రైతుల పాలిట వినాశనకరంగా మారుతుంది. అమెరికా తన వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తోంది. అక్కడి అగ్రో-ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని గుత్తాధిపతులు ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని భారతీయ మార్కెట్లను తేలికగా ఆక్రమిస్తారు. దాని ఫలితంగా ఇక్కడ ఉన్న చిన్న చిన్న రైతులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోతారు. ఇప్పటికే వినిమయ సరుకుల ఉత్పత్తి రంగంలో దిగుమతుల దాడి ఫలితంగా దేశీయ పరిశ్రమలు దారుణంగా దెబ్బ తినిపోయాయి. ఇకపైన రైతుల పరిస్థితీ అలాగే అవుతుంది.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలి

## - దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను



కొండపాక, మార్చి 28,(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ విగ్రహ ధ్వంస ఘటనను దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుల బాకీ చంద్రబాను తీవ్రంగా ఖండించారు. కొండపాక మండలం లోని దమ్మక్కపల్లి గ్రామంలో గురువారం జరిగిన అంబేద్కర్ విగ్రహ విధ్వంసాన్ని ఖండిస్తూ దుద్దెడలో విలేకరుల సమావేశంలో దళిత సేన నాయకులు చంద్రబాను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవీన యుగములో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞాని అని గుర్తించబడిన సమయంలో ఆయన విగ్రహాన్ని కూల్చివేయడం సమంజసమైనది కాదన్నారు.అది చట్ట విరుద్ధమైన చర్యగా భావించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి చర్యలు ఎవరు కూడా చేయకూడదని విగ్రహాలు కూల్చినంత మాత్రాన వ్యక్తులలో ఉన్నటువంటి అభిమానాన్ని ఎవరు పాతర వెయ్యలేరని ఆయన తెలిపారు. మానవులందరూ సమానమే అని రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ,సమానత్వం సౌభ్రాతృత్వం నిలబడాలని కృషి చేసినటువంటి అంబేద్కర్ యొక్క విగ్రహాన్ని ప్రారంభం కాక ముందుకే ఆ వ్యక్తి కూల్చివేయడం సమంజసమై నది కాదని వారు తెలిపారు.ఆ వ్యక్తి పైన చట్టపరమైన శాఖా పరమైన చర్యలను తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్,మహేష్ బాబు,వర కుమార్,శ్రావణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పోలాలు?

## - ప్రపంచఅందల పోటీలా ఏది ముఖ్యం -



డోర్నకల్ మార్చి 28(తెలంగాణ పత్రిక): ప్రగతి శీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు).. దంతాలపల్లి మండలం : స్థానిక మండల కేంద్రము తహశీల్దార్ కు ఉడ్గుల కనకమ్మ డివిజన్ సహయ కార్యదర్శి అధ్యక్షతన ముఖ్య అతిథిగా హాజరైన పగిడిపాల తిరుపతక్క (పిఓడబ్ల్యు)లు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు మెమొరాండం ఇచ్చిన, అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ " మే5-31 జరుగుతున్న 72 వ ప్రపంచ సుందరి పోటీలు (మిస్ వరల్డ్) హైదరాబాద్ లో జరగడం. ద్వారా ఉద్యోగాలు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు... ప్రజలకు తినడానికి తిండి తాగడానికి నీళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తానే అంటే తందనా అనడం ఇంకా గమ్మత్తుగా ఉంది అని దుయ్యబట్టారు... ప్రజలకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు, సిసి రోడ్లు సైడ్ కాల్వలు నిర్మించాలని ఇది వదిలిపెట్టి మాట్లాడేది భారతమాత ముచ్చట్లు చేసేవి స్త్రీ ని అగండి సరుకుగా కొలతలు నగ్నంగా ప్రదర్శనలు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థ అవమానించడమే అన్నారు 4 కోట్ల ప్రజల ముక్తా కంఠంతో ప్రపంచ సుందరి పోటీలు ఏక కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు... ఈకార్యక్రమంలోఉడ్గుల ఐలమ్మ ,సుశీల దుబ్బాక,భూపతి లక్ష్మి గోడిశాల కమలమ్మ,చంద్రకల చెల్లుమల్ల పాల్గొన్నారు.

# కోటి రూపాయలు పైనే విలువైన గంజాయి దహనం





మహబూబాబాద్ మార్చి28(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు.కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మరియు మాధకద్రావ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూ బాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశా రు.

# బంజారా బిడ్డ డాక్టర్ రాంచందర్ నాయక్ కు (లంబడిలకు) మంత్రి పదవి ఇవ్వాలి

## - కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో బంజారాలది కీలక పాత్ర- మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ -ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్





డోర్నకల్ మార్చి 28(తెలంగాణ పత్రిక):పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి కాంగ్రెస్ ప్రభుత్వని నీలబెట్టడంలో బంజారా సమాజం ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించిందని ఇందిరా గాంధీ గారి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి బంజారా బిడ్డలకు ఒక అవినామభావ సంబంధం ఏర్పడిందని ఇప్పటికి బంజారా తండాలలో ఇందిరా గాంధీ గారిని గుర్తు చేసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ త్యాగాలను గుర్తు చేసుకుంటారని, ఇందిరమ్మ అంటే మాకు రిజర్వేషన్ కల్పించిన తల్లిగా భావిస్తారని ఇటువంటి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన బంజారా జాతి తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నర గడిచిపోతున్న ఇప్పటి వరకు బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వకపోవడం అనేది ఎంతో బాధాకరమైన విషయం అని భావించారు. విద్యావంతుడు స్నేహశీలి మదుర స్వభావి నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు డాక్టర్ రాంచందర్ నాయక్ , పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తాడు,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు. తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం జరగాలంటే నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలి. తమ వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుంది అని అన్నారు.

# రోడ్డు మీద లారీలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు.. డి.ఎస్.పి రవీందర్ రెడ్డి





పినపాక, మార్చి 28(తెలంగాణ పత్రిక) మణుగూరు డిఎస్పీ ఆఫీసులో మణుగూరు నుండి బీటీపీఎస్ కు వెళ్ళు మార్గంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ దృశ్య శుక్రవారం ఉదయం డిఎస్పి రవీందర్ రెడ్డి స్థానిక బి టి పి ఎస్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఐ తోటి అదేవిధంగా సింగరేణి సంస్థ నుండి ఎస్ఓ తోటి మరియు గోల్డ్ ట్రాన్స్పోర్ట్ చేస్తున్న లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు మెంబర్స్ తోటి ముఖ్యమైన సమావేశం ఏర్పరచడం జరిగింది. ఇందులో భాగంగా డీఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది. బి టి పి ఎస్ గేట్ నుండి 400 మీటర్ల వరకు ఇరువైపులా రోడ్డుకి లారీలు పార్కింగ్ చేయకుండా వారికి ప్రత్యేకంగా ఒక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. అందుకుగాను బీటీపీఎస్ వారు దానికి అంగీకరించి రోడ్డుమీద పార్కింగ్ చేయకుండా రోడ్డుకి ఇరువైపులా 400 మీటర్ల వరకు ప్రత్యేకంగా వాహనాలు నింపుకోవడానికి పార్కింగ్ సదుపాన్ని కల్పిస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వాళ్లకు రాజుపేట క్రాస్ రోడ్ వద్ద నుండి సింగరేణి బొగ్గు లారీలకు అడ్డుగా ఏర్పడకుండా అక్కడ పార్కింగ్ చేయవద్దని వారికి సూచించిన పార్కింగ్ ప్లేస్ లోనే వాహనాలని పార్కింగ్ చేయాలని సూచించారు.

# అడ్డగోలుగా వసూలు చేస్తున్న మీసేవ నిర్వాహకులు

తెలంగాణ పుత్రిక/ కొల్చారం మండలంలోని మీసేవ నిర్వాహకులు భూముల రిజిస్ట్రేషన్, పౌతి మార్పిడితోపాటు కుల, ఆదాయ, నివాస ద్రవ పత్రాల కోసం అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల కు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేసింది. దీంతో మీసేవ నిర్వాహకులు ఒక్కో సర్టిఫికెట్ కు 45 రూపాయలు చొప్పున వసూలు చేయాల్సి ఉండగా, 200 రూపాయల నుంచి 300 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు శుక్రవారం తాసిల్దార్ కు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. దాంతో తాసిల్దార్ మమ్మద్ గఫర్ మియా మాట్లాడుతూ నిర్ణీత రుసుం కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు వచ్చిందని, విచారణ జరుపుతామన్నారు. అలాగే ఎక్కువ వసూలు చేసే మీ సేవలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చిల్లంచర్ల గ్రామంలో వెటర్నరీ డాక్టరుని నియమించాలి

## సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



డోర్నకల్ మార్చి 28(తెలంగాణ పత్రిక):సిపిఎం మరిపెడ మండల బృందం ఈరోజు చిల్లంచర్ల లో ఉన్నటువంటి వాసు వైద్య దావఖానా నూ సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ చిల్లంచర్ల గ్రామంలో పశు వైద్య డాక్టర్ లేక దాదాపు సంవత్సరకాలం అవుతుందని అన్నారు, అందువల్ల గొర్రెల మేకల కాపర్లు, గేదెల కాపర్లు సరైనటువంటి మందులు లెక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు , గ్రామానికి వచ్చిన సిపిఎం బృందం రైతులని నేరుగా అడిగి ఈ సమాచారం తెలుసుకోవడం జరిగింది అని చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పశు సంవర్ధక శాఖ, మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి వైద్య అధికారునీ నియమించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు చెన్నబోయిన వెంకన్న , రాంబాబు పగిండ్ల శీను, సారంగం సందు ఉప్పలయ్య,ధనుంజయ్ లక్కీ తదితరులు పాల్గొన్నారు

# గోర్ బోలి (లంబాడ) భాషకు గౌరవం

## - తెలంగాణ అసెంబ్లీ చరిత్రత్మక నిర్ణయం



డోర్నకల్ మార్చి 28(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా యువ జన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ తెలంగాణ ప్రభుత్వం గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చర్చి నందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు, వారితోపాటు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. భాష పరిరక్షణలో మరో కీలక ముందడుగు. లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చరిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం అని అన్నారు.

# గీతా కార్మికుని కి తీవ్రగాయాలు..

## తాటి చెట్టు పై నుంచి పడ్డ పెంటయ్య..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 28: తాటి చెట్టు కల్లు తీ యడానికి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కింద పడిన గీతా కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలో ని నైనాల గ్రామానికి చెందిన నానం పెంటయ్య యధావిధిగా గురువారం సాయంత్రం కల్లు తీయడానికి తాటి చెట్టు ఎక్కాడు.ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. స్థానికులు కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏరియా ఆసుపత్రి మానుకోటకు తరలించారు. రెండువైపులా పక్కటెముకలు,నడుము వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధిత గీత కార్మికుడిని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.పెంటయ్యకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.మెరుగైన చికిత్స అందించి పరిహారం చెల్లించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే జారే



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 28:హైదరాబాద్:తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబందాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపరచడం కొరకు ఐదు మండలాలను కలిపి నియోజకవర్గ పరిధిలో డి.ఎస్.పి కార్యాలయం ఏర్పాటు ప్రస్తుతమున్న అశ్వారావుపేట దమ్మపేట మండలాల సీఐ కార్యాలయం కొనసాగించాలని అలాగే నూతనంగా చంద్రుగొండ ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో సిఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వినతిపత్రం అందించిన గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీనియర్ నాయకులు బిర్రం



అశ్వారావుపేట టౌన్ మార్చి 28 (తెలంగాణ పత్రిక) అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ముస్లిం సోదరులకు అతి పవిత్ర మాసంగా చెప్పబడే రంజాన్ నెలలో కఠోర ఉపవాసం చేసే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన బిర్రం వెంకటేశ్వరరావు ఈ సందర్భంగావినయకపురం కాలనీలో గల మసీద్ లో ముస్లిం మత గురువులతొ ప్రత్యేక ప్రార్ధనలు చేసి వారితో కలిసిహౌఇఫ్తార్ విందు చేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ సాజిద్ (సదర్ ) షేక్ మహ్మద్ ఖశిం సయ్యద్ హాఫీజ్ షేక్ వలిపాషా షేక్ పాషా షేక్ అన్వర్ షేక్ ఖాదర్ షేక్ జిలానీ షేక్ షకుర్ సయ్యద్ లాల్ షేక్ అబ్దుల్ రెహ్మాన్ (చిన్నపెంటు) షేక్ బాష్లి షేక్ యాకూబ్ పాషా(బబ్లూ),షేక్ అహ్మద్ షేక్ మజీద్ షేక్ మౌలాలి షేక్ జిలానీ షేక్ అఫ్జల్ పాల్గొన్నారు వీరితో పాటు గ్రామస్తులు లోకం సాంభశివరావు ఉప్పల ప్రసాద్ ఉప్పల మురళి దిడ్డి వీరబాబు పాల్గోన్నారు.

# ఉగాది..కావాలి సర్వజన శుభాది

# రేపటి నుంచి విశ్వావసు సంవత్సరం..

## తెలుగు సంవత్సరాది విశిష్టతలు చూద్దాం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదు/ ఇనుగుర్తి:తెలుగు నూతన సంవత్సరాది ఉగాది వచ్చేసింది. క్రోధి నామ సంవత్సరం నుంచి విశ్వావసు నామ సంవత్సరం లోకి అడుగు పెడుతున్నాం. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. అందుకే ఇది తెలుగువారి మొదటి పండుగ. ఏడాది మొత్తం ఆనందంగా,ఆరోగ్యంగా,ఉండాలని గుర్తుచేసే పండుగ ఉగాది. కుటుంబమంతా ఆనందంగా గడుపుతారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడితో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈరోజు ఏదైనా మంచి పని మొదలు పెడితే శుభం జరుగుతుందని నమ్ముతారు. బంగారం, కొత్త వస్తువులు,కొత్త వాహనాలు,కొత్త ఇల్లు లాంటివి కొనుగోలు చేస్తారు. కొత్త వ్యాపారానికి కూడా శుభ తరుణంగా భావిస్తారు.'ఉగ' అంటే నక్షత్ర గమనం లేదా జన్మ,ఆయుష్షు అని అర్థాలు కూడా ఉన్నాయి. ఉగస్య ఆది అనేది ఉగాది. ఇంకొక విధంగా చెప్పాలంటే 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల ద్వయ సంవత్సరం యుగం(సంవత్సరం) కాగా ఆ యుగానికి ఆది ఉగాది అయింది. ప్రస్తుతం శ్రీ విశ్వావసు సంవత్సరంలోకి వచ్చేశాం. విశ్వావసు అంటే విశ్వమంతా సంపద కలిగి ఉంటుందని పండితులు చెబుతున్నారు. ఉగాది పండుగ విశిష్టత గురించి.. ఉగాదినాడు ఏం చేయాలి..ఎలా జరుపుకోవాలో తెలుసుకుందాం.

**పురాణాలు ఇలా చెబుతున్నాయి..**

భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమినాడు ఉగాది రో జున సృష్టి జరిగినట్లు పురాణాలు చెబుతున్నాయి. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతారంలో ఉన్న విష్ణువు ఆ వేదాలను బ్రహ్మదేవునికి అప్పగిస్తాడు. ఆ రోజును శుభతరుణంగా భావించి ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చైత్ర శుక్ల భాద్యమినాడు విశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు. కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటారు. శ్రీరాముడి పట్టాభిషేకం,ధర్మరాజు హస్తిన పీఠాన్ని అధిష్టించినది,విక్రమార్క చక్రవర్తి రాజ్యాన్ని చేపట్టినది ఉగాదినాడే అని పురాణాలు చెబుతున్నాయి. అందుకే కొత్త పనులు ప్రారంభించడానికి ఉగాదిని మించిన మంచి రోజు









లేదదంటారు.

**చరిత్రను చూస్తే..**

శాలివాహన చక్రవర్తికి చైత్ర శుక్ల పక్షమి నాడే పట్టాభిషేకం జరిగినట్లు చరిత్ర చెబుతోంది. తన శౌర్య పరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా ఓ వెలుగు వెలిగిన కారణంగానే ఆ యోధుడిని స్మరిస్తూ ఉగాది పండుగను జరుపుకుంటారు.

**వసంతంలో కోయిల పాట..**

శశిర రుతువు ఆకురాలు కాలం..ఆ తర్వాత వసంత రుతువు వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా ఉంటుంది. కోయిలలు కుహూ కుహూ అని పాడుతాయి. ఉగాది రాకను పూలరెమ్మలు,కోయిలమ్మలు,నిండు కొమ్మలు, గండు తుమ్మెదలు ఎలుగెత్తి చాటుతాయి. ప్రకృతి కాంతి లోని పులకింతలను,వనమంతటా కలిగే గిలిగింతలు అచ్చంగా పొదువుకున్నదే ఈ వసంత రుతువు.

**ఏం చేస్తారు..**

ఉగాది రోజున తెల్లవారుజామునే లేచి ఇల్లు, వాకిలిని శుభ్రపరుస్తారు. సూర్యోదయం కంటే ముందే మామిడాకుల తోరణాలు కడతారు. తలకు నువ్వుల నూనె పట్టించి నలుగు పెట్టుకుని స్నానం చేసి కొత్త బట్టలు లేదా శుభ్రమైన దుస్తులు ధరిస్తారు. పాలు పొంగించి పిండి వంటలు సిద్ధం చేసి ఇష్ట దైవాన్ని పూజిస్తారు.

**షడ్రుచుల కలయిక..ఉగాది పచ్చడి.**

ఉగాది పండుగ రోజున పచ్చడికి విశిష్టత ఉంది. షడ్రుచుల(ఆరు) కలయికతో ఈ పచ్చడిని తయారు చేస్తారు. తీపి (మధురం) పులుపు (ఆమ్లం) ఉప్పు (లవణం) కారం (కటు )చేదు(తిక్త) వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగు వారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి, చెడులను కష్ట సుఖాలను ఒకే విధంగా స్వీకరించాలని సూచిస్తూ ఉగాది పచ్చడి తప్పనిసరిగా తీసుకుంటారు. ఈ పచ్చడి కోసం చెరకు అరటి పళ్ళు మామిడికాయలు,వేప పువ్వు, చింతపండు,జామకాయలు,బెల్లం మొదలైనవి వాడుతారు.

**పంచాంగ శ్రవణం..**

పంచాంగం అనేది తెలుగు వారికి దిక్సూచి లాంటిది. ఏడాది కాలానికి సరిపడా మళ్లీ ఉగాది వచ్చేవరకు ఏ ముహూర్తంలో ఏ పనులు చేయాలనేది పంచాంగం చెబుతుంది. అందుకే రైతులు వ్యాపారులు వెరసి అన్ని వర్గాల ప్రజలు ఉగాది పర్వదినాన పంచాంగ శ్రవణంతోపాటు రాశి ఫలాలను తెలుసుకుంటారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వింటే మంచిదని పెద్దలు చెబుతారు. ఆదాయ వ్యయాలు,రాజపూజ్య, అవమానాలు,కందా



య ఫలాలు,రాశి ఫలాలు తెలియజెప్పే పంచాంగం వినటం ఆనవాయితీ. పల్లెల్లో రైతులు ఉగాది రోజున అక్కడి దేవాలయం వద్ద చేరి పురోహితుని రప్పించి తమ వ్యవసాయానికి ఏ కార్తిలో వర్షం పడుతుంది? గ్రహణాలు ఏమైనా ఉన్నాయా?ఏరువాక ఎప్పుడు సాగాలి వంటివన్నీ అడిగి తెలుసుకుంటారు. ఉగాది రోజున కవి సమ్మేళనాలు కవి సన్మానాలంటూ కవులు రచయితలు సందడి సందడిగా ఉంటారు.

**ఉమామహేశ్వరులను పూజించాలి..వి.ఎన్.శాస్త్రి.**

ఆదిదంపతులైన ఉమామహేశ్వరులను ఉగాదినాడు పూజిస్తే దోషాలు తొలగుతాయని మహబూబాబాద్ జిల్లా నెల్లికుదు మండల కేంద్రానికి చెందిన పండితులు వెలుకూచి నాగయ్య శాస్త్రి(విఎన్ శాస్త్రి) తెలిపారు. ఉమామహేశ్వర గౌరీవ్రతం సాంప్రదాయం ఉగాది రోజున ఉందన్నారు.

**పచ్చడిలో అదనపు పదార్థాలు కలుపొద్దు.**

**తిరుణహరి కృష్ణమాచార్యులు.**

ఆరు దినుసులతో తయారు చేసిన షడ్రుచుల సమాహారం ఉగాది పచ్చడని బ్రాహ్మణ సమాఖ్య సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుణహరి కృష్ణమాచార్యులు చెప్పారు. అలంకరణ కోసమో రుచి కోసమో ఈ పచ్చడికి అదనపు పదార్థాలు కలపడం సరికాదని ఆయన చెబుతున్నారు. పచ్చడిలోని ప్రతి దినుసులో ఆరోగ్యఫలము వికాస సూత్రాలున్నాయని ఆయన తెలిపారు. బెల్లం ఆశావాదానికి ఆనందానికి ప్రతీక. ఆయుర్వేదం ప్రకారం వాత,పిత్త,కఫం అనేది త్రిదోషాలను సవరిస్తుంది. చింతపులుపు రాబోయే అవధోదాలకు ప్రతీక. జీర్ణశక్తిని పెంచుతుంది. ఎక్కువైతే వికటిస్తుంది. ఉప్పు,కారం మన లోపల ఉన్న శక్తిని గుర్తుచేస్తాయి. ఇవి తగ్గితే వంటలో రుచి పోతుంది. పెరిగితే తినలేము. అందుకే సమతుల్యత నేర్పుతుంది. వేప పువ్వులో చేదు గుణం ఉంటుందిఅనుభవంలో ఓ పాఠం వంటిది. ఔషధ గుణాలు ఉన్నాయి. మామిడిలో వ గరు గుణం ఉంది. ఆశ్చర్యానికి సంకేతం. వగరుకు గాయాలను మాన్పించే గుణం ఉంది. ఉగాది పచ్చడి ఎంతో ప్రాశస్త్యమైనదని ఆయన వివరించారు.

(జర్నలిస్ట్ పంజాల వాసుదేవ)

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన-గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్



ఏటూరునాగారం(ములుగు) మార్చి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ : సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ అన్నారు. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల అనుసారం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల ప్రకారం శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.సంపత్ రావు (టీజీవో ములుగు జిల్లా అధ్యక్షులు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఇట్టి కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో 280 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎంజిఎం వారు 148, రెడ్ క్రాస్ వారు 132 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ములుగు లయన్స్ క్లబ్, ములుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు రక్తదాన శిబిరంలో అరటి పండ్లు మినరల్ వాటర్ బ్లడ్ దాతలకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ సంఘాలు, లయన్స్ క్లబ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, సిఆర్పిఎఫ్ ములుగు, స్టేట్ బెటాలియన్ చల్వాయి, పోలీస్ శాఖ, వివిధ సంఘాల ఫోరమ్స్, లయన్స్ క్లబ్



ప్రెసిడెంట్ మెర్గు రమేష్ కార్యదర్శి చుంచు రమేష్ కొండి సాంబశివ, డి. బలరాం రెడ్డి, ముక్కు సుబ్బారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కార్యదర్శి కోశాధికారి చుంచు రమేష్ సిరూప సతీష్, వివిధ కార్యాలయాల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ములుగు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కె రామకృష్ణ, సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి టీఎన్జీవోస్ అధ్యక్షులు పూలు రాజు సెక్రెటరీ చైతన్య మరియు సంఘ నాయకులు ఏం డి రఫీక్, జి జవహర్ రెడ్డి, కే శిరీష ఎం రాజు దేవరాజ్ శైలజ దుర్గారావు జవహర్ రెడ్డి బాలయ్య నరసింహ రాజేశ్వరరావు డి రాజు, ప్రదీప్ శ్రీవాణి సరిత పిట్టల రవి దిలీప్ కుమార్ సౌమ్యారెడ్డి పరం సింగ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లకు రూ.15 వేలు చెల్లించాలి

### సంఘం జిల్లా అధ్యక్షులు సైదులు



( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు, మార్చి 28: పాఠశాల విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా స్కావెంజర్లందరికీ సమానంగా నెలకు రూ.15 వేల చొప్పున గౌరవ వేతనం చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మునగలవీడు ప్రాథమిక పాఠశాలలో చెత్త ఊడ్చుకుంటూ మాట్లాడుతూ.. మేము నామమాత్రపు వేతనాలతో పాఠశాల గదులు మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నామని,గత 6 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో పస్తులు ఉంటున్నామన్నారు. పండుగలకు సైతం చెల్లించలేదని ఆవేదన చెందారు. స్కావెంజర్లతో పాటు,స్వీపర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.

## మాజీ సర్పంచ్ కామ్రేడ్ గంగాడి చంద్రారెడ్డికి విప్లవ జోహార్లు అర్పిస్తూ కడసారి కన్నీటి వీడ్కోలు తెలిపినప్రజా ప్రతినిధులు విప్లవకారులు

నర్సంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక): తిమ్మంపేట మాజీ సర్పంచ్ గంగాడి చెంద్రారెడ్డి మరణం గ్రామ ప్రజలకు తీరని లోటు, గ్రామ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు . పలువురు మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ చరిత్రలో జనన మరణాలు సహజమే కానీ చరిత్ర సృష్టించినటువంటి వేగుచుక్క నేల రాలిందని విప్లవకారులు భావోద్వేగానికి లోనయ్యారు. కమ్యూనిస్ట్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధులు తిమ్మంపేట మాజీ సర్పంచ్ ఆకాల మరణంతో కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ,ఏది ఏమైనా పుట్టినా ప్రతి జీవికి మరణం తప్పదు. కొందరి మరణం హిమాలయ పర్వతాల కన్నా ఎత్తైనది ,మీ మరణం అభ్యుదయ భావాజాలాలు కలిగిన వారికి తీరని లోటు అంటూ అతడు ఐదు సంవత్సరాల పదవి కాలములో గ్రామ అభివృద్ధి చేసిన విషయాలు గుర్తు చేసుకోవడం జరిగింది కామ్రేడ్ గంగాడి చంద్రారెడ్డి కి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ లు అక్కపెల్లి సుధాకర్, అజ్మీర మంజీనాయక్, నరహరి రమాదేవి, మోడెం విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ లు కొక్కుల విజయ-మొగిలి, రడం రమేష్, మోడెం మల్లేశం, మాలోతు చెంద్రు నాయక్ గ్రామ పెద్దలు ధోనపాటి జెనార్ధన్ రెడ్డి, సోమ భాస్కర్,తోటకూరి రాజు, బోనగాని ఆగయ్య,దండు చిరంజీవి,గోళ్లేన ఐలయ్య, శివరాత్రి కుమార్, తదితరులు పాలుగోన్నారు.నీ యాదిలో నీ సహచర మిత్రా బృందం



## ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. ఇర్పా శ్రీనివాసరావు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 28:ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో పాత్ర పురం గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగినటువంటి ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించిన నూగూర్ వెంకటాపురం చర్ల వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు, ప్రారంభించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహమ్మారిగా మారిన బడ్ ఫ్లూ వ్యాధి బారిన పడి పశువులు చనిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రతి మండలంలో గ్రామాలలో పశువైద్య శిబిరాలను నిర్వహించుకొని పశువులకు సరైన వైద్యం అందించుకోవాలని వెంకటాపురం మండలంలోని రైతులకు వ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలని. పశువులకు గేదెలకు మందుల పంపిణీ చేసి రాష్ట్రంలోని పాడి పరిశ్రమలు బాగుంటేనే రైతులు బాగుంటారని రాష్ట్రానికి పరిశ్రమల అభివృద్ధి చెందుతాయని. పాత్రాపురం గ్రామపంచాయతీలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. వెటర్నరీ డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటారని పశువులకు ఏదైనా వ్యాధి సోకితే వెటర్నరీ డాక్టర్లను సంప్రదించి పశువులకు సరైన వైద్యం అందించుకునేలాగా ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూణెం రాంబాబు, ఏడి సిహెచ్ వేణు,డాక్టర్ హరీష్ డాక్టర్ హరీష్ రెడ్డి, సూపర్వైజర్ పృథ్వీ, మండల కాంగ్రెస్ నాయకులు చిట్టి మల్ల దేవ యాసం రమేష్,సురేష్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ఆరోగ్య సభలు విజయవంతం

**ప్రకృతి ఆశ్రమ కోఆర్డినేటర్, జి. సుగుణ రావు.**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 28 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- ప్రకృతి ఆశ్రమ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన ఆరోగ్య మహాసభలు అందరు సహకారంతో విజయవంతం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఆశ్రమ సర్వసభ్య సమావేశం జరిగింది. సభలనువిజయవంతం చేసినందుకు ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ పరిరక్షకులకు, ఆరోగ్యాభిలాషులకు అభినందనలు తెలియజేశారు. ప్రత్యేకించి మీడియా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి ఆరోగ్యం పైన పర్యావరణ పరిరక్షణ పైన కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించిన స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహాసభలో విజయవంతం ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా అందించిన వారందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం యొక్క సలహాదారు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకటపల్లి ఆయన అనుమానంగా సత్కరించి సన్మానించారు. సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య డాక్టర్ బి కృష్ణయ్య, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, మంకీ బాత్ మొక్కల రాజశేఖర్, కోఆర్డినేటర్ సుగుణ రావు, బంగారు శంకర్ దయానంద సాగర్, తుంపూడి శివ రగణబాబులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

# బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు

**- ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



వరంగల్ జిల్లా మార్చి 28 (తెలంగాణ పత్రిక) పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, షేక్ రిజ్వాన్ బాషా, దివాకరా టి ఎస్, అద్వైత్ కుమార్, రాహుల్ శర్మ, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ పాల్గొన్నారు.

# పేదల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి- పేదల దీక్షలను ఉద్దేశించి ప్రసంగించిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



నర్సంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక):ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎం ఎస్ పి, డి బి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిసెవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు చేరుకున్న సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరానికి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించగా ఈ దీక్షలలో పేదలు జిల్లా కలెక్టర్ శ్రీమతి శారదా దేవి గారి ఫోటోతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి లత రవి విమల విజయ సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ రామకృష్ణ నాగలక్ష్మి రాజు రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక వాదం మన జన్మ హక్కు

# మత సమరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**-హిందూ ముస్లిం భాయ్ భాయ్-ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్**

నర్సంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలోని 22 వ డివిజన్ లో తాజ్ కుర్సీదా మసీదులో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలు చేసి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ముస్లిం మత పెద్దలకు పండ్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని లౌకికవాదం మన జన్మ హక్కు అని, హిందూ ముస్లిం భాయి భాయి గా ఎప్పుడు కలిసి ఉండాలని, ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు, అల్లాదయ ప్రజలందరి పైన ఉండి,సుఖ సంతోషాలతో శాంతియుత మార్గంలో ప్రజలంతా కలిసి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్,



22వ డివిజన్ కార్యదర్శి తోగరు దేవేందర్, జిజుల కార్తీక్, మైనార్టీ నాయకులు ఎండి ఆఫీస్, ఎండి జలీల్, ఎండి అఖిల్ పాషా, ఎండి ఖలీల్, ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దారుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి..

## ఎస్సైకి జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి వినతి పత్రం అందజేత....

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 28 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం మండల.తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం మరికాలలోని 1970 నుండి ఇప్పటివరకు సమాచార హక్కు చట్టం ప్రకారంగా సమాచారం ఇవ్వాలని రెవెన్యూ డిప్యూటీ తాసిల్దారుకి దరఖాస్తు చేసుకున్నానని మా దగ్గర లేవు ఏం చేసుకుంటావో చేసుకో అనీ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనం సాయి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన డిప్యూటీ తాసిల్దారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని శుక్రవారం వెంకటాపురం ఎస్సై కి ఫిర్యాదు ఇచ్చినట్టు ఆయన తెలిపారు.సమాచార హక్కు చట్టం ఉల్లంఘించిన వెంకటాపురం డిప్యూటీ తాసిల్దారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 1970 నుండి రెవిన్యూ రికార్డులు రెవెన్యూ అధికారులు అమ్ముకున్నారా లేదంటే ఎక్కడున్నాయని ఆయన ప్రశ్నించారు 1970 నుండి రికార్డు




గిరిజనేతరులకు ఎంతకి అమ్ముకున్నారో సమాధానం చెప్పాలని ఆ రికార్డు లేనప్పుడు మరికల %ఓ% లో 20 ఎకరాలకు ఒక బడా గిరిజనేతరునికి పాస్ బుక్కులు ఎలా చేశారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏజెన్సీ ఏమైనా గిరిజనేతరుల రాజ్యమా అని ఆయన ప్రశ్నించారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చాటి చెప్పిన డఫోడిల్స్ పాఠశాల అధినేత చింతల నరెందర్

**-డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలో ఘనంగా ఇఫ్తార్ విందు - పాఠశాలలో ఇఫ్తార్ విందు తో పాటు పేద పిల్లల మదర్స లకు ఆర్థిక సహాయం అందజేత - మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం - డఫోడిల్స్ పాఠశాల యాజమాన్యం గొప్పతనం అని ముస్లీమ్ మత పెద్దల అభినందించారు**





నర్సంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక) మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో పాఠశాల లోని విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ముస్లీమ్ మత పెద్దలకు ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫలని ను అందజేసి ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మత పెద్దలతో పాఠశాలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ ముందస్తుగా అందరికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ.. .ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ప్రముఖమైనదన్నారు.చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అభివర్ణించారు. ఈ పవిత్ర మాసం ఉపవాస దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతాయని ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే మనదేశంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులను ఇవ్వడం ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. ముస్లింలంతా ఆనందోత్సహాలతో రంజాన్ పండు గను జరుపుకోవాలని కోరుతూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలను తెలిపారు.అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం డఫోడిల్స్ పాఠశాల యాజమాన్యం గొప్పదనం అని పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల, ఉపాధ్యాయ బృందం,ముస్లీమ్ మత పెద్దలు అబ్దుల్లా,నౌమన్,రబ్బానీ, జావీద్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగున నిలిచిన మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది -గజ్వేల్ ఇఫ్తార్ విందులో తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 28,(తెలంగాణ పత్రిక):మైనారిటిలకు రిజర్వేషన్లు కలిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు.శుక్రవారం గజ్వేల్ పట్టణంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో మైనారిటీ లకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. సమాజంలో అట్టడుగుల నిలిచిన మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని నర్సారెడ్డి పేర్కొన్నారు. మైనార్టీల అభ్యున్నతి అంటే భవన నిర్మాణాలు,షాపింగ్ కాంప్లెక్స్ లు కాదని,ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి తీర్చిదిద్దడంతోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కుల గణన చేపట్టి మైనార్టీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వగా,రిజర్వేషన్లు, ఉద్యోగాలు,విద్య,సంక్షేమ పథకాల అమలులో అవకాశం కల్పించేం దుకు కుల గణన ఎంతో తోడ్పడిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని తమ హయాంలో జరగనివ్వమని,మైనార్టీ డిక్లరేషన్ లో భాగంగా మైనార్టీ సబ్ ప్లాన్ అమలు చేసే అవకాశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. దేశంలో అన్ని మతాలు, కులాలతోపాటు మైనార్టీల రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు.మైనార్టీల



ఆర్థిక ఉద్ధరణ, సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ముఖ్యంగా గజ్వేల్ మైనార్టీలు ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం వెండి వస్తువులు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగ :తలుపులు పెట్టి ఉన్న ఇంట్లో చోరి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 28)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సట్ట జలజ,భర్త ఎల్లయ్య, రజక అను ఆమె తేది 28/03/2025/శుక్రవారం రోజున ఉదయం 09:50 నిముషాలకు అంగన్వాడి సెంటర్ కు కోడిగుడ్ల కోసం వెళుతూ ఇంట్లోని తలుపులకు గోల్లం పెట్టి వెళ్లి తిరిగి 10: 50 నిమిషాలకు ఇంటికి వచ్చి తలుపులు తీసి ఇంట్లోకి వెళ్లి చూసేసరికి ఇంటి లోపల ఉన్న రెండు బీరువాలు డోలు తీసి ఉండడంతో బీరువా లోపల చూసేసరికి కట్ట జలజ మరియు వాళ్ళ అత్తమ్మ అనసూయకు సంబంధించిన బంగారు వస్తువులు సుమారు 5 తులాల తొమ్మిది గ్రాముల బంగారం24 తులాల వెండి వస్తువులు కనిపించకపోవడంతో ఎవరు గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.సిఐ శ్రీనివాస్, ఎస్సై పృథ్వీధర్ గౌడ్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో "ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్" పై కార్యశాల...





నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 28: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్"అనే అంశంపై కార్యశాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. పి. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లభాష పై పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు అందుకోవడమే కాదు, ఎక్కడా ఆత్మన్యూనత భావనకు గురికాకుండా గౌరవించబడుతామని అన్నారు. విద్యార్థులకు రాత నైపుణ్యం పై అవగాహన కలిగించడం కోసం ఈ అంశాన్ని ఎన్నుకున్నామని కార్య శాల సమన్వయకర్త, మరియు ఆంగ్ల శాఖాధిపతి డా. ఐ. గంగాధర్ వివరించారు. ప్రధాన వక్తలుగా విచ్చేసిన తెలంగాణయునివర్సిటీ ప్రొఫెసర్ డా.కె.వి.రమణాచారి,ఏ భాషనైన అర్థవంతంగా దోషాలు లేకుండా చెప్పగలిగితే, రాయగలిగితేనే ఎదుటివారికి సరైనా అర్థం, భావం అందుతుంది. లేదంటే అపార్థాలు, గందరగోళం ఏర్పడుతాయని అన్నారు. అందుకొరకు శ్రవణం, భాషణం, చదవడం, రాయడం నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచించారు. డా. పి. సమత, మరియు ప్రత్యేక అతిథి డా.ఎస్. జాన్ సుకుమార్, డా.వి.శ్యామ్ కుమార్ లు భాషానైపుణ్యాలలోని మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యశాల నిర్వాహణ కార్యదర్శి, పి.ఆర్.ఓ. డా. దండు స్వామి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రంగరత్నం, పరీక్షల నియంత్రణాధికారి కె. భరత్ రాజ్, ఐ క్యూ. ఏ.సి. కో – ఆర్డినేటర్ డా. ఏ. రాజేష్, వివిధ విభాగం అధిపతులు వినయ్ కుమార్, డా. రామస్వామి, డా. రామకృష్ణ, రాహుల్, అధ్యాపకులు నాగజ్యోతి, ప్రతిభ, దస్తప్ప, లావణ్య, రాజశేఖర్, నిఖిత్ పాతిమా , జాదవ్ వసంత్, స్థితప్రజ్ఞ, మరియు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న నిజామాబాద్ సీపీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:– 28నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులో గురువారం సాయంత్రం పాల్గొన్నారు.టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలో గల తన గన్‌మెన్ అజార్ నివాసంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "ఈ దేశ సంస్కృతి మతసామరస్యంపై ఆధారపడినది. కులమతాలకు అతీతంగా మనం అందరం ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి. ఇలాంటి సందర్భాలు అన్నీ మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్, టౌన్ 5 ఎస్ఐ ఎమ్. గంగాధర్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వర్తింపు

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 28:జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారుఅర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేయబడుతుందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (%చీఖీదీ%) వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించినట్లయితే, అతని వయస్సు 18 ఏళ్లు పైబడి, 60 ఏళ్లలోపు ఉండాలని అన్నారు. అర్హులైన వారు మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు

# ప్రజలు, పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలి





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 28ప్రజలు, ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా పోలీసులు మెలగాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం ( జుమ్మాత్తుల్ విధా ) సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గాంధీ చౌక్, కిషన్ గంజ్, మార్కెట్ క్లాక్ టవర్, నెహ్రూ పార్క్ చౌరస్తా తదితర ప్రాంతాలను ఫుట్ మార్చ్ చేస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా, సోదర భావంతో మెలిగి, అందరూ వారి, వారి కుటుంబసభ్యులతో సుఖ సంతోషములతో వర్ధిల్లి సమాజంలో శాంతి స్థాపనకు అందరు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజ వెంకట్ రెడ్డి, టౌన్ ఎస్ఎస్ఓ రఘుపతి, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# వర్ని మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:–28 వర్ని మండల కేంద్రంలోని సీసీడీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.ఈ విందుకు రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి లు హాజరయ్యారు.ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ని మండల తహసీల్దార్ సాయిలు, వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబు, వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను స్వయంగా పరిశీలిస్తున్న సీపీ





నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 28:ఈ రోజు ప్రాంతఃకాలం లో అర్ధరాత్రి తరువాత నిజామాబాద్ నగరంలోని టౌన్ 1, టౌన్ 2 పరిసర ప్రాంతాలలో ముస్లిం సోదరులు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలలో భాగముగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐపీఎస్., ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగముగా జమామసీద్ ,బర్కత్పురా ,మాలపల్లి, ఆటోనగర్ ,శంభునిగుడి ,గురుద్వారా తదితర ప్రాంతాలలో పోలీస్ కమిషనర్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి యోగ క్షేమాలు తెలుసుకొవడం జరిగింది. ప్రస్తుతం ఎక్కడ ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారిచేయడం జరిగింది.

# రైతుల పేర్లతో బోనస్ స్వాహా చేసిన కోటగిరి సొసైటీ చైర్మన్





### - రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి.
### - సిపిఐ నాయకులు డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 28 కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పేరుతో బోనస్ డబ్బులను అక్రమాలకు పాల్పడ్డ సొసైటీ చైర్మన్ పాలక వర్గం పై చర్య తీసుకోవాలని నిరసనగా రాస్తరోకో నిర్వహించారు. అనంతరం కోటగిరి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విటల్ గౌడ్ రైతు జిల్లా నాయకులు నల్ల గంగాధర్ మాట్లాడుతూ..... రైతులు ఎండనక వాననక కష్టపడి సన్నరకం వడ్లను పండిస్తే రైతులకు రావలసిన బోనస్ రైస్ మిల్లర్లు సొసైటీ చైర్మన్ విండో కార్యదర్శి నిజమైన రైతులకు ఇవ్వకుండా బోకస్ రైతు ఖాతాలో జమ చేశారన్నారు.సొసైటీ చైర్మన్ అనుచరుల ఖాతాలో డబ్బులను జమ చేశారని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ గాండ్ల శ్రీనివాస్ శ్రీకాంత్ శ్రావణ్ ఎండి ఇస్మాయిల్ ఖాతాలో ఉన్న డబ్బులు రికవరీ చేసి సొసైటీ ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరపున విజిలెన్స్ అధికారులు విచారణ జరిపించి సొసైటీ చైర్మన్ ను,కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.లేని లేనియెడల దశలవారీగా ఉద్యమాలు చేపడతామని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గంగాధర్ సాయిలు పాకాల సాయిలు పూదర్ సాయిలు బుట్ట పెద్ద సాయిలు రాములు లక్ష్మణ్ శంకర్ శీను సిపిఐ నాయకులు గుడాల రాములు శంకర్ కప్ప హన్మాండ్లు శివరాజ్ సోమ వీరేశం తదితరులు పాల్గొన్నారు..

# బంజారా గిరిజన భాష బిల్లు ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

### - జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్ .



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 28. అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మార్చ్ నెల 27న 15 కోట్ల బంజారులు మాట్లాడే భాష గోర్ బోలి అధికార భాషగా గుర్తించి భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చి బిల్లు ఆమోదం తెలపడంతో జూపల్లి కృష్ణారావుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు 15 కోట్ల బంజారా సమాజం పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు సేవాలాల్ సేన నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ మాట్లాడుతూ.... కొన్ని సంవత్సరాల నుండి గిరిజన బంజారా భాష అయిన గోర్ భోగికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్యత కల్పించాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. నేడు తెలంగాణలో రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ప్రత్యేక చొరవ తీసుకొని బంజారుల పక్షాన నిలబడి రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చినందుకు కోటగిరి మండలంలోని ఉన్న దేవుని గుట్ట తాండ వాసుల తరఫున నిజాంబాద్ జిల్లా బంజారాల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ కోటగిరి మండల అధ్యక్షులు వడిత్య తారా సింగ్ నాయక్ ఉపాధ్యక్షులు రామ్ కిషన్ నాయక్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేష్ కమిటీ సభ్యులు హలవత్ రవి, కేతావత్ సురేష్ రాత్లా నారాయణ వడిత్య పకీర పుండలిక్ గంగారాం ధన్సింగ్ సోమ్లా తాండ నాయక్ కారొ భార్ మేగవత్ పుండలిక్, తుకారం, మాజీ యంపిటిసి పకిరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలి





బాలవికాస్ తల్లిదండ్రుల సమావేశంనిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:–28తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలవికాస్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ : మంజుల పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ధర్పల్లి మండల కేంద్రంలో మహిళా విభాగం వారి పాత్ర అంశంపై బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిబాలవికాస్ జిల్లా ఇన్చార్జి డాక్టర్: మంజుల, సేవాదళ్ ఇన్చార్జి పుష్పలత, బాల వికాస్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ శోభవిచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులుపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు చేస్తున్న పనులపై దృష్టి పెట్టాలని అన్నారు. చిన్నతనంలో ఎలాగా వారిని మలిస్తే అలాగే తయారవుతారని, దైవభక్తి, దేశభక్తి, పెద్దలను గౌరవించడం, సమాజంలో ఎలా మెదలాలో అర్థమయ్యేలా బోధించినప్పుడు మంచి పౌరులుగా తయారవుతారని అన్నారు. ఏ విత్తనం వేస్తే అదే అది ఫలాలు వచ్చినట్లు మంచి నేర్పితే మంచి ఫలితాలు, చెడు నేర్చుకుంటే చెడు ఫలితాలు వస్తాయన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకునేలా చూడాలన్నారు. వారికి నచ్చిన రంగం వైపు శిక్షణ అందించేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కో ఆర్డినేటర్ వినిత, జాయింట్ కో ఆర్డినేటర్ జ్యోతి, సమితి మహిళా కన్వీనర్ కృష్ణవేణి, మంతెన లక్ష్మీ, పిండి మమత, సత్యసాయి ప్రతినిధులు చిలుక శంకర్, మచ్చ బుచ్చన్నలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో గంజాయి కలకలం...





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) మార్చ్ 28నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో శుక్రవారం గంజాయి కలకలం రేపింది. అపురూపాలయం సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి కింద ముగ్గురు యువకులు గంజాయి పడుతుండగా రెడ్ హ్యాండ్ గా స్థానిక విలేకర్లు కొంతమంది గ్రామస్తుల సహాయంతో పట్టుకున్నారు. గ్రామంలో విచారించగా వీరే ఇతరులకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మాక్లూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా వారు నిందితుల నుండి గంజాయిను స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలి...



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 28. సాలూరా మండలలోని కుమ్మన్ పల్లి . సాలంపాడు గ్రామాలలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ లక్ష సంతకాల సేకరణలో భాగంగా నాయకులు కార్యకర్తలు కలసి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వికలాంగుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వేషాల గంగాధర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి వికలాంగుడికి నెలకు 6000 పెన్షన్, వృద్ధులకు వితంతులకు 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలలో రాజీవ్ యువశక్తి స్కీమ్ వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ వికలాంగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ జిల్లా అధ్యక్షులు గైని రాములు జిల్లా కోశాధికారి రామ్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లయ్య బూరే సాయిలు ఉమేష్ రాజు సావిత్రి లక్ష్మి ధర్మయ్య గంగారాం పోశెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన సిబ్బంది కుటుంబానికి చెక్ పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-28 తేది 02-12-2024 రోజున సోలోమన్, ఆర్ ఎస్ ఐ , ఏ ఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. భద్రత ఎక్స్ గ్రేషియా రూపంలో గల చెక్కు రూ.16,00,000/- ( పదహారు లక్షల రూపాయల ) చెక్కును నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., చేతుల మీదుగా కీ॥ శే॥ సోలోమన్ కుమారుడు అయిన అస్క కిరణ్ రాజ్ కి చెక్కును అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి , ఎ.ఓ అనిసాబేగం , రిజర్వు ఇన్స్పెక్ట ర్లు తిరుపతి ( అడ్మిన్ అండ్ ఎం టి ఓ ), శ్రీనివాస్ (వెల్ఫేర్ ) , శ్రీ సతీష్ ( హెూమ్ గార్డ్స్ ), పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్ పాషా , డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్ మరియు వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగినది.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-28రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు నిజామాబాద్ జిల్లాలోని వెనుకబడిన వర్గాల బీ.సీ, ఈ.బీ.సీ, (ఈ.డబ్ల్యూ.ఎస్), ఫెడరేషన్ లకు చెందిన నిరుద్యోగ యువతీ/ యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రుణం పొందవచ్చని అన్నారు. 50 వేల రూపాయల లోపు విలువ చేసే యూనిట్ కు 100 శాతం సబ్సిడీ వర్తిస్తుందని, లక్ష రూపాయల లోపు యూనిట్ కు 90 శాతం సబ్సిడీ, 2 లక్షల యూనిట్ కు 80 శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు విలువ చేసే యూనిట్ కు 70 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వివరించారు. అభ్యర్థులు వ్యవసాయేతర పథకాలకు సంబంధించిన యూనిట్ల స్థాపనకై 21-55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 ఏళ్ళ వయసు కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నట్లయితే కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షల లోపు ఉన్న వారు అర్హులని, బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా ఉండాలన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విధ్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయవలెనని అన్నారు. ఆసక్తి గల వెనుకబడిన వర్గాల నిరుద్యోగ యువతీ, యువకులు %ష్ట్రజూం:7/స్త్రశీఎఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీఱ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో 2025 ఏప్రిల్ 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ లకు, మున్సిపల్



కార్యాలయములో అందజేయాలన్నారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వెనుకబడిన వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# గిరిజన బంజారా భాషను రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్లో చేర్చే బిల్లు ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు

**- జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 28:నిన్నటి రోజు తెలంగాణ శాసనసభలో గిరిజన బంజారా బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూలు చేర్చే విధంగా బిల్లును ఆమోదం తెలిపి వారి భాషకు గుర్తింపు లభించే విధంగా కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి జిల్లా గిరిజన బంజారా పక్షాన ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ.డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ తారా చాంద్, ఆల్ ఇండియా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గిరిజన ,బంజారాల భాష అయిన గోర్ బోలికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్య కల్పించాలని డిమాండ్ చేస్తున్న కూడా ఎవరు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన బంజారాల పక్షాన నిలబడి గోర్ బోలీ భవన్ రాజ్యాంగ 8వ షెడ్యూల్ లో చేర్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.గిరిజనులకు ,బంజారాల గతంలో కానీ ప్రస్తుతం కానీ అండగా నిలబడి వారి అభివృద్ధి కి కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే.తెలంగాణ శాసన సభలో బిల్లును ఆమోదించిన విధంగా పార్లమెంటు లో కూడా గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో చేర్చే విధమగ్గ బిల్లును ఆమోదించాలని,అందుకు బీజేపీ ఎంపీ లు మద్దతు తెలపాలని ఆయన అన్నారు.దేశ మొత్తం ఉన్న దాదాపు 2 కోట్ల మంది గిరిజనుల కొరకు వారికి వారి సంస్కృతికి ప్రాముఖ్యత లభించడం కొరకు పార్లమెంటులో కూడా ఈ బిల్లును ఆమోదం తెలపాలని



ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర నుండి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పార్లమెంటులో గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపే విధంగా చేయాలని అన్నారు. గోర్ బోలీ భాషకు ప్రాముఖ్యత రావడం ద్వారా గిరిజన , బంజారాల భాష సంస్కృతి,సంప్రదాయం అందరికీ తెలుస్తాయని, పట్య పుస్తకాలలో ప్రత్యేక సబ్జెక్ట్ ఉంటుందని,యువతకు ఉద్యోగ కల్పన ఉ ంటుందని ఆయన అన్నారు.గిరిజన బంజారాల పక్షాన మరొక్క సారి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తారా చాంద్ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్ నందు చేర్చే బిల్లును ఆమోదించడం అనేది సంతోషకరమైన విషయమని,తెలంగాణ రాష్ట్ర గిరిజనులు,బంజారాలు ఈ బిల్లు పట్ల ఎంతో ఆనందంలో ఉన్నారని ఆయన అన్నారు. జనజీవనానికి దూరంగా ఉంటూ గిరిజనులు,బంజారాలు పశువులుమేపుతూ జీవనం సాగిస్తున్న తరుణంలో వారి పక్షమా నిలబడి రోడ్లు,ఇళ్లు ఇచిన ఘనత కాంగ్రెస్



పార్టీ అని ఆయన అన్నారు. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎస్.టిల రిజర్వేషన్ ను తొలగించే విధంగా కుట్రలు చేస్తుందని,రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ విలువలు తగ్గిస్తుంది అని, ఈ రోజు గిరిజనులు ,బంజారాలు ప్రజాప్రతినిధులుగా ఉన్నారు అంటే అది రాజ్యాంగం ఇచిన హక్కుల వల్లనే అని,ఆ హక్కులను కలుస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తుంది.ఎల్లప్పుడూ గిరిజనుల పక్షమా బంజారాల పక్షాన నిలబడింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చాంగు భాయ్ ,నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంక్య నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాల్రాజ్, చందర్ నాయక్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ సింగ్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్, సూర్య, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పనుల ప్రగతిపై అధికారులతో సమీక్ష

**- సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలి**

**- ప్రభుత్వ సలహాదారు పోచారం, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 28:నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్ పనుల ప్రగతిపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో రెవెన్యూ, ఫారెస్ట్, ఇరిగేషన్, ల్యాండ్ అండ్ సర్వే తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ సలహాదారు పోచారం, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమీక్ష జరిపారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా, కామారెడ్డి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న పనుల స్థితిగతుల గురించి అధికారులు పోచారం దృష్టికి తెచ్చారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ఎలాంటి సాగునీటి వసతి లేని తండాలు, అనేక గ్రామాలకు ఈ రిజర్వాయర్ వరప్రదాయినిగా నిలువనుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు అంకిత భావంతో కృషి చేయాలని అధికారులకు హితవు పలికారు. అటవీ భూముల సేకరణ ఇబ్బందికరంగా ఉన్న చోట ప్రత్యామ్నాయ మార్గాలను అవలంభిస్తూ పనులకు ఆటంకాలు ఏర్పడకుండా ముందుకెళ్లాలని సూచించారు. అవసరమైతే నిర్ణీత రిజర్వాయర్ నిర్మాణ ప్రణాళికలో స్వల్ప మార్పులతోనైనా పనులను చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చొరవ చూపాలన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం ఆవశ్యకత గురించి ప్రభుత్వానికి సైతం వివరించగా, అన్ని విధాలుగా తోడ్పాటును అందజేస్తుందని అన్నారు. సరిపడా నిధులు అందుబాటులో ఉన్నందున పనులలో జాప్యానికి తావులేకుండా చూడాలన్నారు. జాకోరా, చందూర్ ఎత్తిపోతల పథకం కోసం డెలివరీ చాంబర్ల నిర్మాణానికి అవసరమైన కొద్దిపాటి స్థలాన్ని ఇరిగేషన్ అధికారులకు కేటాయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల విషయంలో క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ పథకం ప్రాధాన్యతను గుర్తిస్తూ, ఇప్పటికే సుమారు 280 పైచిలుకు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు.



ఇంకనూ అక్కడక్కడా స్వల్ప మొత్తంలో అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి వీలుగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, పనులలో వేగాన్ని పెంచి నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. వివిధ ప్రాంతాలలో ఏక కాలంలో కొనసాగుతున్న పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, నాణ్యతతో పనులు జరిగేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎఫ్.డీ.ఓ భవానీ శంకర్, ఆయా మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల గోస వినని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-28 బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నేడు నగరంలోని ధర్నా చౌక్ లో నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చేసిన



హామీలు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. పంటలకు నీరు లేక రైతులు కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిజాం సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదని, ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులు కంట నీరు పెడతున్నారని మండిపడ్డారు.అకాల వర్షాలు, కరెంట్ కొరత కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని,ఎకరానికి రూ.30,000 నష్టపరిహారంరూ.2 లక్షల రుణమాఫీరూ.15,000 రైతు భరోసావరివరికో రూ.500 బోనస్అందించాల్సిందిగా డిమాండ్ చేశారు.ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు అసహనం చూపుతున్నారని, కానీ పసుపు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. గతంలో పసుపు రైతుల కోసం రోడ్డెక్కిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు.వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి, సకాలంలో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్తాలు, లారీలు తదితర సదుపాయాలు సమకూర్చాలని అన్నారు.రైతుల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వం తక్షణమే



జోక్యం చేసి, సమస్యలను పరిష్కరించాలి అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,ఈ మండల నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ మోర్చాల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 28 కథలాపూర్ మండలంలోని అంబారిపేట ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆకట్టుకున్నారు. పాఠశాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించిన దాతలకు పాఠశాల తరపున సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సృజన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఏపిపిసి చైర్మన్ నాగమణి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ కరిపే సత్యం మరియు ఉపాధ్యాయులు రత్నకుమారి, ఇస్మాయిల్, కరుణాకర్, సరిత, శ్రీధర్ రావు, పరమేశ్వరి, అనూష, మమతలు, పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయాలి

**- మంత్రి తుమ్మెలను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 28:రైతులకు మేలు చేకూర్చే విధంగా రాయితీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లు విరివిగా మంజూరు చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. చిన్న, సన్నకారు రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లతోపాటు డ్రిప్ పరికరాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా మానకొండూర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యగల మండలాల్లో బిందు సేద్యాన్ని ప్రోత్సహించేలా పరికరాలు అందించాలని కోరారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర్ల సేద్యం) మాత్రమే రైతులకు ప్రత్యామ్నాయ మార్గమని, అందుకే వీటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ,మార్చి,28, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

**- ఏప్రిల్ 2 నుండి గ్రామ గ్రామాన పాదయాత్రలు ప్రారంభం**
**- కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 28.దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ పార్టీ,నాయకులు రాజకీయాలు చేస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ రెండు తారీఖు నుండి గ్రామస్థాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని దీంట్లో ప్రతీ కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు.పార్లమెంటు,బయట బీజేపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి,సాహెబ్ హుస్సేన్,తిరుపతి రెడ్డి,ఏఎంసి డైరక్టర్లు శ్రీపతి రెడ్డి,సతీష్,సునీల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఒరెం శ్రీనివాస్,మహిళా మండల అధ్యక్షురాలు విజయ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ శాఖనాయకులు,ఎన్ఎస్యూఐ,యూత్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పడకలకు సరిపడా సిబ్బందిని నియమించాలి

**- సిఐటియు డిమాండ్**



సిరిసిల్ల టౌన్ మార్చి 28(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో పడకలకు అనుగుణంగా శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బందిని నియమించాలని కోరుతూ సిఐటియు నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 330 ప డకలకు వైద్య సేవలు అందిస్తున్నారు. శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 పడకలకు 45 మంది చొప్పున సుమారు 150 మంది కార్మికులు పనిచేయాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం 77 మంది కార్మికులతో పనిచేస్తున్నారని ఫలితంగా పని భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలుగు నెలల క్రితమే ఈ విషయమై కార్మికుల పని భారం తగ్గించాలని విధులు బహిష్కరించిన సమయంలో అధికారులు చర్చల సందర్భంగా సిబ్బందిని పక్షం రోజుల్లో నియమిస్తామని హామీ ఇచ్చారన్నారు. నాలుగు నెలలు గడుస్తున్న హామీ అమలు కాలేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు ఇప్పటికే చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీన జీతాలు అందించాలని, ప్రస్తుతం ఇచ్చే వేతనంలో కూడా కాంట్రాక్టర్ కోతలు విధిస్తున్నారని అన్నారు కోతలు లేకుండా. పూర్తిస్థాయి వేతనాలను అందించాలన్నారు. ఆసుపత్రిలో కార్మికులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఐడి కార్డులు ఇతర మౌలిక రక్షణ సదుపాయాలు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రమణ హెచ్చరించారు. ఇందులో సిఐటియు జిల్లా నాయకులు సురేష్ హాస్పిటల్ కార్మికులు పద్మ, భాగ్య, లత, సుజాత, జయ, లక్ష్మి, రాణి, సుజాత, పుష్పలత, ప్రసాద్, అంబయ్య, రజిత, మమత, అనూష, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 28 మన్నెగూడెం గ్రామానికి చెందిన జంబికుంట మహేందర్ కిడ్నీ సమస్యతో బాధపడటంతో నిమ్స్ ఆసుపత్రికి వెళ్లగా కిడ్నీ మార్పిడి అవసరమని వైద్యులు తెలుపగా తన తండ్రి జమ్మికుంట భూమయ్య కిడ్నీ ఇస్తా అని తెలుపడంతో శాస్త్రచికిత్స కొరకు ఆర్థికంగా భారం అవుతుందని తెలిసీ స్థానిక మాజీ సర్పంచ్ తేలు నరేష్ ద్వారా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి సమస్య వివరించగా స్పందించి తండ్రి, కొడుకు ఇద్దరికి సీఎం సహాయనిది నుండి రూ.5 లక్షల 2 ఎల్ఓసి లు ఇప్పించిన ఆది శ్రీనివాస్ కి తేలు నరేష్, మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

The Hon'ble Chief Minister desires that the treatment of JAMBIKUNTA MAHENDER, S/O BHOOMAIAH, ... Lakh Fifty Thousand Only) ... TRANSPLANTATION.

With best wishes.

Yours sincerely,
(Vemula Srinivasulu)

## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో ఈరోజు ముందస్తు ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు





వేములవాడ,మార్చి,28, తెలంగాణ పత్రిక. వేములవాడ కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో ఈరోజు ముందస్తు ఉగాది వేడుకలను అత్యంత వైభవం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ హాజరై ఈ పండుగ యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సవివరంగా తెలియజేసినారు. అదేవిధంగా ఈ తెలుగు సంవత్సరాదిన మొదలు పెట్టినటువంటి పనులయందు అందరూ విజేతలు కావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు మరియు తెలుగు ప్రజలందరికీ డైరెక్టర్ ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాఠశాలల ప్రిన్సి పల్స్ సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం కొనసాగుతున్న ప్రసాద వితరణ..

**- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 28 వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం 6 వ వారం నీరటి కిషన్ – కవిత దంపతులు,వారి కూతుర్లు: హరిప్రియ , బ్రుందా . గ్రామం మండలం:ముస్తాబాద్, జిల్లా: సిరిసిల్ల వాస్తవ్యులు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు.ఈ మంచి కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరినారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గోనెల పెద్దన్న ముదిరాజ్,కొలిపాక రామస్వామి,రాజోజుల శ్రీనివాస చారి, నల్లవెల్లి భవాని శంకర్,బండారి రవి పటేల్ ,కాంతల సంపత్ రెడ్డి, గంథం సుమన్ ,ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీళ్లు లేక పొలాలు ఎండిపోయాయి అనే సరికి

**- ఊస తిరుగుడు తో ఉన్న పంట కాస్త కరిగిపోతుందని రైతుల ఆవేదన**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,28)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామ రైతులు ఐదు ఎకరాలు ఉన్న రైతు నీళ్లు లేక ఇబ్బంది తో రెండు ఎకరాల పొలం వేస్తే మొన్నటి వరకు నీళ్లు లేక పొలాలు ఎండిపోవడం జరిగిందని బాధ పడే లోపు ఎండిపోగా మిగిలి ఉన్న రెండు ఎకరాలు కూడా ఊస తిరుగుడుతో పంట కాస్త పురుగు తిని నాశనం ఐపోతుంది విత్తనాలు అమ్మే దుకాణదారుడు చెప్పిన విధంగా విత్తనాలు తెచ్చి పొలాలు నాట్లు వేస్తే పొలం మొత్తం పురుగు తొలిచి ఊసతిరుగుడు అనే రోగం తగిలి ఎన్ని మందులు కొట్టిన తగ్గలేదు లేదు అని లబో దిబో అని మొత్తుకుంటున్నారు ఊసతిరుగుడు తో ఉన్న పంట కాస్త కరిగిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆందోళన చెందుతున్నారు కాబట్టి ఎండి పోయిన పంట పొలాలకు ఐనా నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు ఈ కార్యక్రమం లో గొడుగు మల్లేశం, ఎద్దు దేవయ్య, గుంటి లచ్చయ్య, కొలుపుల శ్రీనివాస్, పెరక లక్ష్మారెడ్డి,ఎద్దు కొమురెల్లి, మైలారం మహేష్,పాల్గొన్నారు

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర సన్నాహక సమావేశం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 28.చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు. మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఇట్టి పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హంసిని ధార్మిక లిటిల్ జీనియస్ స్కూళ్లలో ముందస్తు ఉగాది వేడుకలు



వేములవాడ,మార్చి,28, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని హంసిణి మరియు ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో ముందస్తు ఉగాధి పండుగను జరుపుకున్నారు.ఇందులో భాగంగా రెండు స్కూల్ లను పిల్లలు పూలు, ఆకులతో అందంగా అలంకరించారు. సాంప్రదాయ వస్త్రధారణలో వచ్చి పిల్లలు, టీచర్లు కలిసి పచ్చడిని తయారు చేసి స్కూల్ లోని అందరికి పంచి సంతోషంగా పండగను జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పా%శీ%డెంట్ సంతోష్, టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కు వినతి పత్రం అందజేసిన కొండ దేవయ్య



వేములవాడ,మార్చి,28, తెలంగాణ పత్రిక. వేములవాడ దక్షణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలు మార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట ప్రభుత్వం కొంత మందికి నష్టపరిహారం డబ్బులు ఇచ్చి రెండు సంవంత్సరలు అయినది మిగతా వారికి డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులందరకి ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదు ఇంకా మార్కెట్ రేటు కు మూడు వంతులు రేటు ఇప్పించాలని కొండ దేవయ్య ఢిల్లీ లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని కలసి వినతి పత్రం అందించారు. వేములవాడ రైల్వే స్టేషన్ బస్టాండ్ భూమి కోల్పోతున్న బాధితులకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు వద్ది రాజు రవి చంద్ర కు రైల్వే బాధిత రైతుల అందరి తరపున కొండ దేవయ్య గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చట్టాలు స్వీయ రక్షణ గురించి విద్యార్థులకు అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 28రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం – దమ్మన్నపేట మోడల్ స్కూల్ పాఠశాల నందు మహిళ శిశు సంక్షేమ శాఖ. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, 100,1098,1930 హెల్ప్ లైన్ నెంబర్లను పిఓసిఎస్ఓ చట్టం గురించి,స్వీయ రక్షణ గురించి మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ దేవిక విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది,యువత మొబైల్స్ ఎక్కువ వాడడం వల్ల వివిధ రకాలైన సైబర్ వలలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున మొబైల్ కి దూరంగా ఉండాలని. వివిధ రకాల వ్యసనాలకు గురికావడం వలన మానసిక ఒత్తిడి లను ఎదుర్కొంటున్నారని అలా కాకుండా విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత తో మెలగాలని, విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఉన్నత స్థాయి చదువులు అభ్యసించి, ఉన్నతంగా ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సి సి రోడ్లు, డ్రైనేజీలకు రూ.20 లక్షల మంజూరు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 28 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో సి సి రోడ్లు , డ్రైనేజీల నిర్మాణాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రూపాయలు 20 లక్షలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి తెలిపారు ఈ నిధులతో రెండు వార్డులు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు నిధుల మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# నీటి పారుదల శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి

**- ఏ ఐ ఎఫ్ బి ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 28.చొప్పదండి పట్టణం లోని బ్రాహ్మణ కుంట చెరువు శిఖం భూమికి ఇరిగేషన్ అధికారులు తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి ఎన్వోసీలు ఇస్తున్న నీటిపారుదల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డిఈ, ఈఈ లను సస్పెండ్ చేయాలనీ, బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో పిర్యాదు చేశారు.ఈ సందర్బంగా బండారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండిలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందనీ అనేకసార్లు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన పట్టించుకోవడం లేదనీ పైగా భూ కబ్జాదారులకు అన్ని రకాలుగా రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. బ్రాహ్మణకుంట చెరువులోనే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించటం దుర్మార్గమని అన్నారు. రాష్టంలో ఎక్కడ కూడా చెరువులోనే ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దులు పెట్టడం లేదని, చొప్పదండి లో నీ బ్రహ్మణికుంట కు మాత్రం చెరువులో పెట్టడం సిగ్గు చెటని విమర్శించారు. నీటిపారుదల , రెవిన్యూ అధికారులు డబ్బులకు అమ్ముడుపోయారని విమర్శించారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమి 301ని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి సర్వేనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ ఏఈ, డిఈ, ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీన్నిబట్టి చూస్తే చెరువు శిఖం కబ్జా చేసిన కబ్జాదారులతో ఏఈ, డిఈ, ఈఈలు కుమ్మక్కయ్యారని,వీరు ముగ్గురు దాదాపు గత నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి వారు చూస్తున్న ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేస్తూ అడ్డగోలుగా ఆదాయానికి మించి డబ్బులు సంపాదించినట్లుగా ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ నుండి ఏఈ, డిఈ, ఈఈ లు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించలేదని స్పష్టంగా కనబడుతుందని అన్నారు.కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇచ్చారన్నారు నీటిపారుదల శాఖ ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జాదారులు చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. చెరువు శిఖం భూములను కాపాడాల్సిన నీటిపారుల శాఖ ఏఈ, డిఈ, ఈఈ అధికారులే కబ్జాలకు సహకరిస్తూ రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాల సహకారాలు చేస్తున్నారని అన్నారు. వీరి పైన విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. చెరువు శిఖం భూమి 3 ఎకరాలు కబ్జాకు గురయింది. దీని వెనక దాదాపు 11 కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా తెలుస్తున్నదని తెలిపారు. రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్, బఫర్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూముల ఎవరైనా నిర్మాణాలు చేస్తే నిర్మాణాలను కూల్చివేయాలని, చెరువు కబ్జాదారుల నుండి కాపాడాలని పిర్యాదులో పేర్కొన్నారు.



# నేటి యువతే దేశానికి విలువైన సంపద...

**- రక్తదానం మహోన్నత కార్యం..అన్ని దానాల్లో కేల్లా గొప్పదానం రక్తదానం**

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 28:యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.





# వేములవాడలో ఒకే దేశం ఒకే ఎన్నికపై అవగాహన సదస్సు

**- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా నాయకురాలు డాక్టర్ చెన్నమనేని దీప**

వేములవాడ మార్చి 28 తెలంగాణ దినపత్రికవేములవాడ నియోజకవర్గం లోని కేంద్ర మంత్రి వర్యులు హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో జిల్లా మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఒక దేశం ఒక ఎన్నిక" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకురాలు డాక్టర్ చెన్నమనేని దీప హాజరై "ఒక దేశం ఒక ఎన్నిక" ఈ రకమైన ఎలక్షన్స్ ని జరపడం ద్వారా ఎన్నికల ఖర్చుని భారీ మొత్తంలో తగ్గించుకోవచ్చు తరచుగా ఎన్నికలు రావడం ఎలక్షన్ కోడ్ లు వల్ల పాలనలో సమస్యలు వస్తాయి తరుచు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది అంటే ప్రభుత్వ ఉద్యోగులైనటువంటి టీచర్లు, పోలీసులు అనేక శాఖలో పనిచేసే అధికారులను ఈ ఎన్నికలకు కేటాయించడం వల్ల వారి వారి విధులకు ఆటంకాలు కలిగి సామాన్య ప్రజలకి ఇబ్బంది కలుగుతుంది అన్నారు. మరియు దేశా ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుంది. కాబట్టి ఈ "ఒక దేశం ఒక ఎన్నిక" కు అందరూ సహకరించి ముందుకు తీసుకెళ్లాలి అని తెలియజేసారు. మహిళలకి అసెంబ్లీ పార్లమెంటులలో 33% శాతం రిజర్వేషన్ ని కేటాయించడం ఆనందదాయకం అన్నారు ఇప్పటికే స్థానిక సంస్థల్లో 50% మహిళలకి రిజర్వేషన్ ఉంది దానిని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని ముందుకొచ్చి ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. వీటిలో ప్రధానమైనవి: ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, బేటీ బచావో బేటీ పఢావో, మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకం ఉపయోగపడుతాయి అన్నారు. ఇవి మహిళల అభివృధికి తోడ్పడతాయి అన్నారు. కార్యక్రమానంతరం జిల్లా మహిళా మోర్చా మండల అధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, వేములవాడ అర్బన్ మండల మాజి ఎంపిటిసి బుర్ర లాహరిక శేఖర్, చందుర్తి మండల మాజి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ , అన్ని మండలాల మాజి సర్పంచులు, మాజి ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు ,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి..

**- సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలి..**

**- చందుర్తి సర్కిల్ కార్యాలయం,చందుర్తి, రుద్రంగి పోలీస్ స్టేషన్లు సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్.,**

సిరిసిల్ల, మార్చి28,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా శుక్రవారం రోజున చందుర్తి సర్కిల్ కార్యాలయం, చందుర్తి , రుద్రంగి పోలీస్ స్టేషన్లతో పాటుగా రుద్రంగి మానాల చెక్ పోస్ట్ ,లింగంపేట గ్రామశివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం సందర్శించిన అనంతరం పోలీస్ స్టేషన్ల పరిసరాలు, సిబ్బంది పని తీరు,సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు,అక్రమ బెట్టింగ్ ,గేమింగ్ యాప్స్ కలుగు అనర్థాలపైమరియు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేసుకోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు అశోక్, అంజయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# గంభీరావుపేటలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక సమావేశం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రములోని ఏఐసీసీ. పిసిసి అధ్యక్షుల పిలుపుమేరకు శ్రీ దత్త సాయి ఫంక్షన్ హాల్ లో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ సన్నాహక యాత్ర కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించారుఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి కోఆర్డినేటర్ అవిస్ గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మండల కోఆర్డినేటర్ ఇంచార్జ్ వెంకటస్వామి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొమ్మాట నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డిలు పాల్గొన్నారు ముఖ్య అతిథిగా వచ్చిన నాయకులకు మండల అధ్యక్షులు హమీద్ వారిని ముందుగా శాలువాతో సన్మానించారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన 15 నెలల కాలంలోనే ఆరు గ్యారెంటీల పథకాలతో పాటు అనేక సంక్షేమ పలాలు అందించారు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది రాజకీయ చరిత్రలో ఏ పార్టీ చేయలేని విధంగా కాంగ్రెస్ పార్టీ చేసింది కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ రాబోయే రానున్న రోజులలో పాదయాత్ర గ్రామ గ్రామాన కార్యక్రమాలు చేపట్టే దశలో ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడాలని కోరారు బిజెపి పార్టీ కులాలకు మతాలకు చిచ్చు రేపి దేవతలను అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతు సొమ్ము కూడబెట్టుడు తప్పా తెలంగాణకు కేంద్ర నిధులను నయా పైసా తేలేని పరిస్థితిలో తెలంగాణ బిజెపి



నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు బిఆర్ఎస్ పార్టీ గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో అనేక లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలలో లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసె కుట్ర బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారు భారత రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పట్ల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు ప్రతి గడపగడపకి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న బిజెపి నాయకులు ఆలోచన విధానాన్ని దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలన్నారు ఇట్టి పాదయాత్రలో మండల కాంగ్రెస్ నేతలు ప్రజా ప్రతినిధులు పాల్గొని



రాబోవు రోజులలో పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని కోరుతూ రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం తెలియజేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచెంద్రారెడ్డి జిల్లా నాయకులు తిరుపతి గౌడ్,బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్ పాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పర్శరాములు మాజీ సర్పంచులు అక్కపెల్లి బాలయ్య, భూమరాజం, మండల యువజన అధ్యక్షులు గంగి స్వామి గారు, దేశెట్టి రాజశేఖర్, పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, రాజు నాంపల్లి మరియు అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్లు ఇన్చార్జిలు వివిధ హెూదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## అర్చక సంఘం ఆధ్వర్యంలో విశ్వ వాసు పంచాంగ ఆవిష్కరణ




సిరిసిల్ల టౌన్ మార్చి 28 (తెలంగాణ పత్రిక )రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వావాసు నామ పంచాంగాన్ని ఆవిష్కరించారు. అలాగే జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారధి శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మరింగంటి కొండమ చారి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాల కృష్ణమాచారి, గొంగళ్ళ రవికుమార్, చర్లపల్లి సీతారాములు, పంచరత్నాల మురళి తో కలిసి మాట్లాడారు. జిల్లాలోని ధూప, దీప నైవేద్య అర్చకులు రాష్ట్ర సంఘం సూచన మేరకు అంతా ఐక్యతగా ఈ ఏడాది పంచాంగాన్ని ముద్రించి నేడు ఆవిష్కరించుకోవడాన్ని తమ సౌభాగ్యంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న కొత్త సంవత్సరంలో పాడి పంటలు ధన ధాన్యాలతో జిల్లా ప్రజలు తులతూగాలని ఆకాంక్షించారు

## మల్లాపూర్ లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**- మల్లాపూర్ పోలీస్ శాఖ**

మల్లాపూర్ మార్చి 28 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో మల్లాపూర్ పోలీసులు నిర్వహించిన సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ డిజిటల్ పరికరాలు మరియు ఇతర నెట్వర్క్ లకు ఉపయోగించి నిర్వహించబడే విస్తృత శ్రేణి నేర కార్యకలాపాలను సైబర్ నేరం కలిగి ఉంటుంది . ఈ నేరాలలో మోసం, గుర్తింపు దొంగతనం, డేటా ఉల్లంఘనలు, కంప్యూటర్ వైరస్‌లు, స్కామ్‌లు మరియు ఇతర హానికరమైన చర్యలకు పాల్పడటానికి సాంకేతికతను ఉపయోగించడం జరుగుతుంది. సైబర్ నేరస్థులు కంప్యూటర్ సిస్టమ్‌లు మరియు నెట్‌వర్క్‌లలోని దుర్బలత్వాలను ఉపయోగించుకుని అనధికార ప్రాప్యతను పొందడం, సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడం, సేవలను అంతరాయం కలిగించడం మరియు వ్యక్తులు, సంస్థలు మరియు ప్రభుత్వాలకు ఆర్థిక లేదా ప్రతిష్టకు హాని కలిగించడం వంటివి చేస్తారు. కాబట్టి ప్రజలందరూ యువత అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి కాల్స్ కి మెసేజ్లకు రెస్పాండ్ కాకూడదని మల్లాపూర్ పోలీస్ శాఖ వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పోలీస్ శాఖ సిబ్బంది మరియు గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**- లా %డ% ఎన్ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**

సిరిసిల్ల, మార్చి28,(తెలంగాణ పత్రిక)పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు .సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారుఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధాబాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు







# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

- ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవి వరకు తాగునీటిని ఎలా సరఫరా చేస్తారు...
- డ్యాం నుండి కిందికి నీటిని వదులుతూ డే బై డే తాగునీటిని అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు..
- డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి..
- ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు..
- మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు వ్యాఖ్యలు..

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 28:లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ , కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని , ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు , కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్




ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు లో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 28. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చల్లూరు గ్రామంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ముస్లిం సోదరులకు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో ముస్లిం మత గురువులు, ముస్లిం మత పెద్దలు, కమిటీ నిర్వాహకులు, మండలంలోని ముస్లిం సోదరులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు ఉద్దేశించి మత పెద్దలు మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభదాయకమని, రంజాన్ పర్వదిన వేడుకలను కుల మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. నెల రోజులపాటు, నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలో అల్లాని స్మరించడం జరుగుతుందని, పేదలు, ధనవంతులు సమానంగా జరుపుకునే అతిపెద్ద పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్, ఎంపీడీవో మేరుగు శ్రీధర్, ఏఎస్ఐ రవి,డిటి నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, ఆర్ ఐ రవి, నరసయ్య, ముస్లిం మత గురువులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి...

**- వందల యేండ్ల చరిత్ర కలిగిన త్రిలింగ శివాలయం అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇవ్వాలి.**

**- సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని:మార్చి 28( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రామగుండం ప్రజల సుధీర్ఘ కాలం కోరిక పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, దాంతో ఇక్కడ యువత కు ఉపాధి అవకాశాలు వస్తాయని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి సమస్యను వివరించారు. శుక్రవారం హైదరాబాదులో రామగుండంలో అభివృద్ధి చేయాలని సీఎం ను కలిసి ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజెన్సును రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది పక్కనే జనగామ గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ త్రిలింగ



రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం కోరారు. ప్రధానంగా సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ మారుపేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు



కల్పించాలనిసింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో కార్మికులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వీరికి సంస్థలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు.

## వాట్సప్ సహా.. సోషల్ మీడియా ఖాతాలన్నీ

# ప్రభుత్వం చేతుల్లోనే..!



తెలంగాణ పత్రిక బ్యూరో,మార్చి 28: ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 13న కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు.1961 ఆదాయపు పన్ను చట్టాన్ని ఇది భర్తీ చేస్తుంది.పాత నిబంధనల్లో మార్పులు చేయడంతోపాటు,ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా కొత్త ఆదాయపు పన్ను చట్టంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టారు.అయితే కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ఎందుకు ప్రవేశపెట్టారో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.1961 ఆదాయపు పన్ను చట్టాన్ని భర్తీ చేసే ఈ బిల్లు,ప్రభుత్వం లెక్కల్లో చూపని డబ్బు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఇది చాలావరకు అసలు నిబంధనలకు అనుగుణంగా భాషను సరళీకృతం చేయడం, అనవసరమైన విభాగాలను తొలగించడం దీని లక్ష్యం. అక్రమార్కులను పట్టుకోవటానికి మరిన్ని డిజిటల్ ఆధారాల అన్వేషణకు ఇది మార్గం సుగమం చేయనుందని పేర్కొన్నారు.కొత్త ఆదాయపు పన్ను బిల్లు,2025 కింద డిజిటల్ ఆస్తులను ట్రాక్ చేయడంతోపాటు, అక్రమార్కులకు అడ్డుకట్టవేయనుంది. కొత్త బిల్లు కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో టాక్స్ అమలును తాజాగా ఉంచడంలో సహాయపడుతుందని, క్రిప్టోకరెన్సీల వంటి వర్చువల్ ఆస్తులను నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవడానికి సహాయపడుతుందని కేంద్రమంత్రి సీతారామన్ అన్నారు.

డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలు అధికారులకు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడానికి, పన్ను ఎగవేత మొత్తాన్ని ఖచ్చితంగా లెక్కించడానికి ఆధారాలను అందిస్తాయి. లెక్కల్లో చూపించని నల్లధనాన్ని వెలికితీయటానికి డిజిటల్ ఫోరెన్సిక్స్ కీలక పోషించిందని నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా వెల్లడించారు.మొబైల్ ఫోన్లలో గుప్తీకరించిన సందేశాల ద్వారా లెక్కల్లో లేని రూ.250 కోట్ల డబ్బు బయటపడింది.క్రిప్టో ఆస్తులకు సంబంధించిన వాట్సాప్ సందేశాల నుంచి ఆధారాలు కనుగొన్నాం. వాట్సాప్ ద్వారా లెక్కల్లో లేని రూ.200 కోట్లబయటపడింది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు. గూగుల్ మ్యాప్స్ హిస్టరీ నగదు దాచడానికి తరచుగా సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని సీతారామన్ హైలైట్ చేశారు. 'బినామీ' ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను విశ్లేషించామని ఆమె తెలిపారు.

**కొత్త బిల్లు కింద అధికారులు ఏయే ఖాతాలు యాక్సెస్ చేయవచ్చు?**

కొత్తబిల్లు అధికారులకు వాట్సాప్, టెలిగ్రామ్, ఇమెయిల్స్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేసే హక్కును కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. అదనంగా,ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్,సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేయగలదు.ఈ బిల్లు వెల్లడించని ఆదాయం విషయంలో వర్చువల్ డిజిటల్ ఆస్తులను కవర్ చేస్తుంది.ఇందులో డిజిటల్ టోకెన్‌లు, క్రిప్టోకరెన్సీలు, క్రిప్టోగ్రాఫిక్ వంటివి ఉంటాయి.

ఇది శోధన, స్వాధీన కార్యకలాపాల సమయంలో వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆదాయపు పన్ను అధికారులకు అనుమతిని ఇస్తుంది.ఇది ఇమెయిల్ సర్వర్లు,సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ పెట్టుబడి, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు,ఆస్తి యాజమాన్య వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుంది.పన్ను దర్యాప్తులో భాగంగా డిజిటల్ ఖాతాల తనిఖీ కోసం యాక్సెస్ కోడ్‌లను ఓవర్‌రైడ్ చేసే అధికారాన్ని కూడా ఇది అధికారులకు ఇస్తుంది.

## నిజామాబాద్ లో రాయితో కొట్టి


# బాలుడు హత్య...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్28: నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ ప్రహరీ గోడ ప్రక్కన గుర్తు తెలియని బాలుడిని(2) రాయితో కొట్టి హత్య చేసినట్లు టౌన్ సీఐ.శ్రీనివాసరాజు శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన ప్రకారం... పాలిటెక్నిక్ గ్రౌండ్ పహారీ ప్రక్కన టిప్పర్ను నిలిపి ఉంచినట్లు తెలిపారు.

దీని వెనుక మధ్యాహ్నం సమయంలో బాలుడుని గుర్తు తెలియని వ్యక్తులుతీసుకు వెళ్లిరాయితో కొట్టి హత్య చేసినట్లు చెప్పారు. టిప్పర్ వెనుక బాగంలో ఒకరు మూత్రవిసర్జనకు వెళ్లగా బాలుడు మృతదేహం కనబడటంతో స్థానికులకు చెప్పగా వారు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. బాలుడి ఆనవాళ్ల కోసం సీసీటీవీ పుటేజీలనుపరిశీలిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. సీఐ వెంట ఎస్సై హరిబాబుఉన్నారు. హత్యకు గురైన బాలుడు వివరాలు సేకరిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సత్యనిష్ఠే.. ఏకైక మార్గం



'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే.. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలా వరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కారబలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య.అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీ వనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళజీ వనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందానుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావ మయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణనష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్రయించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు ఇవి.. 'యద్దృశ్యం తన్నశ్యం'–కనిపించే 'పదార్థజగత్తు' ఏ మినహాయింపు లేకుండా ఎప్పటికైనా కాలం మింగేసేదే. లోకంలో అందరూ మరణించినట్లే నేనూ పోతానుబీ నేను నా పూర్వీకులను గుర్తుచేసుకోనట్లే, తరువాతి కాలంలో నన్ను ఎవరూ తలచుకోరు.. అన్న బలమైన స్పృహతో సహజంగా జీవించడం. నేను, నా గొప్పతనం ఎంతోమంది సహాయ సహకారాల వల్ల రూపు దిద్దుకున్నదే కానీ, కేవలం నా కృషివల్ల కాదు అన్న ఎరుక కలిగి కృతజ్ఞతతో జీవించడం. ఎన్ని గొప్పపనులు చేసినా.. దైవం (ప్రకృతి) ప్రసాదించిన విశిష్ఠతతో తాను నిర్వహించిన ధర్మంగానే భావిస్తూ.. సామాన్యులతో తాదాత్మ్యత వదులుకోకుండా ఉండటం.

పంచభూతాలు మానవ సృష్టికాదు కాబట్టి..ఏవ్యక్తులకూ వాటిపై సొంత ఆస్తిగా వాడుకునే హక్కు ఉండని వ్యవస్థను ఏర్పాటు చేసుకునే నిష్ఠ కలిగి ఉండటం. ఏసమాజాలకు సాంస్కృతికమైన ఏ విశిష్టతలు ఉన్నా మౌలిక స్థాయిలో అహింస, ఆత్మీయత అందరికీ ఉండి తీరవలసిందన్నస్పృహకలిగి ఉండటం. ఎవరి మత విశ్వాసాలూ, దైవాలూ, ఆచారాలూ, లోకాలూ వారికున్నా అందరి 'మౌలిక చైతన్యం' ఒక్కటే అన్న స్పృహతో పరస్పర నిర్ద్వేషంతో, ఆదరణతో జీవించాలన్న నిశ్చయబలం. ఈ సత్యనిష్ఠే లోక శ్రేయస్సుకు ఎప్పటికైనా ఆధారం, ఏకైకమార్గం! వదలి చేసే ఇతర ప్రయత్నాలు.. కేవలం గాలిమేడలే!

## అక్రమ ఇసుక రవాణా రెండు ట్రాక్టర్ పట్టివేత - రూరల్ ఎస్సై లక్ష్మయ్య.



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 26: తక్కెళ్ళపాడు మూసి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న ట్రాక్టర్ లను సీజ్ చేసిన మిర్యాలగూడ రూరల్ ఎస్సై.వివరాల ప్రకారం మిర్యాలగూడ మండల పరిధిలోని తక్కెళ్ళపాడు మూసి వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో రూరల్ ఎస్సై సిబ్బందితో పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తడకమళ్ల గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ లను పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు.నిందితుల వివరాలు:తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాంబాబు, గూడుగుంట్ల నరేష్ లు అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్న నేరస్తులపై కేసు నమోదు చేయడమైనది సీజ్ చేసిన టాక్టర్లను స్టేషన్ ను తరలించారు.రూరల్ ఎస్సై లక్ష్మయ్య వివరాలు తెలిపారు.**

# భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే..

## – జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 28:

మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నల్గొండ జిల్లా, గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే ఉందని, వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు.వీటన్నిటిని అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, సరైన సమయంలో వైద్య చికిత్సలు పొందడం, పుట్టబోయే బిడ్డ, పుట్టిన పిల్లల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో సంభవించే ప్రతి శిశు మరణం కేసును కూలంకషంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకుంటే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుడతారని, అవయవాలు సరిగా లేకుండా పుడతారని, ముఖ్యంగా మేనరికం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు . గర్భిణీ స్త్రీలు తీసుకునే భోజనం పైనే భావితరాలుఆధారపడి ఉంటాయన్నారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు ,పప్పులు వంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు ,కూరగాయలతో పాటు, మాంసకృతులు తీసుకోవాలని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా చూసుకోవాలని, ఆయా సమయాలలో టీకాలు వేయించడం, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ,ఓఆర్ఎస్ పాకెట్లు, కొబ్బెర నీళ్లు , పళ్ళ రసాల వంటివి గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం అంతగా పుడతారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు మంచి స్థానంలో ఉండాలంటే ఇప్పటినుండే పౌష్టికాహారంతో పాటు, బాగా చదువుకోవడం, ముందస్తు ప్రణాళిక వేసుకోవడం చేయాలన్నారు. మగ, ఆడ వివక్షతను విడనాడాలని, ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు, చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్ఘాటించారు.దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించేందుకు ప్రయత్నించాలని ,అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుం దని,ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మగపిల్లాడైన, ఆడపిల్ల అయినా ఒకటే అని, అందువల్ల ఆడ, మగ తేడా లేకుండా చూడాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతేకాక ప్రసవమైన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని ప్రసవానికి ముందు ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎట్టి పరిస్థితులలో మేనరికం వివాహాలు చేసుకోవద్దని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నుండి బయటపడేందుకు ఐరన్ మాత్రలు తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని దీనివల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత వస్తుందని ,ఆరోగ్యమైన బిడ్డ పుట్టడం తల్లి తీసుకునే ఆహారం పైన ఆధారపడి ఉంటుందని, కిషోర బాలికలు, మహిళలు జంక్ ఫుడ్ తీసుకోవద్దని ,ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేసినట్లయితే కిషోర బాలికలు వయసుకు ముందే రజస్వల కాకుండా ఆపవచ్చని,అలాగే బహిష్టులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు.

మహిళలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని ,అవయవాలు సరిగా లేకపోవడం వంటి వాటితో బిడ్డలు పుడతారని, ఎంసీపీ కార్డులను తప్పనిసరిగా వాడాలని,బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాల ఎడమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పిహెచ్‌సి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో పద్మ మాట్లాడారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి బయటపడిన అనిత అనే కిషోర బాలిక తనకు రక్తం ఏ విధంగా పెరిగిందో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఏఎస్పీలు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు .కాగా తహసిల్దార్ కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని తెలుసుకొని ఫర్నిచర్ సమస్యను తీరుస్తామని చెప్పారు. గుడిపల్లి తహసిల్దార్ మధు హాసిని, పిహెచ్ సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## రెవిన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి కి పలు సమస్యలపై ఎమ్మెల్యే వినతి!



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి 28, (తెలంగాణ పత్రిక):-హైదరాబాద్ లోని - రెవిన్యూ శాఖ ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఎల్ . ఎల్.వి.సుబ్బమ్మని ఖమ్మంజిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలు గురించి సుబ్బమ్మతో చర్చించారు.

## పలు సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, మార్చి 28 (తెలంగాణా పత్రిక)హైదరాబాద్అ సెంబ్లీ లో ముఖ్య మంత్రి ఛాంబర్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క లను శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో 11 కెవి వైర్లు ఇల్లు మీద నుండి వెళ్ళటం తో వాటి సమస్య దృష్ట్యా 2 కోట్ల 80 లక్షలు రూపాయలు ఎస్టిమేషన్ ను అందజేశారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి,సమస్యల గురించి మాట్లాడారు.

## లే అవుట్ రిజిస్ట్రేషన్‌కు 25 శాతం రాయితీ:మున్సిపల్ కమీషనర్ నరసింహా!:మార్చి 31 చివరి గడువు హర్యాప్!-150 మంది కోటి ఇరవై లక్షలు జమ!



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి 28, (తెలంగాణ పత్రిక):- 2020 సంవత్సరంలో లే అవుట్ రెగ్యులైజేషన్ కు వెయ్యి రూపాయలు చెల్లించి ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. 25 శాతం రాయితీ తో లే అవుట్ రెగ్యులైజేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహ శుక్రవారం మీడియాకు తెలిపారు. మార్చి 31 చివరి గడువని హర్యాప్ ప్రజలారా అని కమీషనర్ అన్నారు. మొత్తంగా నాడు పురపాలక సంఘం పరిధిలో 2240 మంది దరఖాస్తు చేసుకున్నారని నరసింహ తెలిపారు. కేవలం 150 మంది మాత్రమే ఎల్.ఆర్.ఎస్. శుక్రవారానికి చేసుకున్నారని నరసింహ తెలిపారు. 150 మంది ద్వారా శుక్రవారం నాటికి కోటి ఇరవై లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానా కు జమ అయిందని తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణి



సత్తుపల్లి, మార్చి 28 (తెలంగాణా పత్రిక)సత్తుపల్లి పట్టణం, విద్యానగర్ రోడ్ లో నివాసముంటున్న కమల్ మిత్ర ఆటో కన్సల్టెన్సీ అండ్ కమల్ మిత్ర బజాజ్ షోరూమ్ వారి ఆధ్వర్యంలో షేక్ షాకీర్ కుమారులు కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, రహమత్ పాషా వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని సుమారు 400 మంది ముస్లిం కుటుంబాల మహిళలకు మరియు పేద హిందూ కుటుంబ మహిళలకు రంజాన్ తోఫాను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలకు సహాయం అందిస్తున్న షాకీర్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా దయానంద్ డాక్టర్ మట్టా దయానంద్ ధన్యవాదాలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

## వెంకటాపురం మసీద్ ఇఫ్తార్ విందు

వేంసూరు, మార్చి 28 (తెలంగాణా పత్రిక)వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో గల మసీద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ మసీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురం ముస్లిం సోదరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి, డాక్టర్ మట్టా దయానందికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ముస్లిం సోదరులు, ముస్లిం మహిళలు, వేంసూరు మండలం, వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి సివిల్ అధికారుల స్వార్థం వల్ల తీవ్రంగా నష్టపోతున్న కాంట్రాక్ట్ కార్మికులుఅవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఏఐటీయ సి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్.



సుజాతనగర్ మండలం మార్చి 28 (తెలంగాణ పత్రిక) సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లో కొంతమంది సివిల్ అధికారుల అవినీతి,స్వార్థం,నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు విచారించి వెంటనే చర్యలు తీసుకొని,కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని,సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -ఏ ఐ టీ యూ సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండు చేశారు. శుక్రవారం నాడు కార్పొరేట్ లో సివిల్ డిపార్ట్మెంట్, వాటర్ సప్లై,హాస్పటల్ ఏరియా సివిక్ తదితర పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా కార్పొరేట్ లో కొంతమంది సింగరేణి సివిల్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రిటైర్మెంట్ కి దగ్గర్లో ఉన్నాము కాబట్టి అందిన కాడికి దోచుకోవాలన్న పద్ధతిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సివిల్ అధికారుల నిర్లక్ష్యంపై, అవినీతి అక్రమాలపై గతంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసినప్పటికీ పట్టించుకోని కారణంగా మరీ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య పరీక్షలు మరియు సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వడం లేదని, సింగరేణి తో సంబంధం లేని బయట వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీఎంపిఎఫ్ చేస్తున్నారని విమర్శించారు. విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కొంత మంది బయటి బినామీ వ్యక్తులకు ఖాతాలలో వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు సీఎంపిఎఫ్ లేని కాంట్రాక్ట్ కార్మికులకు వారి పూర్తి వేతనాలను బ్యాంకు ఖాతాలలో వేయవలసి ఉండగా హ్యాండ్ పేమెంట్ పేరుతో అరకొర వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించిన మెటర్నటీ బెనిఫిట్ లో కొంతమంది దళారులు,సివిల్ అధికారులు కలిసి 30% కమిషన్ తీసుకున్నారని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు సీఎంపిఎఫ్ చేయవలసి ఉండగా ఒక్కొక్కరికి 5000/- నుండి 10000/- వరకు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు చెల్లించని వారి సీఎంపిఎఫ్ నెంబర్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరిస్తున్న కొంతమంది అవినీతి సివిల్ అధికారులపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతిలో కోరుకుపోయిన అధికారులు సకాలంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లింపులు, సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్ డేట్ చేసి ఇవ్వడంలోను, పేస్లిప్పులను ఇప్పించడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నారని, సక్రమంగా రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను పరిష్కరించని యెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే నర్సింహారావు,వినోద, గణేష్,లచ్చు,భాస్కర్, సంజీవరావు,రమణ,బాలాజీ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపూరి సాయి సుస్మిత కు ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా మార్చి 28 : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ అనుబంధ సంస్థ ముంబై (జియో) జియో యూనివర్సిటీలో ఎంబీఏ డిజిటల్ మార్కెటింగ్ మీడియా కమ్యూనికేషన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తిచేసిన ఏపూరి సాయి సుస్మిత కు ముంబై జియో ఇన్స్టిట్యూట్లో ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పట్టాను అందుకున్నారు . ముంబై జియో ఇన్స్టిట్యూట్లో జరిగిన కాన్వికేషన్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సేల్స్ ఫోర్స్ సీఈవో అరుంధతి భట్టాచార్య జియో యూనివర్సిటీ ఛాన్స్ లర్ పద్మ విభూషణ్ ఆర్ ఎ మసీల్ కర్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దీపక్ శైలేష్ కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలక్ క్షిత్ చేతుల మీదుగా సాయి సుస్మితకు పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ను అందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ జియో యూనివర్సిటీలో ఎంబీఏ సర్టిఫికెట్ అందుకున్న సాయి సుస్మితను పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు అభినందించిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ గోపాల్ లగడపాటి ప్రభాకర్ రావు చింతోజు నాగేశ్వరరావు వనమా విశ్వేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు వీరారెడ్డి కట్ల సురేష్ రంగా సత్యనారాయణ ఏపూరి రాజారావు మిట్టపల్లి రమణ ఏదు నూతల బుచ్చి రామారావు పులి కృష్ణార్జునరావ్ పలువురు ప్రముఖులు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు అభినందించారు

## శ్రీ రాగా లో ఘనంగా ఫుడ్ ఫెస్ట్:-



కొత్తగూడెం టౌన్ మార్చి 28( తెలంగాణ పత్రిక):స్థానిక కొత్తగూడెం , మునిసిపాలిటీ, మెదరబస్తి లోని శ్రీ రాగా ప్లే హై స్కూల్ లో శుక్రవారం ఫుడ్ ఫెస్ట్ ను ఘనం గా నిర్వహించారు. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను నేర్పిస్తూ మన భారత దేశ ఆహార సంస్కృతి కి మూలమైన ఆహార సాంప్రదాయాల పట్ల అవగాహనను కల్పిస్తూ శ్రీ రాగా లో ఫుడ్ ఫెస్ట్ ను ఈ రోజు ఘనంగా నిర్వహించారు. పిల్లలు వారి పేరెంట్స్ సహాయం తో ఇంటి వద్దనే వారి ఫుడ్ ఐటమ్స్ ను ప్రిపేర్ చేసుకొని వచ్చారు. ఈ ఫుడ్ లో స్పైసి గాని,ఆయిల్ గాని నాన్ వెజ్ గాని పొయ్యిమీద ఉడికించిన ఫుడ్ ఐటమ్స్ గాని వుండకూడదు. ఈ విధంగా తెచ్చిన ఐటమ్స్ అన్నింటినీ స్టాల్స్ లా ఏర్పాటు చేసి ప్రతి ఫుడ్ ఐటమ్ కు కొంత ధర నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్ట్ ను విజిట్ చేయాలని పేరెంట్స్ ను ఆహ్వానించారు. పేరెంట్స్ అందరూ ఈ ఫుడ్ ఫెస్ట్ ను విజిట్ చేసి ఈ ఫుడ్ ఐటమ్ ను కొనుక్కుని ప్రతి ఒక్కరి ఫుడ్ ఐటమ్ ను రుచి చూశారు. ఈ ఫుడ్ ఫెస్ట్ ను సందర్శించిన ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోయారు.. భారత దేశం యొక్క విభిన్న శాస్త్రుతుల్ని శ్రీ రాగా లో పిల్లలందరికీ అవగాహన కల్పిస్తున్నారు అందుకు మేనేజ్మెంట్ ను పలువురు కొనియాడుతున్నారు. ఈ ఫుడ్ ఫెస్ట్ లో ఏర్పాటుచేసిన సేల్స్ కోయింటర్ ద్వారా కలెక్ట్ అయిన అమౌంట్ మొత్తాన్ని.. శ్రీ రాగా చిన్నారుల చేతుల మీదుగా అనాధ సరణాలయానికి డొనేట్ చేయుటకు నిశ్చయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం మల్లారపు.వర ప్రసాద్ , డైరెక్టర్ కవితలు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

## ఢిల్లీ హైకోర్టు న్యాయవాది ఇంట్లో కట్టెలపై కేసు నమోదు చేసి సిబిఐ ఎంక్వయిరీ వేయాలి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 28): ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంటిలో సగం కాలిపోయిన నోట్ల కట్టలు పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విచారణ జరపాలని మాల మహానాడు ఖమ్మం జిల్లా డిమాండ్ చేసింది అనంతరం ఖమ్మం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు వెబ్సైట్ ద్వారా ఉంచిన వివరాలు ఆధారంగా ఢిల్లీ హైకోర్టు అంతర్గత విచారణ నివేదిక ఢిల్లీ పోలీస్ కమిషనర్ కి నివేదిక ద్వారా అందజేశారు అక్రమ నగదు యశ్వంత్ వర్మ ఇంటిలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి ఈ న్యాయమూర్తిని బదిలీతో సరిపెట్టడం న్యాయానికి న్యాయం జరగదు అన్నారు ఈ న్యాయమూర్తి ఇంట్లోకి ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి కొన్ని సంఘటనల్లో చిన్న చిన్న వాటికి దళిత జడ్జీలకు శిక్షలు విధించారు ఏ ప్రయోజనం కోసం యశ్వంత్ వర్మ డబ్బులు తీసుకున్నారు ఎవరిచ్చారు ఇంత డబ్బు ఈ నగదు లావాదేవీలలో ఎన్ని తీర్పులు ప్రభావితం అయ్యాయి ఎంతమంది దోషులు నిర్దోషులుగా బయటపడ్డారు ఎంతమంది నిర్దోషులు అన్యాయంగా జైలుకు వెళ్లారు నెగ్గు తేల్చే దర్యాప్తు సంస్థలైన ఈ డి సి బి ఐ రంగంలోకి దిగి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు కరాటే వేణు పాల్గొన్నారు

## క్రీడాకారుల కోసం త్వరలో అన్ని హంగులతో క్రీడా ప్రాంగణాలు.. సి ఈ బిచ్చన్న



పినపాక,, మార్చి 28(తెలంగాణ పత్రిక) టీజీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గత మూడు రోజులుగా కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ చెల్పూర్ నందు నిర్వహించగా పోటీలో పాల్గొన్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు సభ్యులు పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి టీం ఈవెంట్ నందు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులు గౌరవ బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న గారిని మర్యాదపూర్వకంగా కలవగా, సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సి ఈ బిచ్చన్న మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమమే సంస్థకు ముఖ్యమని, సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వామి కావాలని, ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలని, సంస్థను ఉత్పత్తిలో అగ్రభాగాన నిలపాలని తెలిపారు. క్రీడాకారుల కోసం త్వరలోనే అన్ని హంగులతో క్రీడా ప్రాంగణాలు నిర్మించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అడ్మిన్ పి పార్వతి , డి ఈ మురళి కృష్ణ , స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నరసింహారావు, జట్టు మేనేజర్ జి వెంకట్, కెప్టెన్ బి సత్యనారాయణ, సభ్యులు డి సతీష్ రెడ్డి, బి శ్రీనివాసులు, వై శ్రీనివాస్, కే శ్రీకాంత్, డి సురేష్, బి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

### - ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో వక్తలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 28): ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్ధిదారులకు రూ. 9,33,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్దిదారులకు రూ. 5,91,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ , మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య - ఎంఈఓ నాగయ్య

పినపాక, మార్చి 28(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య అందుతుందని ఎంఈఓ, ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ నాగయ్య అన్నారు. శుక్రవారం ఉదయం బడి ఈడు గల పిల్లల ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఉన్నత. విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కలిగించినట్లు తెలిపారు.

# యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు:: ఎస్సై మహిపాల్ రెడ్డి



గజ్వేల్ రూరల్, మార్చి 28,(తెలంగాణ పత్రిక): తాత్కాలిక ఆనందం కోసం యువత జీవితాలను నాశనం చేస్కోవద్దని బేగంపేట్ ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంటూరు గ్రామంలో కిరాణా షాపులలో టీకొట్లలో తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత




గుండాల, తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో ఏలూరి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , ఆలేరు, భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ , జై భీమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ సంధ్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని పార్లమెంట్ సాక్షిగా భాజపా రాజ్యాంగాన్ని అనగదొక్కెందుకు కుట్ర పన్నుతోందని అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, రావుల హరితాదేవి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, జనగాం ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలి:మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువులో చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు నీటి సదుపాయం నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని శుక్రవారం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు తో కలిసి పనులను పరిశీలించారు. కూలీలకు నీటి సదుపాయంతో పాటు నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఏపీవో రజినీతో ఫోన్లో మాట్లాడారు. ఉపాధి కూలీలు నీటి సౌకర్యం లేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని దీంతో గుండ్ల చెరువు వద్ద పనులు చేస్తున్న స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. శనివారం నుంచి నీటి సౌకర్యం నీడ సౌకర్యం కల్పిస్తామని అధికారులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం

కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఇస్రోజివాడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి తరఫున శుక్రవారంపశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో గల పశువులకి వైద్యులు రవికిరణ్ , అనిల్ రెడ్డి మరియు గోపాలమిత్రాలు కలిసి చికిత్సా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు వారి యొక్క పశువులకు చికిత్స జరిపించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ధర్మగొని లక్ష్మీరాజాగౌడ్ , వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ రావు, వలిప్శెట్టి లక్ష్మీరాజామ్, దోమకొండ శ్రీనివాస్, మక్బుల్, రాజలింగం, గ్రేడ్ 3 సెక్రటరీ దర్శింగ్ , మార్కెట్ కమిటీ సిబ్బంది పశు వైద్యాధికారులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పండగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకో వాలి:దోమకొండ ఎస్సై స్రవంతి







కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని అన్ని మతాల ప్రజలు రంజాన్ ఉగాది పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో స్థానిక ఎస్సై డి స్రవంతి సూచించారు. పేద వర్గాలకు చెందిన ప్రతినిధుల గ్రామ పెద్దలు సమక్షంలో శాంతి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై స్రవంతి మాట్లాడుతూ హిందూ ముస్లిం తేడా లేకుండా అందరూ మిత్రులుగా కలిసిపోయి ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపు కోవాలనిఆమె సూచించారు. ఉగాది పండుగ సందర్భంగా ఎడ్లబండ్ల ప్రదక్షణలో ఘర్షణలు చోటుచేసుకుండా సీరియల్ వారిగా బండ్లు కట్టుకొని వెళ్లేటప్పుడు జాగ్రత్తగా చూసుకొని బండ్లను తిప్పాలని ఆలయాల వద్ద ప్రదక్షిణ చేసేటప్పుడు మలుపుల వద్ద జాగ్రత్తగా చూసుకోవాలని చిన్న పిల్లలను బండ్లపై ఎక్కించుకోవద్దని ఆమె సూచించారు. శాంతి కమిటీ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం చూపని అధికారులు

## త్రాగునీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేస్తున్న గ్రామస్థులు

కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో త్రాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో నీరు కావాలంటే గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బోరు వద్ద నుండి నీళ్లు తెచ్చుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన గ్రామపంచాయతీలో నిధులు లేవని ఎక్కడినుండి నిధులు తేవాలని విద్దురణగా సమాధానం ఇస్తున్నారన్నారు. గ్రామంలో నీటి సమస్య మరియు నీటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన ఆమె చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామ సమస్యలు పట్టని విధంగా భూంపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వ్యవహరిస్తుందని వారు వాపోతున్నారు భూంపల్లి గ్రామంలో నీటి సమస్య లేకుండా ఒక పైప్ లైన్ దవ్వించి నీటి సమస్య పరిష్కరించాలని వివరించగా ఆమె సమాధానం చెప్పకుండా గ్రామ పంచాయతీలో నిధులు లేవని మాత్రమే చెప్పడం గమనార్హం భూంపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి సాధించి ఏడో వార్డులో నీటి పైపు దవ్వించి ప్రజల దాహం తీర్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన కొందరు పంచాయతీ కార్యదర్శులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు పంచాయతీ కార్యదర్శులు ప్రతి నీటి వసతులపై అవగాహన ఉండాలని కలెక్టర్ వివరించినా కానీ కొందరు పంచాయతీ కార్యదర్శి లో తీరు మారడం లేదు తాగునీటి సమస్యలు రాకుండా చూడవలసిన బాధ్యత




పంచాయతీ కార్యదర్శిలపై ఉందని కలెక్టర్ గ్రామాలలో ఉన్న ట్యాంకర్ అందుబాటులోకి తీసుకురావాలని ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించాలని సూచించిన భూంపల్లి పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ చెప్పిన వాటికి వ్యతిరేకంగా ఉంది భూంపల్లి గ్రామంలో ఉన్న ఊరడి చిన్న పెంటయ్య బోరు వద్ద నుండి తాగడానికి మంచినీరు బైకులపై ట్రాక్టర్ల పై తీసుకురావడం జరుగుతుంది ఏడో వార్డులో నీటి సమస్య ఉందని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన కానీ మీరు ఫస్ట్ మీ గ్రామం నుండి డబ్బులు పెట్టుకోండి బిల్లు రాగానే నేను ఇప్పిస్తానని చెప్పడం గమనార్హం ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇలా మాట్లాడడం పై గ్రామస్తులు చర్చించుకుంటున్నారు గ్రామంలో నీటి సమస్య పరిష్కరించడంలో విఫల్లమైతున్న భూంపల్లి పంచాయతీ కార్యదర్శి పై తగ్గిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రగతి పథంలో హుస్నాబాద్

## -అక్కన్నపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ నిర్మాణానికి రూ. 1.5 కోట్లు మంజూరు- హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ప్రజలు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 28, (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నియోజక వర్గంలోని అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 1.5 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో అక్కన్నపేట నూతన మండల పరిషత్ కార్యాలయం మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి హుస్నాబాద్ కు రావడం, తాజాగా అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి నూతన భవణం నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

PR&RD Department – PRED – Construction of MPDO Office Building, Akkannapet Mandal, Siddipet District – Administrative Sanction for an amount of Rs.150.00 Lakhs – Accorded – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (BUILDINGS) DEPARTMENT

G.O.Rt.No.219 Dated:28.03.2025.
Read the following:

1. From Engineer-in Chief, Panchayat Raj, Hyderabad Lr.No.AEE2/DEE/ZPP /MPP/ Proposals/Mulugu, Dt.23.08.2024.
2. G.O.Rt.No.794, PR&RD (Buildings) Department, Dt.13.12.2024.
3. Lr.No.789/HSBCO/T&BW/2024, Dt.23.12.2024 of Hon'ble Minister for Transport, BC Welfare, Government of Telangana received through Hon'ble Minister, PR&RD vide Endt. No.3692, Dt.10.01.2025.

*****

ORDER:

In continuation of orders issued the reference 2nd read above, Government after careful examination of the proposal, here by accord administrative sanction for "Construction of MPDO Office Building, Akkannapet Mandal, Siddipet District" for an amount of Rs.150.00 Lakhs under "HOA 4515-00-001-25-03-500-503", as requested by Engineer-in-Chief, Panchayat Raj in the reference 1st read above.

2. The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad shall take necessary action in the matter.

3. This order issues with the concurrence of Finance Department vide their U.O.No. 2708321/440/A1/EBS.VIII/2024, dated 28.11.2024.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

LOKESH KUMAR D.S
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad
The Director of Treasuries & Accounts, Hyderabad
The Director of Works and Accounts, Hyderabad.
Copy to:
The Accountant General, Telangana., Hyderabad.PTO
The Pay and Accounts Officer, Hyderabad.
Finance (EBS-VIII) Department.
The PS to Hon'ble Minister (PR,RD,RWS&WCW).
The PS to the Secy. to Govt., PR&RD Dept.
SC / SF.

//FORWARDED BY ORDER //

# అంగరంగ వైభవంగా బద్ది పోచమ్మ జాతర

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి- తల్లికి బోనం సమర్పించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



నల్లబెల్లి మార్చి 28 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం బోల్లోని పల్లి గ్రామంలో వేయి కండ్ల పోచమ్మకు వేల వేల దండాలు.. వైభవంగా బద్ది పోచమ్మ జాతర : శివ సత్తుల పూనకాలు, కల్లు కావళ్లు, నెత్తిన బోనాలతో మహిళలు తరలివచ్చారు. బద్ది పోచమ్మ అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేయి కండ్ల పోచమ్మకు వేల వేల దండాలు.. వైభవంగా బద్ది పోచమ్మ జాతర లో శివ సత్తుల పూనకాలు, కల్లు కావళ్లు, నెత్తిన బోనాలతో మహిళలు తరలివచ్చారు. బద్ది పోచమ్మ అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బోలోనిపల్లె గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి బద్ది పోచమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. అమ్మవారికి మొక్కులు సమర్పించుకునేందుకు అన్ని జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారు. అంతేగాక ప్రభ బండ్లు, పలారం బండ్లతో డప్పు సప్పుల మధ్య గొర్రె పొట్టేళ్లను అమ్మవారికి సమర్పించేందుకు తీసుకువస్తూ ఊరేగింపుగా శివ సత్తుల నృత్యాల మధ్య బద్ది పోచమ్మ జాతర అత్యంత కోలాహలంగా జరుగుతుంది.కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా పేరుందిన బద్ది పోచమ్మ తల్లికి భక్తులు ప్రతి ఏటా అమ్మవారికి వేయికళ్ల బోనాలను సమర్పించడం ఇక్కడ ఆనవాయితీ. అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అమ్మవారికి బోనం సమర్పించారు. జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ సాయిరమణ, ఎస్ఐ గోవర్ధన్ నేతృత్వంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు



# ఉగాది పచ్చడి లోని ఆంతర్యం:లెక్చరర్ ఉమాశేషారావు



కామారెడ్డి ,మార్చి 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఉగాది రోజు ముఖ్యమైన వం టకం ఉగాది పచ్చడి సమ్మేళం గా చేసి ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభూతులను అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది పచ్చడి ఒక్కొక్కపదార్థం ఒక్కో భావానికి అనుభవానికి ప్రాతిక. బెల్లం తీపి ఆనందానికి ప్రాతిక ,ఉప్పుజీవితంలోఉత్సా హం రుచికి సంకేతంవేపపువ్వు చేదు బాధ కలిగించే అనుభవా లు చింతపండు పులుపునేర్పు గా వ్యవహరించవలసిన పరిస్థి తులు మామిడి మొక్కలు వగ రు, కొత్త సవాళ్లు కారంసహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితు లు వీటి సమ్మేళనమే ఉగాది పచ్చడి. జీవితంలో ఎప్పుడు సుఖాలే ఉండవని ఉగాది ప చ్చడిలోని షడ్రుషులు కోపము ద్వేషము సంతోషము దుఃఖం లాంటి భావోద్వేగాలకు సాంకే తియాలుగాభావిస్తారు. సంతోషం తో పాటు మనిషి కష్టాలు కూడా ఉంటాయని చెప్తుంది. ఉగాది పచ్చడి దేనికి పొంగి పోక పొంగిపోక ప్రతిదీ సమ దృష్టితో చూడాలని తెలియ జేసేదే ప్రకృతిలో కూడా కొత్త మార్పులు ఉగాది రోజు నుంచే మనకు కనబడతాయి ఉగాది రోజుపంచాంగశ్రవణంలోవాతా వరణం జాతకం రాశులవారిగా ఫలితాలు ఉంటాయి.

# బాల్య దశ నుండి విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి

## విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్య




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 28: తెలంగాణ పత్రిక సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు గణితం విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య విద్యార్థులకు విద్య బోధన చేశారు. విద్యార్థులకు బాల్య నుండి జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ అలవాటు చేసి విద్యార్థులు ఆచరించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు చిన్న కుటుంబాలతో సమయం లేకుండా గడుపుతున్నారని అవిద్యార్థులకున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు జీవన నైపుణ్యాలు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలి. శుక్రవారం పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో తెలుగు గణితం విషయాల్లో విద్యార్థులు చాలా మెరుగుగా ఉన్నారు. వీటికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను డి అంజయ్య అభినందించారు. సమయం లభించినప్పుడల్లా విద్యార్థులతో కొంత సమయం కేటాయించి వారి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులతో గడిపిన సమయం చాలా ఆనందంగా, సంతోషంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సుజాత, ప్రసన్న, సిఆర్పి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్లో కలుషిత నీరు సరఫరా



కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని సరఫరా అవుతుంది అని స్థానికులు తెలిపారు. కలుషిత నీరు నల్లాల ద్వారా సరఫరా కావడంతో ఆ నీరు త్రాగడానికి వీలు లేకుండా ఉన్నందున తాము త్రాగే నీరు వినియోగించుకోలేక పోతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీరు త్రాగడం వలన అనారోగ్యంతో రోగాల పాలో అవుతున్నామని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో కూడా మురికి నీరు రెండు రోజులుగా నీటి కుళాయిలలో వస్తుండడంతో ప్రజలు వృధాగా వదిలేస్తున్నారని ఇప్పటికైనా మరమ్మతులు చేసి సరైన తగునీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

# పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుబ్బాక : దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్, రాజక్కపేట, ఎల్లపూర్ గ్రామాలతో పాటు అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, చౌదర్ పల్లి గ్రామాల్లో ఎమ్మార్వో నల్లా వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ శర్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహా రెడ్డి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మాజీ ప్రజా ప్రతినిధులు, వివోఏలు, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యు ఏస్ అధికారులతో సమీక్ష సమావేశం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల మార్చి 28 (తెలంగాణ పత్రిక) పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యు ఏస్ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మంజూరైన రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రాబోయే వేసవి దృశ్య మంచినీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

## మురళీ నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి: కాంగ్రెస్ నేత యాలాద్రి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 28 : మానుకోట ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ కు మంత్రి పదవి ఇచ్చి హోం శాఖ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జిలకర యాలాద్రి ఆ పార్టీ అధిష్టానంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఆయన ఇక్కడ శుక్రవారం మాట్లాడుతూ.. ఎస్టీ నియోజకవర్గంలో 52 వేల మెజార్టీతో గెలుపొందిన వైద్య విద్య మేధావి,నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా మన్ననలు పొందుతున్న మురళి నాయక్ హోం మంత్రిగా అన్ని విధాలుగా అర్హులన్నారు.ఈ మేరకు సోనియా,రాహుల్,ప్రియాంక,మల్లికార్జున కార్గే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు దృష్టి సారించాలన్నారు.

## మంటల్లో కాలిన పైపులు

### 10,000 రూపాయలు నష్టపోయానని సంగేపు రవి రైతు ఆవేదన



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా :– గూడూరు మండలం, గాజులగట్టు గ్రామ శివారు పాటిమిడిగూడెం లో, ఓ రైతు పంట చేనులో చెలరేగిన మంటలు వివరాల్లోకి వెళితే, సంగెపు రవి, తండ్రి మల్లయ్య (34), తనకున్న రెండు ఎకరాలలో ఎకరం మొక్కజొన్న, ఎకరం వరిచేను సాగు చేశాడు. పంటకు నీరు అందించడం కోసం పైపు లైన్ వేసి, పంట సాగు చేస్తున్నా రైతు. ఎప్పటిలాగానే శుక్రవారం రోజు ఉదయం చేను దెగ్గరకు సంగెపు రవి అనే రైతు వెళ్లి చూడగా, పైపు లైన్ పూర్తిగా కాలి పోవడంతో చూసి, పైపుతో సహా 10000 రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టు ఆవేదన వ్యక్తం చేశాడు. తన చేనులోని ఎండిన మొక్కజొన్న సొప్పు కు నిప్పు అంటుంచి ఉంటారని, తన చుట్టు పక్కల రైతుల చేనులు బాగానే ఉన్నాయని, తన చేను మాత్రమే కలిపోవడం ఎలా జరిగిందని అగ్రహం వ్యక్తం చేశాడు. ఎవరైనా కావాలని చేసారా, లేక ప్రమాదవషత్తు జరిగిందా అనే కోనం పై, స్థానిక పోలీస్ స్టేషన్ లో పిటిషన్ దాఖలు చేస్తామని సంగేపు రవి అనే రైతు తెలిపాడు.

## మూడు రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాం

### - విద్యుత్ ఏఈ రాజేంద్రప్రసాద్

కుకునూరుపల్లి, మార్చి 28,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం కేంద్రంలో "లోఓల్టేజీ" సమస్యపై తెలంగాణ పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించి విద్యుత్ శాఖ అధికారులు దిద్దిబాటు చర్యలకు దిగారు. కుకునూరుపల్లి మండలం విద్యుత్ శాఖ ఏఈ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండుతున్న ఎండలు, పెరుగుతున్న జనాభా దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు, మూడు రోజుల్లోగా నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి "లోఓల్టేజీ "సమస్యకు పరిష్కారం చూపి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందుబాటులోకి తెస్తామన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి, మార్చి28(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో వెంకటేశ్వర గుడి మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ గుడి వరకు 10 లక్షల నిధులతో మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి (అమర్ ), ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వడ్డే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, నాయకులు చెలివెరీ రాంరెడ్డి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేషం, స్వామి, డైరెక్టర్ కృష్ణ, సొసైటీ చేర్మెన్ నరేష్, మాల సంఘము పెద్దమనిషి రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

# ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న 'ఇఫ్తార్'

**- సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం- రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు- కొత్తగూడెం క్లబ్బులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత- ఉల్లాసంగా ఇఫ్తార్ విందు..పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్**



కొత్తగూడెం టౌన్ మార్చి 28( తెలంగాణ పత్రిక):మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా



చేర్యాల, మార్చి 28, (తెలంగాణ ప్రతిక):చేర్యాల పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ ఎదుట శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల డివిజన్ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి తాదూరి భరత్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని శుభోదయ స్కూల్ ఎలాంటి పర్మిషన్ లేకుండా శ్రీచైతన్య స్కూల్ అని అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులకి అడ్వాన్స్ టెన్త్ పరీక్షలు జరుపుతున్నారని అన్నారు. అదేవిధంగా ముందస్తు పుస్తకాలని ఇప్పుడే కొనుగోలు చేయాలని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకి గురి చేస్తున్నారని అన్నారు. ఈ శ్రీచైతన్య స్కూల్ పై అనేక సార్లు విద్యాశాఖ అధికారులుమీకు కంప్లైంట్ ఇచ్చిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చేర్యాల పట్టణంలోని శుభోదయ స్కూల్లో అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా శ్రీచైతన్య పేరుతో అడ్మిషన్లు చేస్తూ నాన్ క్వాలిఫైడ్ వారితో అడ్వాన్స్ టెన్త్ క్లాసెస్ చెప్తున్న శ్రీచైతన్య పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి లేని పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు రాకేష్, సంజు, శివ, రాజు, చరణ్ పాల్గొన్నారు.

# దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి

**- బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచిన- బిషప్ డాక్టర్ జి జాన్ కాంతారావు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం :పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి అంటూ బిషప్ డాక్టర్ జి జాన్ కాంతారావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన వారు ఎంతటి వారైనా సరే చట్టపరంగా దోషిని కఠినంగా శిక్షించాలి అంటూ పేర్కొన్నారు అంతేకాకుండా ప్రవీణ్ కుటుంబ సభ్యులకు సంతాపన తెలియజేశారు ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ జాన్ కాంతారావు తో పాటు రెవ. జి ఫాల్ సంజీవరావు, రెవ. యేసు రక్తం, , రెవ .ఆదినారాయణ, మరియు బి రవి, సిహెచ్ సత్తయ్య కే. పుల్లారావు బి. రాంబాబు పి . వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో బీసీలకు

# 42% మంత్రి పదవులను కేటాయించాలి

**- త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,28 (తెలంగాణ పత్రిక): విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కూడా 42 శాతం వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు గానే..మంత్రివర్గ విస్తరణలో సైతం బీసీల జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీలు 56 శాతం ఉంటే..బీసీలకు గత మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించి, 5 శాతం ఉన్న రెడ్లకు మాత్రం నలుగురికి అవకాశం కల్పించారన్నారు.

ప్రస్తుతం చేపట్టబోయే నాలుగు మంత్రివర్గ విస్తరణలో మళ్లీ రెడ్లకు రెండు, బీసీలకు కేవలం ఒక్కటి మాత్రమే కేటాయిస్తామని లీకులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు.

త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ముగ్గురికి అవకాశం కల్పించి బీసీల పైన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఇటీవల నూతనంగా వచ్చిన గిర్దావరును

# మర్యాదపూర్వకము కలిసిన రేషన్ డీలర్లు

### మండల అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,28(తెలంగాణ పత్రిక):ఇటీవల నూతనంగా వచ్చిన గిర్దావరు శివరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పం గుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన మండల రేషన్ డీలర్ల సంఘం. అనంతరం తాసిల్దార్ జాలి సునీత మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్లు అందరూ కూడా సకాలంలో షాపులు తీసి ప్రభుత్వం చేపట్టే అటువంటి సన్నబియ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంతేకాకుండా ఎట్టి పరిస్థితిలో మీ దగ్గర ఉన్నటువంటి దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయకూడదని సూచించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఎస్ నుండి బియ్యం తూకం లేకుండా బియ్యం వేస్తున్నారని అంతేకాకుండా చినిగిన బస్తాలను వేస్తూ సన్నబియ్యం తూకంలో తక్కువ రావడం వల్ల రేషన్ షాపు డీలర్లు చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని కావున ఇట్టి విషయాన్ని జెసి గారి వద్దకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలకిషన్, జిల్లా కోశాధికారి గడ్డం రాజేందర్, గంగాధరి లావణ్య రాజు,పెల్లి సునీత రామ్ రెడ్డి, బొచ్చు లక్ష్మి ప్రభాకర్, రక్తాన్ని ఝాన్సీ గోపాల్ రావు,గంగరవెని రవీందర్, మంద నరేష్, యారా ఆనంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం..

### కాంగ్రెస్ మహిళా మండల ప్రెసిడెంట్ కవిత



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 28: పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజలకు ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ నిర్ణయం పేదలకు వరం వంటిదని కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల మహిళాధ్యక్షురాలు ఒర్రె కవిత హర్షం వ్యక్తం చేశారు.ఆమె ఇక్కడ మీడియాతో శుక్రవారం మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో తెల్ల రేషన్ కార్డు పేదలందరూ సన్న బియ్యం వంట తినాలనే కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరూ గృహ కరెంటు,గ్యాస్, రుణమాఫీ, ఇందిరమ్మఇండ్లు,మహిళలు బస్సు ప్రయాణం తదితర పథకాలతో డబ్బులు ఆదా పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.కొత్తగా సన్న బియ్యం ద్వారా బియ్యాన్ని కొన్ని ఖర్చు తప్పుతుందన్నారు.యువ వికాసంలో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు ఉపాధి అవకాశాలు పొందనున్నారన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సూర్య



మంగపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక) ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ సూర్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ పిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమం లో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## భవిష్యత్తు కార్యచరణకు సమాలోచన లు చేయండి



నర్సంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక): హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశం పాల్గొన్నా బిఆర్ టి యు రాష్ట్ర గైడ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి , మాజీ మంత్రి, తెలంగాణ భవన్ ఇంచార్జీ రావుల చంద్రశేఖరరెడ్డి గార్లతో అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.లలిత పాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు సమాలోచనలు చేయడం జరిగింది.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై ఇ.రాజ్ కుమార్ ...

పినపాక, మార్చి 28..(తెలంగాణ పత్రిక)పినపాక:మండల కేంద్రమైన పినపాక గోపాలరావుపేట గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు.మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనాన్ని వాహన పత్రాలను, అనుమానిత వాహనదారులను క్షుణ్ణంగా పరిశీలించారు.అంతేకాకుండా చలి తీవ్రత పెరగడం వల్ల వాహనదారులు దూరప్రాంతాలకు ప్రయాణించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జక్కంపూడికి భారీ విగ్రహం ఏర్పాటు

## హాజరుకానున్న మంత్రి, ఎమ్మెల్యేలు-

## తుమ్మల ప్రధాన అనుచరుడుగా జిల్లాలో ప్రత్యేక స్థానం



తెలంగాణ పత్రిక ఖమ్మం/ తల్లాడ మార్చి 28 ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో రాజకీయ ఓనమాలు తెలిసిన వారికి వారెవరో కాదు జక్కంపూడి కృష్ణమూర్తి పేరు తెలియదనడంలో ఎటువంటి సందేహం లేదు ఆ పేరే ఉమ్మడి జిల్లాలో ఒక బ్రాండ్ లా మారుమోగింది. 40ఏళ్ల ఘన చరిత్ర కలిగిన రాజకీయ నేపథ్యం ఉన్న ఆయన జిల్లాలో తనదైన శైలిలో రాజకీయ పాత్ర పోషించారు. రాష్ట్ర సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రదాన అనుచరుడుగా ఉంటూ జిల్లాలో అభివృద్ధి పనులను తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపించారు. 1976 సంవత్సరంలో జక్కంపూడి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి జిల్లా నాయకులు చేకూరి కాశయ్య ఆధ్వర్యంలో జనతా పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేశారు. రాజకీయంగా తొలి అడుగులను ప్రారంభించారు.

1978లో సర్పంచిగా.. తల్లాడ మండలంలోని రామచంద్రపురం, బిల్లుపాడు, వెంకటగిరి గ్రామాలను కలుపుకొని గ్రామ సర్పంచిగా ఆయన విజయం సాధించారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత వెనుతిరిగి చూడకుండా గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారు.

1983లో తెదేపాలో చేరిక.. 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ ఎన్టీ రామారావు తెదేపాను స్థాపించి రాజకీయాల్లో పెను మార్పు తీసుకొచ్చారు. జక్కంపూడి ఆనాడు తుమ్మల నాగేశ్వరావుతో పాటు తెదేపా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అత్యంత సన్నిహిత్యం కలిగి ఉన్నాడు. ఆయన చేరికతో తల్లాడ మండలంలో భారీగా తెదేపాలో వలసలు ఊపందుకున్నాయి. 1996లో తల్లాడ సొసైటీ చైర్మన్ గా.. తల్లాడ సొసైటీ చైర్మన్ గా జక్కంపూడి కృష్ణమూర్తి 1996లో విజయం సాధించారు. అప్పుడు తల్లాడ, కల్లూరు మండలాలను కలుపుకొనిపోయే విధంగా సాగర్ కాలవలను తీసుకొచ్చి ఈ ప్రాంత పంటల సాగు చేసుకునే విధంగా ఆయన కృషి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా, మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా విధులు నిర్వహించి పార్టీలో కీలక భూమిక పోషించారు. 2014లో టిఆర్ఎస్ చేరిక.. ఆనాడు సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనతి కాలంలోనే తుమ్మలకు మంత్రి పదవి రావడంతో ఆయన అండతో తల్లాడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. తల్లాడ మండలంలోని చుట్టుపక్కల రహదారులన్నీ, లింక్ రోడ్లన్నీ తీసుకురావటంలో జక్కంపూడి కీలకపాత్ర పోషించారు. ఆనాడు బురదలో మంత్రి తుమ్మలను తీసుకొచ్చి రోడ్లు పోసే విధంగా కృషి చేయటంతో ఇప్పటికీ కూడా తుమ్మల ఆయన చోరవతోనే అభివృద్ధి చేశానని అనేక బహిరంగ సభల్లో చెబుతుంటాడు. జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన జక్కంపూడి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఎంపీ రఘురాం రెడ్డి, పలువురు సినీ ప్రముఖులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. గత పది రోజుల నుండి ఈ కార్యక్రమాలు విజయవంతంలో ఆయన కుమారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.లి

తండ్రికి తగ్గ తనయుడిగా కిషోర్.. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రముఖ కాంట్రాక్టర్, ఆయన కుమారుడు జక్కంపూడి కిషోర్ రాజకీయాల్లో కీలక పాత్ర భూమిక పోషిస్తున్నారు. తండ్రి లేని లోటును ఆయన తీరుస్తూ గ్రామ ప్రజలకు తల్లాడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. రాజకీయంగా నిత్యం ప్రజలతో మామేకమవుతున్నారు. తండ్రి విగ్రహ ప్రారంభం ఏర్పాట్లు తనమునకలై విజయవంతంలో కీలక పాత్ర పోషిస్తున్నారు

## పేరుకే పశువుల దవఖాన !

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డ !

### పత్తాలేని ఏడి



కామారెడ్డి, మార్చ్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా పాత తాలూకా అయిన దోమకొండ మండల కేంద్రంలో పశువుల దావఖాన డాక్టర్లు లేక పర్యవేక్షణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్న దావఖాన , ఈ దవఖాణలో డాక్టర్లు ఉన్నారా ? లేరా ? వస్తారా రారా ? ఉంటే ఎప్పుడు వస్తారు?పశువులకు సమస్యలు వస్తే ఎవరిని అడగాలి ? ఎవరిని సంప్రదించాలి అని తెలియక ఆందోళన చెందుతున్న గ్రామస్తులు. వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఏనాడు తన కార్యాలయానికి వచ్చిన దాఖలాలు లేవనీ స్థానికుల ఆరోపణ. హాస్పిటల్ లో డాక్టర్లు నిర్లక్ష్యంతో అలా పర్యవేక్షణ లోపం వల్ల డాక్టర్స్ రాకపోవడం వల్ల రాత్రి అయితే చాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ నెల నెల లక్షల రూపాయలు వేతనంగా పొందుతున్న వైనం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జరుగుతోంది. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గల పశువుల ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలు గా అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి రెండు మూడు సంవత్సరాలుగా నెలకు లక్షల రూపాయలు ప్రభుత్వ ప్రజల సొమ్ము వేతనంగా పొందుతూ ఏ ఒక్కనాడు ఆసుపత్రికి వచ్చి వెళ్లిన సందర్భాలు లేవనీ , ఒక్కరోజు కూడా పశువుల దావఖానకి రానటువంటి డాక్టర్లకి నెలవారి జీతాలు ఎలా వస్తున్నాయని, హాజరు రిజిస్టర్ లో రోజువారి సంతకం లేకుండా జీతాలు ఎలా పొందుతున్నారని గ్రామస్తులకి ప్రశ్నార్థకంగా మారింది. కార్యాలయానికి రాని అధికారి లక్షలాది రూపాయలు ప్రజల సొమ్మును తీసుకుంటూ దుర్వినియోగం చేసినట్లే అవుతుందని స్థానిక పశువుల యజమానులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డాక్టర్ లేక ఆసుపత్రిలో తాము పశువులను తీసుకొస్తే చూసేవారు లేక తాము వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని కిందిస్థాయి సిబ్బంది సైతం పశువుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల కు నిరోధ చర్యల్లో భాగంగా అన్ని జిల్లాలలో మండల కేంద్రాలలో వెటర్నరీ సిబ్బంది వైద్య బృందంతో పాటు సిబ్బంది గ్రామాలకు వెళ్లి గొర్రెల మంద వద్ద పశువుల సంత వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వ్యాధులు రాకుండా అవగాహన సదస్సులు చికిత్సలు చేస్తుంటే దోమకొండ ఆసుపత్రికి చెందిన ఏ డి ఆ సిబ్బంది ఏ ఒక్కనాడు ప్రత్యేక శిబిరం పెట్టిన సందర్భాలు లేవు. రైతులు విలేకరులతో మాట్లాడుతూ ఈ సార్లు ఏ ఒక్కనాడు వచ్చిన దాఖలా లేవని కాంపౌండర్ ఒకరు మాత్రమే అప్పుడప్పుడు వస్తూ వెళుతుంటాడని పెద్ద సార్ అయితే ఇంతవరకు తాము మొఖం కూడా చూడలేదని వివరించారు. ఏడి విధుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తక్షణమే విధుల్లోంచి తొలగించి వేరే ఒకరిని ఇక్కడికి బదిలీ చేసి పశువులను కాపాడేందుకు అధికారి నిర్మించాలని స్థానికులు రైతులు యువకులు కోరుతున్నారు. ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకున్న దాని గురించి పట్టించుకున్న నాధుడు లేదు కార్యాలయానికి ఎప్పుడూ తాళమే దర్శనమిస్తోంది ఉన్న కాంపౌండర్ తాను వేరే ఊరు నుంచి వస్తానని తాను దీప్తిసంపై ఇక్కడ డ్యూటీ నిర్వహిస్తున్నట్లు చెబుతున్నాడు ఇక్కడ ఉన్న ఏడి లక్షల జీతం తీసుకుంటూ హైదరాబాదులో విలాసవంతమైన జీవితం గడుపుతూ ఇక్కడికి రావడం లేదు ఎక్కడో ఉన్న ఒక కాంపౌండ్ ఈ కార్యాలయంలో కంపనాలుగా నియమించి డిప్యూటేషన్ పై వారం రెండు రోజులు వచ్చి వెళ్తున్నారు. దీంతో తాము పశువులను చూపెట్టుకోలేకపోతున్నామని తాము చెప్పుకుందామన్నా ఇక్కడ ఎవరికి చెప్పకాలోని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల కోసం కొత్త కొత్తగా వచ్చే పథకాలు రోగాల గురించి అవగాహన కల్పించిన బాధ్యతను పూర్తిగా మరచి రాజధానికి పరిమితమైన ఏడి పై తగిన చర్యలు తీసుకోవాలని కానీ యువకులు కోరుతున్నారు. దోమకొండ మండల కేంద్రంలోని కటికేవారు మేక మాంసాన్ని చనిపోయిన మేకలను కోసి విక్రయిస్తున్న ఏ ఒక్కనాడు ఆ ప్రాంతాన్ని సందర్శించిన సందర్భాలు లేవని స్థానిక వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి చనిపోయిన మేకల మాంసం విక్రయిస్తున్నారని చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకో క పోవడం పట్ల స్థానికులు అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మాంసం అమ్మవారు చనిపోయిన వాటిని అమ్మకుండా అధికారులు సర్టిఫికెట్ చేసిన మేకలనే కోసి విక్రయించాలని ఇట్లా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సొమ్ము లక్షలాదిగా జీతం గా పొందుతున్న ఏడి పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ను కోరుతున్నారు తక్షణమే వెటర్నరీ ఆసుపత్రి భవనానికి మనుమతులు చేపట్టి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి పశువులకు చికిత్సలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కొత్త సిబ్బందిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి...

### - సాదుల పవన్ కుమార్

నంగునూరు, మార్చి 28 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కేటగిరి -1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి, 80శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు. క్యాటగిరి -2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. కేటగిరి-3 కింద రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కేటగిరీలకు చెందిన అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే ఉద్యోగాలతోపాటు ఉపాధి కల్పనపై దృష్టి పెట్టిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేదలకు సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాల అమలుకు రేవంత్ సర్కార్ సన్నద్ధం అయిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఈ నెల నుంచి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రం యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని హామీలను అమలు చేస్తుందని వివరించారు.

## పచ్చటి అడవిలో డంపింగ్

# యార్డ్ ఏర్పాటు చేయడం దారుణం

### సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి-

### మండల వ్యాప్తంగా 52వ రోజు కొనసాగుతున్న నిరసనల

పటాన్ చెరు/ గుమ్మడిదల/మార్చి 28 (తెలంగాణ పత్రిక):గుమ్మడిదల మండలం లో పచ్చటి పొలాల వాతావరణంలో ప్రజల శ్రేయస్సును మరిచి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లవల్లి ప్యారా నగర్ వద్ద డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా రైతులు, మండల ప్రజల నిరసనలు శుక్రవారానికి 52వ రోజుకు చేరుకున్నాయి. పచ్చని అడవిలో చెత్త వేస్తే పంటలు దెబ్బతిని, భూగర్భజలాలు కలుషితం అవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ హాని జరుగుతుంది .పచ్చటి పొలాల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,సురభి నాగేందర్ గౌడ్, దోమడుగు బాల్ రెడ్డి, జగ్గారెడ్డి



బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ, గోపాల్, రమేష్, శంకర్ యాదవ్, బిక్షపతి రెడ్డి, అయుబ్, శ్రీనివాస్ రెడ్డి,దీక్షలో పాలక్ లక్ష్మారెడ్డి, ఆర్.రమణారెడ్డి ఆర్.రామ్ రెడ్డి, ఆర్.బాల్రెడ్డి,మద్దుల బలరాం రెడ్డి, కావలి అశోక్, కే.రాజిరెడ్డి, కావలి రమేష్, రాజశేఖర్ రెడ్డి, పుట్ట ఎల్లయ్య జేఏసీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులపై చిత్తశుద్ధి లేని అధికార, ప్రతిపక్ష పార్టీలు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్లస్వామి

గజ్వేల్ టౌన్, మార్చి 28,(తెలంగాణ పత్రిక): అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితులకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని ఆశించిన నిర్వాసితుల ఆశలు అడియాశలు అయ్యాయని దీనితో మల్లన్న సాగర్ నిర్వాసితులపై అధికార, ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల పెండింగ్ నష్ట పరిహారాలు, ప్యాకేజీలు, కాలనీలలో మౌలిక వసతుల కోసం బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలు, నిర్వాసితులు చాలా రోజుల నుండి కోరుతున్నా రన్నారు. అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితుల పక్షాన మాట్లాడడంలోగాని, వారిని ఆదుకోవడానికి నిధులు కేటాయించడంలోగాని అధికార పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలు సైతం విఫలమయ్యాయని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో నిర్వాసితులను ఆదుకుంటామని పేపర్ ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఎలాంటి కార్యాచరణ అమలు కావడం లేదని, ప్రతిపక్ష పార్టీలు సైతం ఆదుకోవాలని మీడియా ముందు వచ్చి మాట్లాడడం తప్ప అసెంబ్లీ సమావేశాలలో బిఏసిలో చర్చ జరిగినప్పుడు కానీ అసెంబ్లీ ప్రారంభం



సమావేశాలలో మాట్లాడడానికిగాని కృషి చేయకుండా నామమాత్రంగా కట్ మోషన్ ద్వార మాట్లాడుతున్నామని కాలయాపన చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీల మనగడ కోసం ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారని వారి వ్యవహార శైలిని నిర్వాసితులైన ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సహాయం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిర్వాసితులను అధికారంలో ఉన్న ప్రభుత్వం జోక్యం చేసుకొని నిర్వాసితుల పక్షాన నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా నిర్వాసితులు పోరాడి సాధించుకుంటామని హెచ్చరించారు.

# సామాజిక సేవలో ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివి

### - ప్రభుత్వ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత- వేసవి తాపానికి చలివేంద్రాలు ఉపయుక్తం - డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 28, (తెలంగాణ పత్రిక): సామాజిక సేవలో ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం గజ్వేల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, ఏఎంసి డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాంకాల శ్రీనివాస్ గుప్త, డాక్టర్ వహీద్ లతో కలిసి అంగడిపేట హనుమాన్ క్షేత్రం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో చలివేంద్రాలు, అమావాస్య అన్నదానం, అంబలి పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందనీయులని ప్రశంసించారు. సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని, ఇందుకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. సమాజంలో సేవా కార్యక్రమాల ద్వారా ఆర్యవైశ్యులకు గౌరవం, గుర్తింపు లభిస్తుండగా, సంపాదించడం కాకుండా పరోపకారం చేయడం వారికే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ఆర్యవైశ్యులు సామాజిక సేవలో కాకుండా రాజకీయాల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న ఆర్యవైశ్యులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పల



మెట్టయ్య గుప్త, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ గుప్త, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్త, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి సంతోష్ గుప్త, వేద పండితులు రాజశేఖర్ శర్మ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ నేతలు సమీర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ బాధ్యులు కొమురవెల్లి శంకరయ్య గుప్త, కైలాస ప్రభాకర్, గంగిశెట్టి గిరిధర్, నేతి శ్రీనివాస్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, గౌరీ శంకర్, గంగిశెట్టి వెంకటేశం గుప్త, ఉమేష్ గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, రాము, గంగాధర్, జగ్గయ్య గారి శ్రీహరి గుప్త, గంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల సమక్షంలో పదవీ విరమణ..

### - పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి--అదనపు ఎస్పీ శ్రీ. ఎస్. మహేందర్-కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం- .శాలువా పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా అదనపు ఎస్పీ.శ్రీ. ఎస్ మహేందర్...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28, (తెలంగాణ పత్రిక),,సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎసై. శ్రీహరి గారిని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీహరి గారి దంపతులకు జిల్లా అదనపు ఎస్పీ గారు పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1991వ సంవత్సరంలో శ్రీహరి గారు పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 34 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఏ.ఆర్ ఎస్సై శ్రీ. శ్రీహరి గారిని చివరగా జిల్లా అదనపు ఎస్పీ గారు మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ. శ్రీ. రంగా నాయక్ యస్బి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ.శైలందర్ మరియు ఏ. ఓ. శ్రీమతి మణి మరియు శ్రీ.వాళ్య నాయక్ మరియు కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అయ్యా ఈ భవంతు అక్రమ! సక్రమ!

# ప్రభుత్వ అధికారికి అసైన్మెంట్ పట్టా చేసిన ఘనులు?




**- చేసింది 200 గజాలు అయితే 300 గజాలు ఎట్లా అయ్యాను!- ప్రస్తుతం 500 గజాలలో బహుళ అంతస్తులు నిర్మాణాల - 58 59 జీవో ఉద్దేశం బహుళ భవంతులను నిర్మించవచ్చా! - ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ చేసిన గనులు ఎవరు? - కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి కబ్జా వెనుక ఫోర్త్ఎస్టేటా! - అయ్యా కలెక్టర్ గారు ప్రభుత్వ భూములను కాపాడండి!**




అశ్వరావుపేట మార్చ్ 28 . (తెలంగాణ పత్రిక): గత కొన్ని సంవత్సరాల క్రితం ఓ ప్రభుత్వ అధికారే ప్రభుత్వ అధికారికే అసైన్మెంట్ భూములను ఏకంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను కొనసాగించారు ప్రభుత్వ నిబంధన ప్రకారం అసైన్మెంట్ యాక్ట్ 1977 ప్రకారం ప్రభుత్వ భూములు అధికారులకు చెల్లుబాటు అయ్యే అవకాశం లేదని అప్పటి ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం వరకు ఆదేశాలు ఉన్నప్పటికీ యదేచిగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను కొనసాగించటం కోసమెరుపు అంతేకాకుండా అటు భూమిని కేవలం 200 గజాల భూమికి హద్దులు తప్పుడు నామకరణాలు చూపించి కొన్నాళ్లు రహస్యంగా దాచిపెట్టి మరల 300 గజాల భూమికి రిజిస్ట్రేషన్ జరిపించుకోవడం మండలాల్లోని సంచలనం రేపుతుంది ఇటువంటి వందలకొద్దీ గజాల భూముల రేట్లు కోట్లల్లో ఉన్నప్పటికీ వీటి ఎనక మాత్రం ఫోర్త్ ఎస్టేట్ పనిచేస్తుందని తేటతెల్లమవుతుంది ఇటువంటి అక్రమాలు జరగడానికి ప్రధాన కారణం కావటమే ! భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని 1165 సర్వేనెంబర్ పూర్తిగా ప్రభుత్వం భూమి ఇటువంటి భూమి అశ్వరావుపేట మరియు జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉండటంతో కొందరు ప్రభుత్వం ఉద్యోగులు 1984 సంవత్సరంలో అప్పటి సత్తుపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయం నందు గ్రామానికి చెందిన కొందరు రిజిస్ట్రేషన్ జరిపించటం అప్పుడు సంచలనమే అయినా ప్రభుత్వ అధికారి కావడంతో దాన్ని రహస్యంగా ఉంచటం మరో సంచలనం అంతేకాకుండా 1165 సర్వే నెంబర్లు 200 గజాలు ప్రధాన రోడ్డు ప్రక్కనే చూపించి రిజిస్ట్రేషన్ జరిపించినప్పుడు దానికి హద్దులు తూర్పు, ఉత్తరం, దక్షణం, పడమర. దిశలను పొంతనలేని పేర్లు పెట్టి రిజిస్ట్రేషన్ జరిపించడం మరో సంచలనమే అంతేకాకుండా 2022 సంవత్సరంలో అట్ట భూమిని వదిలి మరల 300 గజాల భూమిని పట్టణానికి చెందిన ఫోర్త్ ఎస్టేట్ కలిగిన వారికి రిజిస్ట్రేషన్ జరిపించడం మరో సంచలనం కోట్ల రూపాయల భూములను ప్రభుత్వ కార్యాలయాల్లో పైసా ఖర్చు లేకుండా వందల గజాల స్థలాలను రిజిస్ట్రేషన్ జరిపించుకోవడం దీనికి ప్రభుత్వ అధికారి కాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు పెట్టి కార్యక్రమానికి పూనుకోవటం మరో సంచలనమే నిజానికి రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న 1165 సర్వే నెంబరు సుమారు నాలుగు ఎకరాల భూమిని పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి పొంతనలేని హద్దులను చూపి రిజిస్ట్రేషన్ జరిపించుకోవడం రిజిస్టార్ సహకరించడం చూస్తుంటే వేలు కాదు లక్షల రూపాయలు చేతులు మారాయని తేటతెల్లమవుతుంది.

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన పట్టించుకునే వారు లేరా!

పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపాన 1165 సర్వే నెంబర్ సమీపంలో మరికొన్ని సర్వే నెంబర్లు కలిగి ఉండటం అటువంటి నెంబర్లలో సుమారు 12 ఎకరాల ప్రభుత్వం భూమి కలిగి ఉండటం కాకుండా ఇటువంటి భూమిని ఇప్పటికే అనేకమంది కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలను కొనసాగించి తో కేవలం నాలుగు నుంచి ఐదు ఎకరాల భూముల మాత్రమే ఉ ఒడటం ప్రస్తుతం ప్రభుత్వనికి సంబంధించిన కార్యాలయాలు ఉండటంతో కబ్జాలు గురికాకుండా ఉన్నాయని అంతేకాకుండా కొన్ని ప్రదేశాల్లో కార్యాలయాలు ఆనుకొని ఉన్న ప్రదేశాలను సైతం కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతుంటే దీనికి రెవెన్యూ శాఖ మరియు విద్యుత్ శాఖ సైతం ఫోర్త్ ఎస్టేట్ గల వారికి పూర్తి సహకారం అందించటం నిజానికి చట్ట ప్రకారం నేరం అయినప్పటికీ ప్రోత్సాహకారాలలో అంతులేని అచ్చోత్సాహాలు ఉన్నాయని తెలుస్తుంది. ప్రభుత్వం భూములను కబ్జా చేసేవారిని పట్టించుకునే పరిస్థితి లేకపోయినప్పటికీ వారికి అధికారులే పూర్తి సహకారం అందించడం తెలంగాణ దురదృష్టకరంగా అని చెప్పుకోవచ్చు.

అసలు అసైన్మెంట్ యాక్ట్ సామాన్యులకు ఏం చెబుతుంది ?

అసైన్మెంట్ యాక్ట్ 1977 అప్పటి ఆంధ్రప్రదేశ్ (బదిలీల నిషేధం) యాక్టు 29. 1 .1977లో అమల్లోకి వచ్చింది.1197 సెక్షన్ నాలుగు లోని సబ్ సెక్షన్(1) బి ప్రకార జిల్లా కలెక్టర్ లేదా ఆయన అధికారి ఇచ్చిన ఏ ఇతర వ్యక్తి అయినా ఏదైనా ఎస్సైన్మెంట్ భూమికి సంబంధించిన చట్టం 1977లోని సెక్షన్ 3 (1) లోని నిబంధనలు ఉల్లంఘించ బడ్డాయని సంతృప్తి చెందితే స్వాధీనంలో ఉన్న వ్యక్తిని తొలగించి తరువాత ఎస్ అండ్ భూమిని తిరిగి ఇవ్వాలని మరియు ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం కాలాను గుణంగా నోటిపై చేసి భూములు గానీ ప్రాంతాలు కాకుండా అసైన్మెంట్ భూమిని పునర్దించాలని ఆదేశించవచ్చు ఈ విషయాన్ని నిర్ణయించిన నిబంధనల ప్రకారం అతను లేదా ఆమె మరోసారి హరత కలిగి ఉంటే అసలు అసైన్మెంట్ భూమిని తిరిగి అర్హత కలిగిన వారికి ఇవ్వబడుతుంది రెండవ నిబంధన ప్రకారం గ్రామం లేక ప్రాంతంలో అర్హులైన భూమి లేని పేదలు అందుబాటులో లేకుంటే తిరిగి స్వాధీనం చేసుకొని భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగిస్తుంటారు.

ఇటువంటి భూ బదలాయింపులు చట్టబద్ధత నిషేధితమే!

ఇటువంటి భూమికి సంబంధించిన బదిలీ దస్తా వేజు లేదా ఇతర పత్రాలు విరోధంగా ఉన్నప్పటికీ దానిని బదిలీ చేయకూడదు మరియు దీనిని ఎప్పటికీ బదిలీ చేయలేదని భావించాలి మరియు తధను గుణంగా ఇటువంటి వాటి కేటాయించిన భూమిలో ఎటువంటి హక్కు లేదా హక్కు ఇటువంటి బదిలీ ద్వారా భూమిని పొందిన ఏ వ్యక్తి లోను కాకూడదు దీనిలోని సబ్ సెక్షన్(2)భూమిలేని పేద వ్యక్తుల కేటాయించిన భూమిని బదిలీ చేయటానికి నిషేధిస్తుంది మరియు ఏ వ్యక్తి కూడా కొనుగోలు బహుమతి లీజు తనఖ మార్పుడే లేదా ఇతరేతర ఏ కేటాయించిన ఆ భూమిని పొందకూడదు సెక్షన్ 3 ప్రకారం సబ్ సెక్షన్ (1) లేదా సబ్ సెక్షన్ (2) లోని నిబంధనలకు విరోధంగా చేసిన ఏదైనా బదిలీ లేదా సముపార్జన చెల్లదు. ఇటువంటి నిబంధనలు ఉన్నప్పటికీ 1165 సర్వే నెంబర్లు నిర్మించిన బహుళ అంతస్తుల భవంతును పూర్తిగా చట్టవిరోధం అని తెలుస్తుంది ఇటువంటి భవంతుకు విద్యుత్ శాఖ సైతం విద్యుత్తును సరఫరా చేయటం చట్టపకారం నేరమే! అంతేకాకుండా 1984 సంవత్సరంలో ఓ ప్రభుత్వ ఉద్యోగికి ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని రిజిస్ట్రేషన్ జరిపించింది కేవలం 200 గజాలు మాత్రమే అయినప్పటికీ చట్ట ప్రకారం నేరమే ఇన్ని అవరోధాలను అధిగమిస్తూ ఫోర్త్ ఎస్టేట్ కోట్ల రూపాయలను భూమిని కబ్జా చేసి బహుళ అంతస్తుల భూములను కట్టడం అధికార యంత్రాంగం సహకరించడం మండలంలోని సంచలనం సృష్టిస్తుంది ఇటువంటి చట్ట విరోధ పనులకు సహకరిస్తున్న అధికారులపై ప్రస్తుతం జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని కోట్ల రూపాయల భూములను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఉ ద్యోగికి అసైన్మెంట్ ల్యాండు రిజిస్ట్రేషన్ చేయడంపై దక్షిణమే స్పందించి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని అలాగే 1165 సర్వేనెంబర్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం పరుచుకునే విధంగా జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ అశ్వరావుపేట పట్టణవాసులు కోరుకుంటున్నారు.

---

## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ.51వేల విరాళం



నంగునూరు, మార్చి 28 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని పెద్ద తాళ్ళల్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రాగుల మల్లేశం రూ.51 వేల విరాళం అందించారు. గౌడ సంఘం నాయకులు తాళ్ళపల్లి వీరయ్య గౌడ్, కోల సతీశ్ గౌడ్, కోల యాదగిరి గౌడ్, గోనెపల్లి శివ గౌడ్, లక్కపల్లి నరసింహులు గౌడ్, కోల చిన్న యాదగిరి గౌడ్, కోల రాజు గౌడ్ తదితరులు రాగుల మల్లేశంను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారి విజ్ఞప్తి మేరకు రూ.51వేల చందా రాశారు. వెంటనే చెక్కును సంఘం సభ్యులకు అందజేశారు.

## కోర్టు రానుంది దూరబారం తగ్గనుంది

## తాత్కాలిక భవనాన్ని సిద్ధం చేస్తున్న ఆర్ అండ్ బి

పటాన్‌చెరు /జిన్నారం/మార్చి 28 (తెలంగాణ పత్రిక) ఎట్ల కేలకు జిన్నారానికి కోర్టు మంజూరు జూనియర్ సివిల్ జడ్జి కం జడ్జి సి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాట్లకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. దీంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కానుంది. వాడిదాకా ఉమ్మడి జిన్నారం మండల వాసులు కోర్టు కేసుల కోసం నర్సాపూర్ కు వెళ్లేవారు. జిల్లా విభజన తర్వాత కోర్టు మెదక్ పరిధిలోకి వెళ్ళింది దీంతో జిన్నారంలో తప్పక ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చింది. మూడేళ్లుగా ప్రయత్నాలు సాగుతున్నాయి సరైన భవనం లేక ఇన్నాళ్లు ఆగిందని సంబంధికులు చెబుతున్నారు. మండల కేంద్రం జిన్నారంలోని త్రిశక్తి భవనం కోర్టు నిర్వాకులు సిద్ధం చేస్తున్నారు ఇందుకుగాను ఆర్ అండ్ బి రూ.84 లక్షలు మంజూరు చేసింది ఆ నిధులతో ఫ్లోరింగ్ తలుపులు కిటికీల పనులు చేస్తున్నారు. అవన్నీ పూర్తయితే ఏప్రిల్ చివరి వారం కల్లా కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. జిన్నారం ఐడిఏ బొల్లారం, గుమ్మడిదల, హత్నూర, రాణాల పరిధి లోని కేసులు ఇక్కడ పరిష్కారం కానున్నాయి. ఇప్పటిదాకా అయ్యా కేసులన్నీ నర్సాపూర్ కోర్టుకు వెళ్లాయి. మూడు మండలాలకు చెందిన నాలుగు ప్రాణాలు దీని పరిధిలో ఉ ఒటాయని అంటున్నారు. ప్రస్తుతానికి అయారణాల పరిధిలో 2 వేల వరకు కేసుల పెండింగ్ లో ఉన్నాయి ఎట్లా 700 వరకు కేసు నమోదు



అవుతున్నాయని అంచనా వేస్తున్నారు శాశ్వత భవన నిర్మాణానికి సైతం అయితే రాల స్థలం కేటాయించారు. మండల కేంద్రానికి కోర్టు రావడంతో ఈ ప్రాంతం మరింత ప్రగతి సాధిస్తుంది అని స్థానికని పేర్కొన్నారు. మండల కేంద్రం జిన్నారానికి కోర్టు చాలా అవసరం. పారిశ్రామిక ప్రాంతములతోపాటు నగరానికి ఆనుకొని ఉన్న ప్రాంతం గతంలో దూరంగా ఉన్న నర్సాపూర్ కు వెళ్లేవారు. ఇప్పుడా పరిస్థితి తప్పనుంది. వచ్చే నెలలో కోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నాయి.బి శ్రీధర్ రెడ్డి, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు.

## ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్



రాయికోడ్/తెలంగాణ పత్రిక మార్చ్ 28/ రాయికోడ్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు కు శుక్రవారం మధ్యాహ్నం రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ మాట్లాడుతూ మండలంలో 38 డిగ్రీల పైన ఉ ష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగ వద్దని,అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే రక్షణ చర్యలు చేపట్టాలని తల పైన క్యాప్,లేదా తలపాగా చుట్టుకోవడం లాంటివి చేయాలని సూచించారు. చల్లని మజ్జిగ,నిమ్మకాయ రసం, అంబలి లాంటివి తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగాలని, ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఉపాధి హామీ పనుల్లోఎండలో పనులు చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వడదెబ్బ తగలకుండా చూసుకోవాలన్నారు

## ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నార్సింగి మార్చ్ 28 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్,డాక్టర్ వైశాలి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 40 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగ వద్దని,అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావలసి వస్తే రక్షణ చర్యలు చేపట్టాలని తల పైన క్యాప్,లేదా తలపాగా చుట్టుకోవడం లాంటివి చేయాలని సూచించారు. చల్లని మజ్జిగ,నిమ్మకాయ రసం, అంబలి లాంటివి తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగాలని, ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఉ పాధి హామీ పనుల్లోఎండలో పనులు చేశేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వడదెబ్బ తగలకుండా చూసుకోవాలన్నారు.

## .ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలి

### రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్

వెల్దుర్తి మార్చ్ 28 తెలంగాణ పత్రికఇంటి నిర్మాణం కోసం దుబార ఖర్చులు చేసి అప్పుల పాలు కావద్దని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం ఇంటి నిర్మాణం చేపడితే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు సరిపోతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ధర్మారం మోడల్ విలేజ్ లో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి మాణిక్యం పర్యటించారు. ఇందిరమ్మ మోడల్ విలేజ్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సుమారు 100 ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు రాగా ఇంటి నిర్మాణాలను జాగ్రత్తగా చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సూచనలు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొంత



ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ ,ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర ఫిషర్ మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్..

### - నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..



మెదక్ జిల్లా ప్రతినిధి,, మార్చ్ 28, (తెలంగాణ పత్రిక), మెదక్ జిల్లానర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన చాపలప్రసాద్ కి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ? 54,000/బి యాభై నాలుగు వేల రూపాయలు గల చెక్కును నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలుజరుగుతుం దనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్ నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు భోగశేఖర్ మాణయ్య ప్రసాద్ విఠల్ గుప్త ఎల్లమయ్య, శ్రీశైలం యాదవ్ జితేందర్ రెడ్డి సేనాదిపతి, జీవన్ రెడ్డి కురుమ నవీన్ చెందాగౌని మహేష్ గౌడ్ సాకేత్ గౌడ్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది...

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 28)ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారుజహీరాబాద్ మండలం వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా

## నిరసన తెలిపిన ముస్లిం సోదరులు..

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28, (తెలంగాణ పత్రిక),,ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు పవిత్ర రంజాన్ మాసం జుమతుల్ విధా చివరి శుక్రవారం నాడు నమాజ్ అనంతరం హత్నూర జామియా మజీద్ లో పెద్ద ఎత్తున మైనారిటీ ముస్లిం సోదరులు తమ చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను తక్షణమే ఉపసంహరించుకోని వక్ఫ్ ఆస్తులను కాపాడాలని కోరారు. ముస్లిం సమాజం ఎన్నటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లును అంగీకరించదని వక్ఫ్ బిల్లును ఉపసంహరించే వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో. హత్నూర మజీద్ కమిటీ అధ్యక్షులు. అబ్దుల్ హాది నవాబ్ సాబ్. ఉపాధ్యక్షులు. షారుల్లా సాబ్. మౌలానా ముఫ్తి అబ్దుల్ బారి.మౌలానా ఇంతియాజ్ అలీ.పాషా భాయ్. వాజిద్. అఫ్జల్. జహీర్. జావిద్. సద్దు.సలీం. ఖలీల్. వహీద్. వసీం. షన్ను. ఆసీఫ్ . ఖదీర్. యూసుఫ్ బాబా. అబ్దుల్ ఖదీర్. మసూద్. రఫీ .ఎజాజ్. అజ్జు ఇమ్రాన్ అఫ్రిద్. ఆరీఫ్ సిరాజ్ సాబేర్. గౌస్. సమీర్ మైనారిటీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపు కోర్టు బార్ అధ్యక్షునిగా వీర మల్లయ్య

(తెలంగాణ పత్రిక )మార్చి 28 చేర్యాల మార్చి 28 మున్సిపు కోర్టు బార్ అధ్యక్షునిగా వీర మల్లయ్య చేర్యాల మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన ఆరేళ్ల వీరమల్లయ్య కు చెరువు కట్ట వాకర్ అసోసియేషన్ తరపున శాలువా, బొకేతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# రైతు సంక్షేమం కోసం సహకార సంఘాలు

### సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి



వెల్దుర్తి మార్చ్ 28 తెలంగాణ పత్రిక వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం లో శుక్రవారం సహకార సంఘం వార్షిక మహాసభ నిర్వహించారు. సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సొసైటీ డైరెక్టర్లు, అధికారులు రైతులు హాజరయ్యారు. సంవత్సర కాలంలో జరిగిన లావాదేవీలను సభ దృష్టికి తీసుకువచ్చారు, 1150 మంది రైతులకు ఐదు కోట్ల 91 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగిందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు గత యాసంగి సీజన్లో 21 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 6319 రైతుల ధాన్యం కొనుగోలు చేశామని వారికి సకాలంలో డబ్బులు చెల్లించామని అన్నారు రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మురళి, కిష్టా గౌడ్, రమేష్ చందర్, నర్సింలు హనుమంతరావు, వెంకట్ రెడ్డి, కార్యదర్శి సిద్దయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తి మార్చ్ 28 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం రథోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 48 వ వార్షికోత్సవం పురస్కరించుకొని నాలుగవ రోజు రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రంగు రంగుల పూలమాలతో రథాన్ని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలను రథంలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డప్పు చప్పుళ్ళు, భక్తి గీతాలు భజన కీర్తనలు ఆలపిస్తూ రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు రథం దాత గడ్డం సిద్ధలక్ష్మి, శ్రీలతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఉదయం సాయంకాలం వెళలో స్వామివారికి ప్రత్యక్ష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ పూజారి పని పంతులు తెలిపారు

## రాజన్నకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుభాకాంక్షలు...



మెదక్ జిల్లా ప్రతినిధి,, మార్చ్ 28, (తెలంగాణ పత్రిక).:పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మాజీ శాసనసభ్యులుమదన్ రెడ్డి గారి నీవాసంలో నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది. ఈ సందర్భంగా మదన్ రెడ్డి గారు ఆవుల రాజి రెడ్డి గారినీ శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి మాజి రైతు సమన్వయ సమితి సభ్యులు సర్పంచ్ రవినాయక్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి,మరియు మిత్ర బృందం పాల్గొనడం జరిగింది...

## పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం

రామాయంపేట మార్చి 28 (తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా రామాయంపేట తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 కు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటుసమావేశలలోబిల్లును,ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీల పోరు గర్జన ఏప్రిల్ 2వ తేది హాలో బిసి చలో ఢిల్లీ అనే నినాదంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. బీసీ సంక్షేమ సంఘం గౌరవ, అధ్యక్షులు మెట్టు గంగారం పోచమ్మల గణేష్,సుం కోజు దామోదర్,మామిడి సిద్ధరాములు, ఉమా మహేశ్వర్ భూమా కిషన్ పచ్చంటి రాము,అల్లాడి వెంకట్ రెడ్డమైన నరేష్,పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1,13,999 దేవాదాయ అధికారి మృత్యుంజయ శాస్త్రి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ, మార్చి 28:శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కలు నిర్వహించగా దేవస్థానానికి రూ. 1,13,999 ఆదాయం వచ్చినట్లు దేవాలయ అధికారి మృత్యుంజయ శాస్త్రి తెలిపారు.వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ జాతర మహెరీత్సవాలు మార్చి 12 నుండి 16 వరకు నాలుగు రోజులు ఘనంగా జరిగాయి.వేలాది మంది భక్తులు పాల్గొని కోరికలు తీర్చే రామలింగేశ్వర దేవాలయానికి సమర్పించిన హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి లెక్కించారు.ఆదాయం వివరాలు:2024 గత సంవత్సర ఆదాయం రూ. 1, 62,064.ఈ సంవత్సరం , హుండీ కట్నాలు అభిషేకాలు దర్శనాలుదుకాణాల మొత్తం ఆదాయం 1 లక్ష 33 వేల 999 రూపాయలు అధికారి పేర్కొన్నారు. గత సంవత్సరం అంటే ఈ సంవత్సరం 28,065 ఆదాయం తగ్గింది అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ తాళ్ల



వెంకటేశ్వర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మృత్యుంజయ శాస్త్రి, ఏడుకొండలు, ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ, మణిశర్మదేవాలయ ధర్మకర్తలు పెరుమాళ్ల జోజి, వాకిటి బిక్షం,లొండ కలమ్మ, ముత్యాల యుగంధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓ మహిళపై అత్యాచారం చేయిస్తానని బెదిరింపులు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన మహిళ

తెలంగాణ పత్రిక,వేములపల్లి మార్చి 28:వేములపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సాయంత్రం ఆమనగల్లు గ్రామానికి చెందిన వంగాల భవాని అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు కలకలం రేపింది. వివరాల్లోనికి వెళితే వంగాల భవాని భర్త, జర్నలిజం రంగంలో 15 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాడు. ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వంగాల వెంకటేష్ ఆర్థిక ఇబ్బందులతో అతను నిర్వహిస్తున్న పత్రికను వేరే వారికి ఇచ్చారు. ప్రస్తుతం వేద న్యూస్ సబ్ ఎడిటర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాల క్రితం దామెర్ల వెంకటయ్య వద్ద 20,000 అప్పు తీసుకున్నాడని ఫిర్యాదులో. భవాని పేర్కొంది. ఆర్థిక ఇబ్బందుల మూలంగా అప్పు తీర్చక పోవడంతో దామెర్ల వెంకటయ్య, భవాని కుటుంబ పరువు తీయడమే కాకుండా తన కుమారుల చేత నడిరోడ్డుపై అత్యాచారం, ఆగయిత్యం చేయిస్తానని హెచ్చరిస్తున్నా డని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ వారు తమకు రక్షణ కలిగించడమే కాక, అండదండలు అందజేయాలని ఆమె కోరారు. ఇది ఇలా ఉండగా తమకు జరిగిన నష్టానికి దామెర్ల వెంకటయ్య పై పరువు నష్టం దావా వేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆమె పోలీసులకు తెలిపారు.



# సిమెంటు పరిశ్రమను అడ్డుకుంటాం

భువనగిరి: ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోబోమని, తరిమికొడతామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. రామన్నపేటలో నెలకొల్పుతున్న సిమెంటు ఫ్యాక్టరీని రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ను ముట్టడించారు. ప్రాణాలైన అర్పించి అంబుజా సిమెంటు ఫ్యాక్టరీని ఆపేస్తా మని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసే వ రకు తిరుగుబాటు చేస్తామని అన్నారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లా డుతూ రామన్నపేట పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని పలువురు రైతుల వద్ద ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు. ఫ్యాక్టరీని నిలుపుదల చేయకుంటే తిరుగుబాటు చేస్తామని జైలుకైనా వెళతామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. ప్రజాఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు.గతంలో సుమారు 360 ఎకరాల భూమిని కొను గోలు చేసి నేడు ఆ రైతుల ప్రాణాలను మింగే పరిశ్రమ నిర్మిస్తామం టే ఊరుకోబోమన్నారు. వ్యవసాయం, కులవృత్తులపై ఆధారపడిన ప్రజలకు పరిశ్రమ ఏర్పాటుతో గాలి, నీరు కాలుష్యకారంగా మారి వ్యవసాయం జరగక ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉపాధి కోల్పోయి ప్రజలు వలసలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. జనావాసాలకు దూరంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా ఎటూ చుట్టు రెండు కిలో మీటర్ల పరిధిలో ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు. ఫ్యాక్టరీని నిలుపుదల చేయకుంటే తిరుగుబాటు చేస్తామని జైలుకైనా వెళతామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. ప్రజాఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు. భువనగిరి మునిసిపల్ మాజీ చైర్మన ఎనబో యిన ఆంజనేయులు, బీఆర్ఎస్



పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యద ర్శులు ఏవీ కిరణ్కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, నర్సింహ, నాకోటి నగేశ, మల్లేశం, దయాకర్, బొక్క మాధ వరెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణను రాజకీయాల కతీతంగా వ్యతిరేకించి కాలుష్య పరిశ్రమను పారదోలాలని అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పరిశ్రమ మూలంగా రామన్నపేట పర్యావరణ ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దయతో భూముల దరలు పెరిగితే రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో మంది ఉపాధి దొరికిందని అన్నారు. ఫ్యాక్టరీని నిలుపుదల చేయకుంటే తిరుగుబాటు చేస్తామని జైలుకైనా వెళతామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనివ్వబోమని హెచ్చరించారు. ప్రజాఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామన్నారు.మండల ప్రజలంతా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమించా లన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్ల అధ్యక్షుడు మేక అశోక్రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ.రేహన, అఖిలపక్ష నాయకులు పల్లపు దుర్గయ్య, ఊట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ.ఫజల్బేగ్, జమీరుద్దీన, నకిరెకంటి నరేందర్, గూనిరాజు, హనుమంతు, గొరిగె సోములు పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులను సందర్శించిన అధికారులు

### - అడిషనల్ డిఆర్డిఓ మరియు ఎంపీడీవో

ఊరుకొండ మార్చ్ 28 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో శుక్రవారం రోజు రాజేశ్వరి అడిషనల్ డిఆర్డిఓ నాగర్ కర్నూల్ మరియు ఎంపీడీవో కృష్ణయ్య కలిసి మాదారం గ్రామంలో చెరువు పూడికతీత పనులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సమాన పనికి సమాన వేతనం కింద ఆడా, మగా ఇద్దరికీ సమానంగా కూలీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు కొలతల ప్రకారం పనిచేస్తే రూ. 300/- కూలీ వచ్చే అవకాశం ఉందని, పనికి వచ్చిన ప్రతి ఒక్కరు ఖచ్చితంగా హాజరు వేయించుకోవాలని అడిషనల్ డి ఆర్ డి ఓ కూలీలకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.



అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గల నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్శనలో ఈ. కృష్ణయ్య ఎంపీడీఓ, లక్ష్మణ్ ఎంపీఓ, నర్సింహా ఏపీవో, కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శి, రోజా టి ఏ, వెంకటయ్య ఎఫ్ ఏ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెక్సిస్ టెక్నోస్కూల్ రెండవ వార్షికోత్సవం మంత్ర ముగ్ధులను చేసిన చిన్నారుల వేషధారణ

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: తెలంగాణ పత్రిక నారాయణఖేడ్ మండల కేంద్రంలోని నెక్సెస్ టెక్నో పాఠశాల రెండవ వార్షికోత్సవాన్ని గురువారం స్కూల్ ఆవరణంలో చదువుల తల్లి సరస్వతి మాత ప్రతిమాను పూజించి దీపారాధనతో చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మాట్లాడుతూ ప్రస్తుతం జీవిస్తున్న ఈ ప్రపంచంలో అన్నిటికీ మూలం మూలాధారం, చదువే అని అన్నారు. చదువుకునే పిల్లలు నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకుండా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యను అభ్యసించే విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ, సర్వసభ్య సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రథమంగా తల్లి దైవంగా, ద్వితీయంగా తండ్రి దైవంగా,తృతీయంగా విద్యాబుద్ధులను బోధించే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులే దైవమని అన్నారు. పాఠశాలలో బోధించిన బోధనలను శ్రద్ధ బుద్ధులతో అభ్యసించినట్లయితే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉంటాయని అన్నారు. చదువుతోనే సర్వసభ్య సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు, ఉన్నతమైన పదవులను, ఉన్నతమైన ఉద్యోగాలను,పొంది ఉన్నతంగా బ్రతికే అవకాశం ఉంటుందని అన్నారు.పాఠశాల వార్షికోత్సవ



కార్యక్రమానికి వీక్షించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చిన్నారుల నృత్య నాట్య ప్రదర్శనలతో, వేషధారణతో మంత్రముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమంలో , విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవం



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 28 రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామంలో శ్రీనల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం,ప్రతేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు నైవేద్యాలు పెట్టి,ఒడి బియ్యం పోశారు,అనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు.

## ఈ డాక్టర్ కు అన్ని అవార్డులే ప్రముఖ వైద్యునికి దక్కిన మరో అవార్డు




వెల్దుర్తి మార్చ్ 28 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలంఎంతో కష్టపడి చదువుకొని డాక్టర్ నియామకమై తన సొంత ఊరికి సేవ చేసేందుకు వచ్చిన వెంకటయ్యకు అవార్డుల పంట దక్కింది గ్రామానికి చెందిన నాల చెరువు మల్ల గౌడ్ నరసమ్మ దంపతుల కుమారుడు వెంకటయ్య మృదు సభావి చిన్నతనంలో నుండి చదువుల్లో రాణిస్తూ హైదరాబాద్కు వెళ్లి ఉ న్నత చదువులు అభ్యసించి అప్పట్లో ప్రభుత్వ ఉద్యోగాలు కోకొల్లలుగా ప్రభుత్వ ఉద్యోగాలుగా వచ్చినప్పటికీ గా వచ్చినప్పటికీ ప్రక్కన పెట్టి వైద్య వృత్తిని ఎంచుకొని గాంధీలో మెడిసిన్ చదువుకొని డాక్టర్ అయ్యారు అయినప్పటికీ అక్కడి స్థిరపడి ఉండాలని కుటుంబ సభ్యులు ఒత్తిడి చేసినప్పటికీ కన్న ఊరి ప్రేమతో వెల్దుర్తిలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ను స్థాపించి రెండు దశాబ్దాలకు పైగా గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నారు తన తండ్రి పేర మల్లికార్జున నర్సింగ్ హోమ్ అనే స్థాపించి 24 గంటల వైద్య సేవలను గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నారు

ఇప్పటికీ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు రోగుల అనుకూలంగా డబ్బులు తీసుకొని వైద్యం అందిస్తున్నారు ఇప్పటివరకు సేవరత్నం గౌడనంది పురస్కారం అవార్డులను అందుకున్నారు బంగారు మెగా హెల్పింగ్ జాతీయ ప్రతిభ పురస్కారాల గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ బంగారు నంది అవార్డు అందుకున్నారు కరుణ సమయంలో వెంకటయ్య చేసిన సేవలకు స్వచ్ఛంద సంస్థలు అభినందించి పలువురు అవార్డులను అందజేశారు

## వేలం,పాటలో ఇసుకను కైవాసం చేసుకున్న గౌరీ మల్లారెడ్డి



రామయంపేట మార్చ్ 28 (తెలంగాణ పత్రిక)రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున పర్మిషన్లు లేకుండా విచ్చల విడిగా ఇసుక డంపులను మైనింగ్ అధికారులు స్వాధీన పరచుకున్న ఇసుకను శు క్రవారం రోజున రామాయంపేట మండల తహసిల్దార్ రజిని కుమారి బహిరంగంగా వేలం పాట నిర్వహించారు.వేలం పాటలో సర్కారువారి పాట,30,816. నిర్ధారించగా గౌరీ గారి మల్లారెడ్డి అనే వ్యాపారి 1,11,500లకు వేలం పాటలొ ఇసుకను,కైవాసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ రామాయంపేట మండల పరిధిలో అనుమతి లేకుండా అక్రమ ఇసుక డంపులు ఏర్పాటు చేస్తే చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని రామాయంపేట తహశీల్దార్ రజని కుమారి అన్నారు.అనంతరం వేలంపాటలో ఇసుకను కైవాసం చేసుకున్న వ్యక్తి వద్ద నుండి వేలం, నగదు రికవరీ చేసుకొని ఇసుకను వారికి అప్పగించారు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి, తెలంగాణ పత్రిక28చిన్నంబావి మండల కేంద్రంలోని 108 అంబులెన్సును ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రత్నం ఆకస్మిక తనిఖీ చేశారు.అంబులెన్సులోని పరికరాలు వాటి పనితీరును,రికార్డులను పరిశీలించారు.చిన్నంబావి మండల ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా,ప్రయివేటు వాహనాలు ఆశ్రయించకుండా,వెంటనే 108 సిబ్బందికి కాల్ చేయాలని,సేవలు వినియోగించుకోవాలని మండల ప్రజలను కోరారు.కార్యక్రమంలో టెక్నీషియన్ నరేందర్,పైలట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యానికి కారణం అవుతున్న మురికి నీరు



తెలంగాణ పత్రిక చారకొండనాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ దళితవాడలో మురుగునీటి కాలువ సమస్య చాలా రోజుల నుంచి ఉంది. ఆ సమస్యను స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం చేస్తుండడంతో ప్రజలు ఈ మురుగునీటి వల్ల, దుర్వాసన వల్ల ఇబ్బంది పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి పారిశుద్ధ పనులను నిర్లక్ష్యం చేయకుండా కాలనీని నీటిగా ఉంటే అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యంగా జీవిస్తామని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు .

## అక్రమ ఇసుక రవాణా రెండు ట్రాక్టర్ పట్టివేత:రూరల్ ఎస్సై లక్ష్మయ్య



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 26: తక్కెళ్ళపాడు మూసి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న ట్రాక్టర్ లను సీజ్ చేసిన మిర్యాలగూడ రూరల్ ఎస్సై.వివరాల ప్రకారం మిర్యాలగూడ మండల పరిధిలోని తక్కెళ్ళపాడు మూసి వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో రూరల్ ఎస్సై సిబ్బందితో పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తడకమళ్ల గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ లను పట్టుబడి చేసి కేసు నమోదు చేశారు. నిందితుల వివరాలు:తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాంబాబు, గూడుగుంట్ల నరేష్ లు అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్న నేరస్తులపై కేసు నమోదు చేయడమైనది సీజ్ చేసిన టాక్టర్లను స్టేషన్ ను తరలించారు.రూరల్ ఎస్సై లక్ష్మయ్య వివరాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లను నియమించాలి



వలిగొండ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల న్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి మైసోల్ల నరేందర్, పట్టణ నాయకులు ఏసోఫ్, చేగూరి లక్ష్మణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుబ్బాక : దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్, రాజక్కపేట, ఎల్లపూర్ గ్రామాలతో పాటు అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, చౌదర్ పల్లి గ్రామాల్లో ఎమ్మార్వో నల్లా వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్ శర్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహా రెడ్డి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివోఏలు, ఐకేపీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి

తొగుట:ప్రతి విద్యార్థి దేశ భక్తి తోపాటు సామాజిక బాధ్యత వ్యహరించాలని తొగుట సీఐ ఎస్ కే లతీఫ్ అన్నారు. మండల కేంద్రంలో లోని తొగుట పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఐ రవికాంత్ రావు ఆధ్వర్యం లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ పోలీసుల వద్ద ఉన్న ఆయుధాలు ప్రజలకు ఉపయోగపడేవి,ఆపిసర్ లకు ఉపయోగపడే ఆయుధాల గురించి తెలిపారు. ప్రజా ప్రతినిధుల భద్రత కోసం తీసు కోవాలని జాగ్రత్తల గురించి చెప్పారు. పోలీసువిధుల గురించి క్లిప్తంగా వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూ ర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే...

### - జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 28:మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నల్గొండ జిల్లా, గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే ఉందని, వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు.వీటన్నిటిని అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, సరైన సమయంలో వైద్య చికిత్సలు పొందడం, పుట్టబోయే బిడ్డ, పుట్టిన పిల్లల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దేవరకొండ ప్రాంతంలో సంభవించే ప్రతి శిశు మరణం కేసును కూలంకషంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకుంటే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుడతారని, అవయవాలు సరిగా లేకుండా పుడతారని, ముఖ్యంగా మేనరికం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు . గర్భిణీ స్త్రీలు తీసుకునే భోజనం పైనే భావితరాలుఆధారపడి ఉంటాయన్నారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు ,పప్పులు వంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు ,కూరగాయలతో పాటు, మాంసకృతులు తీసుకోవాలని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా చూసుకోవాలని, ఆయా సమయాలలో టీకాలు వేయించడం, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ,ఓఆర్ఎస్ పాకెట్లు, కొబ్బెర నీళ్లు , పళ్ళ రసాల వంటివి గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం అంతగా పుడతారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు మంచి స్థానంలో ఉండాలంటే ఇప్పటినుండే పౌష్టికాహారంతో పాటు, బాగా చదువుకోవడం, ముందస్తు ప్రణాళిక వేసుకోవడం చేయాలన్నారు. మగ, ఆడ వివక్షతను విడనాడాలని, ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు, చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్ఘాటించారు.దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించేందుకు ప్రయత్నించాలని ,అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుందని,ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మగపిల్లాడైన, ఆడపిల్ల అయినా ఒకటే అని, అందువల్ల ఆడ, మగ తేడా లేకుండా చూడాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతేకాక ప్రసవమైన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని ప్రసవానికి ముందు ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎట్టి పరిస్థితులలో మేనరికం వివాహాలు చేసుకోవద్దని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నుండి బయటపడేందుకు



ఐరన్ మాత్రలు తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని దీనివల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత వస్తుందని ,ఆరోగ్యమైన బిడ్డ పుట్టడం తల్లి తీసుకునే ఆహారం పైన ఆధారపడి ఉంటుందని, కిషోర బాలికలు, మహిళలు జంక్ ఫుడ్ తీసుకోవద్దని ,ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేసినట్లయితే కిషోర బాలికలు వయసుకు ముందే రజస్వల కాకుండా ఆపవచ్చని,అలాగే బహిష్టులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. మహిళలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని ,అవయవాలు సరిగా లేకపోవడం వంటి వాటితో బిడ్డలు పుడతారని, ఎంసీపీ కార్డులను తప్పనిసరిగా వాడాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాల ఎడమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పి హెచ్ సి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో పద్మ మాట్లాడారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి బయటపడిన అనిత అనే కిషోర బాలిక తనకు రక్తం ఏ విధంగా పెరిగిందో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఏఎస్పీలు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు .కాగా తహసిల్దార్ కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని తెలుసుకొని ఫర్నిచర్ సమస్యను తీరుస్తామని చెప్పారు.గుడిపల్లి తహసిల్దార్ మధు హాసిని, పిహెచ్ సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రణాళిక ప్రకారం నల్లగొండ ను అభివృద్ధి చేస్తా...!!

### ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 28:ప్రణాళిక బద్ధంగా నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.శుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగినీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో పది పదిహేను రోజుల్లో వరి కోతలుపూర్తయితాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్ను పూర్తిగా నింపుతామని, దానివల్ల పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ తో పాటు, కోటి రూపాయలతో 8 ఎం వి ఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.600 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని, ప్రజలు వారి బాధ్యతగా భావించి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. డంపింగ్ యార్డ్, ఎస్టీపీలను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులందరూ మూడు నెలలు మున్సిపల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ,ప్రత్యేకించి వార్డు అధికారులు సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం దృష్టికి ,తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పారిశుధ్యం విషయంలో సహకరించడంతోపాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్ డి ఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. టిఎఫ్ఐ డిసి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని,ఈ రెండు గుట్టలను కలిపేలా రోప్ వే మంజూరు చేస్తామని, వీటిని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నల్గొండ పట్టణ సమీపంలో బక్కతాయికుంట లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పనులకు మూడవ తేదీ శంకుస్థాపన చేయనున్నామని,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు వల్ల నల్గొండ పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయినట్లు ఆయన తెలిపారు.అంతకు ముందు మంత్రి జిల్లా అధికారులతో పై అంశాలపై సమీక్షిస్తూ పట్టణంలో చేపట్టిన తాగునీటి ట్యాంకులతో పాటు, చండూరు, హాలియా పట్టణాలలో చేపట్టిన తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మే మొదటి వారంలో తాగునీటికి ఇంకా డిమాండ్ ఉండే ఆస్కారం ఉన్నందున ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, తాగునీటి పనులు అన్నింటిని



ప్రత్యేకించి వాటర్ ట్యాంక్ పనులను అదనపు సిబ్బంది నియమించి పూర్తిచేయాలని అన్నారు. పానగల్ రిజర్వాయర్ను పూర్తిగా నీటితో నింపాలని, ఏకేబిఆర్ నుండి రెండు మోటార్లు నడిపిస్తూ పానుగల్ కూడా వచ్చేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.నల్గొండ పట్టణంలోని తాగునీటి పరిస్థితిని ఆయన మాజీ కౌన్సిలర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే మొత్తం వార్డులను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవి చాలా ముఖ్యమైందని ప్రతి పౌరుడికి నీళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వాన్నిదని తెలిపారు.ప్రాపర్టీ టాక్స్, రెవెన్యూ కలెక్షన్లపై మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్యాక్స్ వి చెల్లించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు వేరుగా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి పారిశుధ్యం విషయంలో సహకరించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, రెవెన్యూ కలెక్షన్ పై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# తనిఖీలు సరే.. రికవరీ ఏదీ!

పెద్దపల్లి:ఉన్న ఊరిలో పని కల్పించేందుకు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకం అక్రమాలతో అభాసుపాలవుతోంది. పర్యవేక్షణ కరవై రూ.లక్షలు పక్కదారి పడుతున్నాయి. మండుటెండలో కష్టించిన కూలీ శ్రమ దోపిడీకి గురవుతోంది. వలసలకు అడ్డుకట్ట వేయడం మాట ఎలాగున్నా అక్రమార్కులతో కుమ్మక్కైన అధికారులు నిధులు స్వాహా చేస్తున్నారు. తనిఖీలపై చూపుతున్న శ్రద్ధ నిధుల రికవరీపై లేకపోవడంతో అక్రమాలు పరిపాటిగా మారాయి. పనికి వెళ్లని కూలీల పేరిట నిధులు పక్కదారి పడుతున్నాయి. కొలతల నమోదులో అవకతవకలతో కూలీల శ్రమలో కోత పడుతోంది. కొంతమంది పని చేయకున్నా రికార్డు చేసి వేతనాలు చెల్లిస్తున్నారు. నేల స్వభావం గట్టిగా ఉండటంతో వేతనం గిట్టుబాటు కావడం లేదు. బోగస్ జాబ్‌కార్డులు సృష్టించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. కంప్యూటరులో నమోదు చేసే క్రమంలో జరిగే తప్పులతో వేతనాల్లో హెచ్చు తగ్గులు వస్తున్నాయి. వేటు పడుతున్నా మారని తీరు ఉపాధిహామీలో పక్కదారి పట్టిన నిధులను రాబడం అధికారులకు తలకు మించిన భారంగా మారింది. అవినీతి, అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నా అక్రమాలు తగ్గడం లేదు. గడిచిన తొమ్మిదేళ్లకు సంబంధించి గణాంకాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. జిల్లాలో రూ.83.64 లక్షలు పక్కదారి పట్టగా ఇప్పటివరకు రూ.76.12 లక్షలు మాత్రమే రికవరీ అయ్యాయి. నిబంధనలు కఠినంగా అమలు చేయకపోవడంతో అక్రమార్కులు తిరిగి చెల్లించేందుకు వెనుకాడుతున్నారు. జిల్లాలో గత కొన్ని సామాజిక తనిఖీ నివేదికలు పరిశీలిస్తే రామగిరి మండలంలో రూ.1,01,073, కమాన్‌పూర్‌లో రూ.19,722, అంతర్గాంలో రూ.67,082, ముత్తారంలో



రూ.43,703, పాలకుర్తిలో రూ.58,476, ఎలిగేడులో రూ.20,202, ధర్మారంలో రూ.1,08,941, జూలపల్లిలో రూ.10,266, కాల్వశ్రీరాంపూర్‌లో రూ.25,351, సుల్తానాబాద్‌లో రూ.33,630, పెద్దపల్లిలో రూ.59,412 చొప్పున నిధులు దుర్వినియోగమయ్యాయి. కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేటలో హాజరు నమోదులో తప్పులతో కూలీలు నష్టపోయారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లో పనికి చేయకున్నా కొందరు వేతనాలు పొందారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఉపాధిహామీ పనులపై పర్యవేక్షణ పెంచుతున్నాం. కూలీల వివరాల నమోదులో పొరపాట్లను సరి చేస్తున్నాం. బోగస్ హాజరు వ్యవహారంపై పర్యవేక్షిస్తున్నాం. తనిఖీల్లో వెలుగుతు చూసిన అవకతవకలకు సంబంధించి నిధుల రికవరీకి చర్యలు తీసుకుంటున్నాం.

## సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు

ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ వీడియోలో నాలుగు ఆహార పదార్థాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు. ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు.



# అసంపూర్తి వంతెన నిర్మాణానికి అడుగులు

వేములవాడ: గత రెండేళ్లుగా వివిధ కారణాలతో అసంపూర్తిగా నిలిచిపోయిన వేములవాడలోని మూలవాగుపై వంతెన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. వంతెనకు ఇరువైపులా భూసేకరణకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో అడ్డంకులు తొలగిపోనున్నాయి. ఆధ్యాత్మిక పట్టణమైన వేములవాడలోని మూలవాగుపై రెండు వంతెనల నిర్మాణంతోపాటు ఇరువైపులా సుందరీకరణ పనులు చేపట్టడానికి అప్పటి ప్రభుత్వం 2015 సంవత్సరంలో రూ.28 కోట్ల కోర్‌నెట్ నిధులను మంజూరు చేసింది. ఇందులో వంతెనల నిర్మాణానికి రూ.12 కోట్లను కేటాయించారు. దీంతో పనులు చేపట్టిన గుత్తేదారు మూలవాగుపై పడమర వైపు వంతెన నిర్మాణాన్ని పూర్తి చేశారు. రెండో వంతెన పనులు మొదలు పెట్టినప్పటికీ భారీ వర్షాలు, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా వంతెన నిర్మాణంలో పనులు ఆగుతూ సాగుతూ చివరికి నిలిచిపోయాయి. మూలవాగుపై వంతెనల నిర్మాణంతో ఆధ్యాత్మికత ఉట్టి పడేలా డిజైన్ చేశారు. 12 మీటర్ల వెడల్పు, 190 మీటర్ల పొడవుతో రెండు వంతెనల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో పడమర వైపు వంతెన పూర్తయి వినియోగంలోకి రాగా, రెండోది మధ్యలో ఆగిపోయింది. దీంతో పాటు వంతెనకు ఇరువైపులా కూడళ్లను ఆధ్యాత్మికత ఉట్టి పడేలా సుందరీకరణ చేయాల్సి ఉంది. ఇందుకు భూసేకరణ పూర్తి కావాల్సి ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతాల్లో భూములు, ఇళ్లు కోల్పోయే వారికి పరిహారం అందించేందుకు రూ.6. 96 కోట్లను ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసింది.

# బోరు బావి పనులు ప్రారంభం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 28 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాలా గ్రామంలో బోర్ బావి పనులను మండల బిజెపి నాయకులు శుక్రవారం ప్రారంభించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రూపాయలు 1.20 లక్ష రూపాయలు కేటాయించారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు గోపాల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ సబ్ స్టేషన్లో బ్రేకర్‌ను ప్రారంభించిన ట్రాన్స్ కో ఎస్ఈ

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 28 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలోని 33/11 కె. వి విద్యుత్ సబ్ స్టేషన్లో రూపాయలు 10 లక్షలతో ఏర్పాటు చేసిన బ్రేకర్ ను జిల్లా ట్రాన్స్ కో ఎస్ఈ సాలియా నాయక్ శుక్రవారం ప్రారంభించారు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతున్నాను అన్నర్ రైతులకు విద్యుత్ సమస్యలు ఉంటే సిబ్బందికి చెప్పాలన్నారు కార్యక్రమంలో అధికారులు గంగారం, రఘుపతి, నవీన్, తదితరులు పాల్గొన్నారు



## అగ్ని వీర్ ఆర్మీకి ఎంపికైనా కోకస్ మన్నూర్ యువకుడు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 28:- బోథ్, ఇచ్చోడ మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన గోపుల నాగచైతన్య అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. దేశానికి సేవ చేయాలనీ దృఢ సంకల్పంతో కష్టపడి చదివి అనుకున్నది సాధించానాని తెలిపారు.



తల్లిదండ్రులు గోపుల ప్రమీల - వినోద్ కుమార్ పెదనాన్న పెద్దమ్మ గోపుల మంజులా - శివకుమార్ వ్యవసాయం చేస్తారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదానికినా నిలువెత్తు నిదర్శనం అని తల్లిదండ్రులు , బంధుమిత్రులు గ్రామస్తులు కొనియాడారు పలువురు అభినందించారు.

## మంచి నీటి సమస్యలపై సుడిగాలి పర్యటన

**- ఎంపీడీవో కొండా లక్ష్మణ్**

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి- మార్చి 28:-బోథ్, ఇచ్చోడ ,జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మిషన్ భగీరథ నీరు, సరిగ్గా వస్తున్నాయా లేదా హ్యాండ్ బోర్లు , నూతులు, బోర్ బావులు అండ్ పంపులు గానీ ఉన్నాయా వాటిలో నీళ్లు అడుగంటాయా , భూగర్భ జలాలు కొరత గ్రామాలను కనుగొనాలని ఉద్దేశం మేరకు గురువారం రోజున ఎంపీడీవో కొండా లక్ష్మణ్ ఈ మిషన్ 17-4-2025 వరకు కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల లోని సిరిచాల్మా గుండాల,ఎల్లమ్మ గూడా, చిత్రాగూడా చుట్టుపక్క గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఎపివో, ఎంపివో, మిషన్ భగీరథ ఎఈ పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ఎల్హెచ్ఎం శాంత్ కుమార్ కు ఘనంగా వీడ్కోలు

సోన్ మండలం మార్చి 28 తెలంగాణ పత్రిక సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో లో ఫిమేల్ లిటరసీ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న శాగంటి శాంత్ కుమార్ శారద ఈరోజు పదవీ విరమణ చేశారు సుధీర్ఘంగా 40 సంవత్సరాల పాటు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి నేడు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పలువురు అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎమ్మార్వో, ఎంపీడీవో ఇతర మండలాల ఎంఈఓ లు హాజరైనారు స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ వినోద్, అంపోలి మురళీధర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి తదితరులు హాజరై పదవీ విరమణ చేస్తున్నటువంటి శాగంటి శాంత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు అలాగే వారి విశ్రాంత జీవితము ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కార్యక్రమంలో పాఠశాల చిన్నారులుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి

# రైతులపై పంజాబ్ ఆప్ ప్రభుత్వం, పోలీసుల దాడులపై నిర్మల్ లో నిరసన...



నిర్మల్ జిల్లా (ప్రతినిధి)- తెలంగాణ పత్రిక-మార్చి 28:- పంజాబ్‌లో రైతుల నిరసనపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కే.ఎమ్) ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన చేశారు. సందర్భంగా జిల్లా ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.ఏ ప్రధనకార్యదర్శి నూతన్ కుమార్, ఏ.ఐ.కే.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజు మాట్లాడుతూ.. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్ మరియు శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారని అన్నారు. ఖనౌరి మరియు శంభు సరిహద్దులలో ఆందోళన చేస్తున్న రైతుల టెంట్లు మరియు వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు మరియు ఇతర ఉపకరణాలను ఎత్తుకెళ్ళారన్నారు. ఖనౌరి, శంభు పంజాబ్ సరిహద్దులను ఆందోళన చేస్తున్న రైతులు , కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు హర్యానా పోలీసులు మూసివేశారని. రైతు సంఘాలు ఎం.ఎస్.పి సి2 50% రుణమాఫీ వంటి నిజమైన, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం పోరాడుతున్నాయని, నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నందున వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా మరియు వారిని అప్పుల నుండి విముక్తి చేయడం ద్వారా రైతుల పోరాటాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ. 16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిందని, కానీ ఒక్క రూపాయి కూడా రైతు రుణాన్ని మాఫీ చేయలేదని మండిపడ్డారు. వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఎం.ఎస్.పి. సి2 50% రుణ మాఫీ తప్పనిసరి కాబట్టి, కార్పొరేట్ శక్తులకు, పోలీసు అణచివేతకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన లో రైతులు ప్రజలు కదిలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్షులు డకూరు తిరుపతి, ఏ.ఐ.కే.ఎస్ జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, గిరిజన సంఘం అధ్యక్షులు శంభు, ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా నాయకులు గోనె స్వామి, గుట్ల ప్రసాద్, మంక శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి

మందమర్రి టౌన్ మార్చి 28 (తెలంగాణ పత్రిక) యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి మండలంమున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాయాతిరుపతియాదవ్మందమరి పట్టణంలో ఉన్న 24 వార్డులలో గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగం ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వైస్ ప్రెసిడెంట్ మాయాతిరుపతియాదవ్ ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉందని ఎండల వలన నీటి ఎద్దడి లేకుండా చూడాలని, కరెంటు కోతలు లేకుండా చూడాలని వీధి దీపాలను కొన్నిచోట్ల లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ఆ ప్రదేశాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ సిస్టం సరిగా పనిచేసేలాగా చూడాలని మందమర్రి లో ఉన్న పలు సమస్యల పై మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది.



సానుకూలంగా స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకులు

# రబి సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 28:- శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ త్రాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ తోఫా సీఐ చేతుల మీదగా అందజేత

మందమర్రి టౌన్ మార్చి 28 (తెలంగాణ పత్రిక)ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా సీఐ శశిధర్ రెడ్డి చేతుల మీదుగా ముస్లిం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.అనంతరం సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూముస్లిం సోదరులు ఎంతగానో ఆదరించే అల్లాకు ఈనెల ఎంతగానో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటూ భక్తిని చాటుకుంటారు.ప్రతి ఒక్కరు మతాలకు అతీతంగా వచ్చే ఉగాది పండుగ మరియు రంజాన్ పండుగ కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారుఅందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని సూచించారు.అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ.ప్రజలంతా ముస్లిం హిందూ అన్నదమ్ముల్లాగా పండుగ జరుపుకోవాలని అలాగే ఇంతటి మహా కార్యక్రమానికి సహకరించిన బిర్లా టి ఎస్ ఎం దాడి రాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫునముందస్తుగా మంచిర్యాల జిల్లా ప్రజలందరికీ



రంజాన్ పండుగ శుభాకాంక్షలుఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్ కార్యదర్శి, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, జావిద్ పాషా, ఎండి ఇసాక్, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్-బీజేపీ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

**- జై బాపు-జై భీమ్-జై సంవిధాన్.. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 38:- శుక్రవారం ముధోల్ మండలంలోని ఏడ్ బిడ్ గ్రామంలో మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యం లో "జై బాపు జై భీమ్ జై సంవిధన్" అనే కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ మాట్లాడుతూ.. రైతు బంధు రైతు రుణమాఫీ 80% ఇప్పటివరకు జరిగింది ఇంకా మిగతా 20% ఉంది అది కూడా రాబోయే రోజుల్లో ఖచ్చితముగా రుణమాఫీ మరియు ఇందిరమ్మ ఇంట్లు మరియు ఇల్లు లేని వారికి ఖచ్చితముగా ఇండ్లను ఇపిస్తాము అని నారాయణ్ రావు పటేల్ గ్రామప్రజలు హామీ ఇచ్చారు. బి.జె.పి ప్రభుత్వం దేశంలో కులం పేరిట మతం పేరిట ఘర్షణ సృష్టిస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తోందని మండిపడ్డారు. కాబట్టి ప్రజలారా రాష్ట్రాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ మరియు బీజేపీ ప్రభుత్వం ఈ రెండు పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి అని మాట్లాడారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్.. అనే నినాదాన్ని



గడపగడపాకి తీసుకెళ్ళాలి అని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అబ్దుల్ అదీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సారంగాపూర్ ముధోల్ ఇన్చార్జి మరియు రాష్ట్ర మహిళా ఉప అధ్యక్షురాలు కృష్ణవేణి. నిర్మల్ జిల్లా మహిళా బ్లాక్ కమిటీ అధ్యక్షురాలు లక్ష్మి. కొట్టే శేఖర్. శంకర్ చంద్రే మరియు ముత్యం రెడ్డి ప్రెమ్నాథ్ రెడ్డి, పోతారెడ్డి, అజీమ్ మరియు దేవిదాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రైసైకిల్ అందజేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి

కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 28,తెలంగాణ పత్రికకొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా ,శిశు , వయో వృద్దురాల శాఖ ఆధ్వర్యంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ వారి ద్వారా నిర్వహించిన క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ట్రిసైకిల్ లను అందజేసిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ డైనమిక్ లిమిటెడ్ వారు




వికలాంగులకు త్రిసైకిల్ లను అందించడం అభినందనీయం అని అన్నారు ఇలా వారి ఎన్నో స్వచ్ఛంద సేవలు చేయాలని అన్నారు , ప్రభుత్వం హామీలో చెప్పిన విధంగా వారికి పెన్షన్ అందజేయడం లో విఫలం అయింది అని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక ఊరు బేజారు...

## ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారి






బోథ్ మండలం (ఆదిలాబాద్) మార్చ్ 28, (తెలంగాణ పత్రిక):- ఒక ఉన్నతమైన పదవులలోవుండి సంఘంలో గౌరవ మర్యాదలతో ఉంటు పది మందికి ఆదర్శంగా నిలవాల్సిన అధికారులే లంచాలకు అలవాటు పడి చేతివాటం ప్రదర్శిస్తూ అందినకాడికి లంచాలు దండుకుంటున్నారు. సహాయం కోసం వెళ్లిన బాధితులను డబ్బులు దోచుకుంటు అడ్డంగా ఏసీబీకి చిక్కుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంవత్సర కాలంలో దాదాపు ఆరుగురు వివిధ శాఖలకు సంబంధించిన ఆఫీసర్లు లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారంటేనే పరిస్థితిని అంచనా వేయవచ్చు. తాజాగా శుక్రవారం లంచం తీసుకుంటూ మాస్ మీడియా అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టుబడినారు. వివరాలు పరిశీలిస్తే, ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామంలో ఇటీవల ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును జిల్లా మాస్ మీడియా అధికారి గురువారం తనిఖీ చేస్తూ సీల్ చేశారు. కాగా ఈ మెడికల్ షాపును తిరిగి ఓపెన్ చేయాలంటే తనకు రూ. 30 వేలు కావాలని బాధితుడిని లంచం అడిగినట్లు అధికారులు తెలియజేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేల లంచం తీసుకుంటూ ఉండగా సదరు మాస్ మీడియా జిల్లా అధికారి రవిశంకర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలియజేశారు.







బోథ్, మార్చ్ 28 ,తెలంగాణ పత్రిక గత కొన్ని రోజులుగా మండలంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. గత25 సంవత్సరాల లో ఎప్పుడు ఏర్పడని నీటి కొరత ఈ సంవత్సరం ప్రజలు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం ప్రజలు పనులు మానేసి పగలు రాత్రి అనే తేడా లేకుండా నీటి కోసమే అవస్థలు పడుతున్నారు. ఏ రోజు కా రోజు ఈరోజుకు ఇంటి అవసరాలకు తగ్గ నీళ్లు దొరికితే చాలు భగవంతుడా అని ప్రార్థిస్తున్నారు. దిన దిన గండం నరకప్రాయం అన్న పరిస్థితిగా ప్రజల జీవనాలు తయారయ్యాయి. ఇటు రాజకీయ పార్టీలు కూడ బోథ్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాలను కోరడంని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.

### చేతులు కాలిన తర్వాతే :-

బోథ్ మండలంలో ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో కాకున్న ఎంతో కొంత నీటి సమస్య అనేది గత 10 సంవత్సరాల నుంచి కూడా ఉన్నది. కానీ దీనిపైన ఇటు అధికారులు గాని ఇటు ప్రభుత్వలుగాని పూర్తి శ్రద్ధ తొ శాశ్వత మైన పరిష్కారం దిశగా ఆలోచించడం లేవు. సమస్య గురించి అవగాహన ఉన్న అధికారులు, రాజకీయనాయకులు కూడ తమ పబ్బం గడుపుకోవడానికే చేసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగగానే విమర్శిస్తున్నారు.

### విచ్చలవిడి వాడకం వద్దు పరిమితి ముద్దు :-

ఉంటే ఉగాది లేకపోతే శివరాత్రి అన్న మాదిరిగా మన మండల పరిస్థితులు తయారయ్యాయి. మండలానికి గల వనరులను ఇక్కడి ప్రజలు కచ్చితంగా పరిమితితో వాడుకోగలిగితే కొద్ది వరకు ఈ సమస్యను మనం అధిగమించే అవకాశాల లేకపోలేవు.ఎందుకంటే మితిమీరిన నీటి వాడకం నీటిని దుర్వినియోగం చేయడంతో సమానమే. ఉన్నప్పుడు నీటి ఆవశ్యకతను గుర్తించకుండా ఏడా పెడ భూగర్భ జలాలను తోడేసి విచ్చలవిడిగా వాడడం, ఇంకుడు గుంతలు నిర్మించుకోకపోవడం తొ ఎండాకాలం వచ్చేసరికి నీటి కొరత ఎక్కువవుతున్నాయి.

### రైతన్నలు ఆత్మ విమర్శ చేసుకోవాలి.:-

ప్రకృతి ప్రసాదించిన నీటిని కూడా తమ ఒక్కరికి సొంతం అన్నట్టు వాగులలో చెరువులలో ఇష్టా రీతిలో మోటార్లు బిగించి నీళ్లను ఇష్టా రీతిలో తోడేస్తున్నారు.ఒక్క బోథ్ పట్టణంలోనే వందల మోటార్లు నడుపుతున్నారంటే మండలం మొత్తంలో ఎన్ని బోర్లు నడవాలి. దీంతో కనీసం పశుపక్షాదులకు కూడా తాగడానికి నీరు లేకుండా పోతుంది.రైతున్నలు ఇంత చేసిన చేతికొచ్చిన పంటలు కూడా ఎండిపోయే పరిస్థితులు నెలకోన్నాయి. అందరి భూములకు మూడు పంటలు తీసే సామర్థ్యం లేకపోయినా ఒకరిని చూసి మరొకరు వాగులను చెరువులలో మోటార్లు వేసుకొని పండించడానికి ప్రయత్నం చేయడం వల్లే ఇప్పుడు ఇలాంటి సమస్యలు వస్తున్నాయని కొందరు సామాన్య ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### చెక్కడ్యాంలకు చిల్లు మరమ్మతులు నీల్లు:-

బోథ్ పట్టణ కేంద్రంలో గల చెక్ డ్యామ్ తెగిపోయి నీరు కొన్ని సంవత్సరాలనుండి వృధాగా పోతుంది దాన్ని ఇటు అధికారులు అటు నాయకులు చూస్తున్నారు తప్ప దానికి పూర్తి స్థాయిలో మారమ్మతులు చేసి శాశ్వతమైన పరష్కారం చేయడానికి ముందుకు రావట్లేదు. ఇలా మండలం చుట్టు పక్కల కనీస నిర్వహణ లేకపోడంతో చాల వరకు మత్తడులు వాటి ప్రాధాన్యతాను పోగొట్టుకొని ప్రజలకు ఉపయోగపడకుండా పోతున్నాయి.

### ఆదుకున్న చేరువమ్మను మరిచామా :-

గడిచిన 15 సంవత్సరాలలో ఈ ప్రాంతంలో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోకపోవడానికి, అలాగే ఇక్కడి రైతులు మూడు పంటలు తీయడానికి కారణమైన తల్లిలాంటి చెరువున ఇక్కడి ప్రజలు మరిచారు. చెరువు నిర్మాణమైన తర్వాత నుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా పూడికలు తీయలేదంటే నే పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు, దీంతో చెరువు పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీటి నిలువ చేసుకునే సామర్థ్యం సగానికి సగం పడిపోయింది. దీనికి తోడు చెరువులలో రైతులు మోటార్లు వేసి ఇష్టార్జిన నీళ్లు లాగేయడంతో చెరువు కాస్త క్రికెట్ గ్రౌండ్ లా మారిపోయింది. ఆపదలో ఆదుకున్న చెరువుని నిర్లక్ష్యం చేయడంతోనే మండలానికి ఈ పరిస్థితి దాపురించిందని ఇక్కడి సామాన్య ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### ఉపాధి హామీతో చెరువు ఊతం :-

ప్రభుత్వం ఊర్లలో ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు 100 రోజుల పని దినాలను కల్పిస్తుంది. ఇందులో భాగంగానే చెరువులలో కూడ పూడికలు తీయించి వచ్చే సంవత్సరానికైనా నీరు ఎక్కువగా నిలువ ఉండేటట్లు చేయాలని ఇక్కడి ప్రజల ఆకాంక్ష. చెరువు పూడిక వల్ల ఇటు ఉపాధి హామీ పనులు చేసే వారికి ఎక్కువ పని దినాలు కల్పించడంతోపాటు ఊరికి నీటి సమస్యను కూడా తీర్చినట్టు అవుతుంది.

### వాటర్ బెడ్ ఎక్కడ :-

బూత్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కరత్వాడ చెరువు నుండి పట్టణానికి నీళ్లు అందించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వాలు వాటర్ బెడ్ నిర్మించింది. కానీ ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ అక్కడ వాటర్ బెడ్ కు సంబంధించిన ఆనవాళ్లు తప్ప ఇంకా ఏమి మిగలలేదు. చెరువు సుందరీకరణకు కూడా నిధులు మంజూరైనట్టు, సంబంధిత గుత్తి దారు కొద్ది వరకు పనులు చేసి మధ్యలోనే విడిచిపెట్టినట్టు ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. తప్పు ఎవరిదైనా శిక్ష పూర్తి మండలం అనుభవిస్తుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటర్ బెడ్పనులు పూర్తి చేసి పట్టణానికి నిరందించాలని ఇక్కడి ప్రజల చిరకాల కోరిక.

## వేణుగోపాల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్

రెబ్బేన తెలంగాణ పత్రిక మార్చ్ 28 : తేదీ: 03.04.2025 గురువారం నుండి తేదీ 05-04-2025 శనివారం వరకు గోలేటి లోని శ్రీ భీమన్న మైదానం లో 36వ శ్రీ వేణుగోపాల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా %+వీ% ఎం విజయ బాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల లో రాష్ట్రం లోని జట్ల తో పాటు కోల్ బెల్ట్ జట్లు పాల్గొననున్నాయని అయన తెలిపారు. ఈ నెల 3 వ తేదీ ఉదయం 8 గంటలకు టోర్నమెంట్ ప్రారంబోత్సవం మరియు 5 వ తేదీ మద్యాహ్నం విజేత లకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున బెల్లంపల్లి ఏరియా లోని క్రీడాకారులు, క్రీడా అభిమానులు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో కాంటలు ప్రారంభించాలి

పొతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 28 : రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో కాంటలు ప్రారంభించాలని, దొడ్డు రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ అందజేయాలని కోరుతూ మండల కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రైతులు వినతి పత్రం అందజేశారు. వేసవికాలంలో అకాల వర్షం వడగండ్ల వాన పడే అవకాశం ఉందని మెరుపులు ఉరుములు కాలాన్ని గుర్తించి గుర్తించి సకాలంలో కాంటలు ప్రారంభించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని అదికారులు, ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. కానీ కోనుగోలు చేయడం లేదని రైతులు ప్రవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని దీంతో బోనస్ రాక



రైతులు నష్టపోతారని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో బజరంగ్ హనుమాన్లు, అశోక్, గిరిధర్, రమేష్, శంకర్, సురేష్ తదితరలు పాల్గొన్నారు.

## 9 వ సారి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 28 :- నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తొమ్మిదవ సారి అందరి మన్ననలు పొందుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అల్లూరి మల్లారెడ్డి విజయం సాధించడం ఒక చరిత్రేనని ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని కోరుతూ పలువురు అభినందనలు తెలియజేశారు. అందులో భాగంగా నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ పుష్పగుచ్చమిచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే

### -ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:- 28ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ ఉగాది నుండి సన్న బియ్యం రేషన్ బియ్యంగా ఇవ్వడం జరుగుతుందని, వాటిని అక్రమంగా మహారాష్ట్రకి ఎగుమతి కాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిదని, ఎక్కువగా రేషన్ నిజామాబాద్ నుంచి అక్రమంగా సప్లై చేస్తున్నారని, గతంలో నిజామాబాద్ ఎమ్మెల్యే కూడా రేషన్ బియ్యాన్ని అమ్ముకున్నారు, ఇలా రేషన్ బియ్యం పేదవాడికి తక్కువగా అక్రమ దారులకు ఎక్కువగా ఉపయోగపడుతుందని, దీన్ని నివారించాలని దీని ద్వారా కూడా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుందని, దీనిపై సీనియర్



మంత్రులతో కమిటీ వేసి అక్రమ బియ్యానికి అడ్డుకట్ట వేయాలని, అలాగే రేషన్ కార్డులు కూడా అర్హులకు మాత్రమే ఇవ్వాలని, అనర్హులకు తక్షణమే తీసి వేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.

## వర్ని మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-28 వర్ని మండల కేంద్రంలోని సీసీడీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.ఈ విందుకు రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి లు హాజరయ్యారు.ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ని మండల తహసీల్దార్ సాయిలు, వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబు, వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## టకేలకు ముగిసిన ఓబులాపురం మైనింగ్ కేసు విచారణ

అప్పట్లో సంచలనం సృష్టించిన ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ ఎట్టకేలకు ముగిసింది. 2009 డిసెంబరు 7న సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో సీబీఐ కోర్టు మే 6న తీర్పు వెలువరించనుంది. ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, అలీ ఖాన్, బి.కృపానందం నిందితులుగా ఉన్నారు. ఈ వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి కూడా ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ, ఆమెపై ఉన్న కేసును 2022లో హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుకు సంబంధించి సీబీఐ 219 మంది సాక్షులను విచారించింది. 3,337 డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకుంది. 2011 డిసెంబరులో సీబీఐ మొదటి చార్జిషీట్ దాఖలు చేసింది. 9 మంది నిందితులపై 4 చార్జిషీట్లు నమోదు చేసింది. లింగారెడ్డి అనే నిందితుడు కేసు విచారణలో ఉండగా మరణించాడు.

## నిర్మల్ పోలీస్ - ఆరోగ్య భరోసా....

- సమాజ భద్రత మీ బాధ్యత-మీ ఆరోగ్య రక్షణకూ తీసుకోవాలి జాగ్రత్త

-మీరు బాగుంటేనే-సమాజం భద్రంగా ఉంటుంది

-ఎస్పీ డా.జి. జానకీషర్మిల ఐపిఎస్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 28:- ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో మరియు నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటంలో జిల్లా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లవేళలా బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుందని గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యది కారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్లకు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది. ఈ పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్విరామంగా జరపటంలో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు, పోలీస్ సిబ్బందికి శుక్రవారం నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రతలు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున అందరికి ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు. ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా ఆనందంగా ఉన్నన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, ఎస్ఐ లు , ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## తహసిల్దార్ ఇంద్రకర్ అనితను సత్కరించిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28రాజపేట తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రకర్ అనితను శుక్రవారం బిజెపి, టిఆర్ఎస్ పార్టీలవారు వేరువేరుగా సత్కరించారు.రాజపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన రాజపేట మండల తహసీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాస్,రేణిగుంట తాజా మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేకర్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్,సాదన బోయిన శెంకర్,మెండు భగవాన్ రెడ్డి,మార్క శివ, బొంగోని నర్సయ్య,పుప్పాల నరేష్, శాపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకుల జస్వంత్,ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## గచ్చిబౌలి స్టేడియంలో 4వ కియో నేషనల్ కరాటే పోటీలు

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 28,గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు.. పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి , ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ నిఖత్ జరీన్ , మాజీ అంతర్జాతీయ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్ ,





ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగ%శీ% నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కొరకు ప్రత్యేక శ్రద్ధతో తగిన సౌకర్యాలను సమకూర్చి క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలలో ప్రతిభాపాటవాలను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, క్రీడాకారులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, నేషనల్ కరాటే అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి వస్తే సమగ్ర పురోగతి..

- స్థానిక సంస్థల్లో యువత పోటీ చేయాల్సిన అవసరం
- పారదర్శక పాలనకు విద్యావంతులైన యువతే మార్గం
- ప్రజల సమస్యలకు యువ నాయకత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం
- సాంకేతికత, డిజిటల్ సేవల వినియోగం రాజకీయాల్లో కీలకం
- వారసత్వ రాజకీయాలను ఎదుర్కొని యువత ముందుకు రావాలి
- స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు యువతకు మద్దతుగా నిలవాలి
- నేటి యువతే రేపటి నాయకులు" %-% వి. జానకి రాములు గౌడ్




తెలంగాణ పత్రిక/షాద్ నగర్(రంగారెడ్డి: స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేస్తే సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయి. యువతలోని శక్తి, కొత్త ఆలోచనలు, నిబద్ధత రాజకీయ వ్యవస్థకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని సమాజ శ్రేణులు భిప్రాయపడుతున్నాయి.పాలనలో యువత పాత్ర కీలకంప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావడం అత్యవసరం. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సేవలు, పారదర్శక పాలన వంటి మార్పులు రావాలంటే యువత పాలనలోకి రావాల్సిందే. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాల్లో సమర్థవంతమైన పాలన కోసం యువత చురుగ్గా పాలిటిక్స్‌లో పాల్గొనాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.ప్రజల సమస్యలకు పరిష్కారంస్థానిక సమస్యలు నీటి సరఫరా, రహదారులు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత లాంటి అంశాలు ప్రజల జీవితాలకు ముడిపడి ఉంటాయి. యువ నేతలు నూతన ఆలోచనలు, సమర్థవంతమైన పాలన ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపగలరు.నాయకత్వ లక్షణాలు - భవిష్యత్తు రాజకీయాలకు మార్గంయువత రాజకీయాల్లోకి రావడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఇది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదిగే అవకాశాన్ని కల్పిస్తుంది. అయితే, ప్రస్తుతం స్థానిక సంస్థల్లో వారసత్వ రాజకీయాలు కావడం, యువతకు పోటీ చేసే ఆర్థిక వనరులు లేకపోవడం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి.యువతకు ప్రోత్సాహం అవసరంయువత రాజకీయాల్లోకి రాకుండా ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ప్రత్యేక అవకాశాలు, రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు యువ నాయకత్వ అభివృద్ధికి మద్దతుగా ఉండాలి."నేటి యువతే రేపటి నాయకులు" అన్న దృష్టితో సమాజం మార్పు కోసం యువత ముందుకు రావాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని లింగంధన గ్రామానికి చెందిన వి. జానకి రాములు గౌడ్ సూచించారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28ఆలేరు మండలానికి చెందిన న్యాయవాది రవి కుమార్ నూతన గృహప్రవేశం శుక్రవారం ఆలేరు లోని బీసీ కాలనీ నందు జరిగింది. ఈ నూతన గృహప్రవేశానికి భారత్ విభూషణ్ జాతీయస్థాయి అవార్డు గ్రహీత గంగదారి సుధీర్ కుమార్ హాజరై వారికి శుభాభినందనలు తెలియజేసి, న్యాయవాది శ్రీ రవి కుమార్ గారిని పట్టు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియరు జర్నలిస్ట్ సాగర్ గారు మరియు రామచందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ భూములను కాపాడండి...

### - శంషాబాద్ డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కేవై ప్రణయ్.

శంషాబాద్ ప్రతినిధి, మార్చి 28,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ లో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని గురువారం నాడు శుక్రవారం నాడు శంషాబాద్ డిప్యూటీ తాసిల్దార్ కు సిఐటియు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.శంషాబాద్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా కాపాడాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కేవై ప్రణయ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు తదితర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి భూములన్ని కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతుంటే అధికారులు మాత్రం స్పందించకుండా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండి కబ్జా చేసే వాళ్లకు తొత్తులుగా మారుతున్నారని మండిపడ్డారు.ఇదేమిటి అని అడిగితే మా దృష్టికి రాలేదు మాకు తెలియదు అనే సమాధానం వస్తుందని పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు కాలువలలో చెరువులలో తవ్విన మట్టినితో ఇల్లు నిర్మిస్తున్న పట్టించుకోనటువంటి పరిస్థితి ఈ శంషాబాద్ మండలంలో దాపురించినదని ప్రభుత్వ భూమి ప్రజల సొమ్ము ప్రజలకు ఉపయోగపడేటటువంటి భూమి అలాంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను రక్షించకుండా భూ కబ్జాదారులకు కట్టబెడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శంషాబాద్ మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులు పాతి కంచ నిర్మించి బోర్డులు పాతి మళ్లీ ఎవరు రాకుండా కాపాడాలని అన్నారు అదే రకంగా చెరువులో కుంటలు కబ్జాకు గురయ్యాయన్నారు.కుంటలలో చెరువులలో ఇల్లు నిర్మించారు. వీటిని కూడా సర్వే చేసి ఇండ్లను కూలగొట్టి చెరువులను కాలువలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని అన్నారు




లేదంటే సిపిఎం పార్టీగా భూ పోరాటం తప్పదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు నీరటి మల్లేష్, ఏపూరిపవన్ కుమార్, జె సామిల్, కొత్తపల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంచాల ముస్లిం సోదరులు

### -మైనార్టీ భవనం కోసం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

మంచాల మార్చ్ 28 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలంలో వివిధ కార్యక్రమాల పర్యటనలో భాగంగా ఆరుట్ల గ్రామానికి విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల కోసం కమ్యూనిటీ భవనం కావాలని ఎమ్మెల్యేకు విన్నవించు కున్నారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తప్ప కుండా మైనార్టీ కమ్యూనిటీ భవనం కోసం నిధులు మంజూరు చేయిస్తాను అని హామీ ఇవ్వటం జరిగింది.అనంతరం ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రికి అభినందనలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకుడు వింజమురి ప్రేమకర్ రెడ్డి,మంచాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్,నాయకులు హరి కిషన్ రెడ్డి,రాములు,జంగయ్య,పందుల లింగం గౌడ్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 28,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన వారికి సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. జూకల్ గ్రామానికి చెందిన చాకలి శేఖర్ కు రూ.60,000 రూపాయలు. చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన సార. జంగయ్య కు.60,000 పిల్లల్ని కూడా గ్రామానికి చెందిన పి. వసంతకు.26,500 పాలమాకుల గ్రామానికి చెందిన మహమ్మద్ హాజీరా బేగంకు 17,000 అల్లికోల్ తాండ కు చెందిన వారికీ14,000రూపాయలు లోకల్ గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మమ్మ కు 16,000 రూపాయల చెక్కులను అందజేశారు. సందర్భంగా రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి అనేది ఒక వరం లాంటిది ప్రతి ఒక్కరు వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ



సంతోషం వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్,పాలమాకుల %ఖీజూ% వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మల్లారెడ్డి,నరేష్ గౌడ్, మాజీ సర్పంచులు సత్యానంద్,నరసింహ ముదిరాజ్, కృష్ణ,జుర్కి రమేష్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిఫ్టీ కొట్టిన కెప్టెన్ పటిదార్...

ఈ సీజన్ తోనే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కొత్త కెప్టెన్ గా బాధ్యతలు అందుకున్న రజత్ పాటిదార్ ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్ పై బాధ్యతతో కూడిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్ లో సీఎస్కే టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దాంతో మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 196 పరుగులు చేసింది.బెంగళూరు ఇన్నింగ్స్ లో పటిదార్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. పటిదార్ 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 51 పరుగులు చేశాడు. ఫిల్ సాల్ట్ 32, విరాట్ కోహ్లీ 31, దేవదత్ పడిక్కల్ 27 పరుగులు చేశారు. ఆఖర్లో టిమ్ డేవిడ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.

## పెండిగు బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి మాజీ సర్పంచ్ పోస్టు కార్డు ద్వారా వినతి

### -రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి

ఇబ్రహీంపట్నం మార్చ్ 28 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి,దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో పోస్టాఫీసు దగ్గర ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డు పంపారు.అనేక నిరసనలు,ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు.ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమంనకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రి కి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు.అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదు అని అడిగారు.హంగులు,ఆర్భాటాలకు,ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# పాఠశాల మైదానాన్ని శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక శిబిరం లో భాగంగా మూడవ రోజు శుక్రవారం రఘునాథపురం ప్రాథమిక పాఠశాల హలో మైదానాన్ని శుభ్రం చేశారు.కంప చెట్లను తొలగించి పాఠశాల మైదానంను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారుకళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ కమటం రమేశ్ వివరాలు చెప్పారు.

# ఏప్రిల్ మాసం నుండి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ...

**- రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.2024-25 పంట సంవత్సరంలో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500/- చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇపుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగా సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు.ఇందుకు సంబందించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులు,13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా,వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారు.మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం100% సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయింపు చేయటం జరిగింది.

# యువత ఆన్ లైన్ బెట్టింగ్‌కు బానిస కావొద్దు

**- తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28యువత,విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాది%శీ%చవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు ని కలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు, పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు.పిల్లలు ఉన్నత స్థాయిలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.


# మోత్కూర్లో జర్నలిస్టుల ఒక్కరోజు దీక్ష...





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (మార్చి 28)మోత్కూరు మండల జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు ఇచ్చిన కూడా అధికారులు ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై శనివారం మోత్కూరు మండల జర్నలిస్టు ఒక్కరోజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడారు. ఒకరోజు దీక్షా కార్యక్రమాన్ని మండల టిఆర్ఎస్ సిపిఐ సిపిఎం బిజెపి బీసీ రిజర్వేషన్ సాధన సమితిఎస్ఎఫ్ఐ నాయకులు చేరుకొని మద్దతు తెలిపి మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకొని జర్నలిస్టులకు కేటాయించిన భూములను వెంటనే వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అధికారికంగా కలెక్టర్ ఉత్తర్వులతో 2023లో ఇచ్చిన ఇండ్లస్థలాలను వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కేంద్రంలోని జామచోట్ల బావి రోడ్డు లోపల సర్వే నెంబర్ 151 లో 28 మంది జర్నలిస్టులకు 120 గజాల చొప్పున అందజేశారు.ప్లాట్లు పంపిణీ చేయడంతో జర్నలిస్టులు స్థలంలోనికి వెళ్ళగా కొందరు ఆ భూమి మాదంటూ జర్నలిస్టులకు అడ్డుపడుతున్నారు. వెంటనే అధికారుల చరవ తీసుకొని మాట్లాడతాను మాకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

# జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28ఏఐసిసి,పీసీసీ పిలుపు మేరకు జై బాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబుల్ ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.

# బేగంపేటకు చెందిన కవి రచయిత భోగ హరినాథ్ కు ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన కవి రచయిత భోగ హరినాథ్ ను పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఆయన వివరాలు చెప్పారు.జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో, తేజ సాహిత్ సాహిత్య సేవా సంస్థ ప్రజాభారతి భవన భారతి అమ్మ యాది ఫౌండేషన్ ఆత్మీయ భారతి ఫౌండేషన్ సౌజన్యంతో, శ్రీ విశ్వవసునామ ఉగాది ఉత్సవాలలో భాగంగా రాయగిరి గ్రామంలో సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో కవి సమ్మేళనం నిర్వహించగా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ కట్ట ముత్యం రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా కవి సమ్మేళనం లో పాల్గొన్నటువంటి కవులకు రచయితలకు సన్మానంలో భాగంగా రచయిత భోగ హరినాథకు సన్మానించడం జరిగింది.అరుదైన ఇట్టి అభినందన సత్కారానికి బోగ హరినాథ్ ఎంపిక కావడం రాజపేట మండలానికి గర్వకారణమని బోగ హరినాథ్ రచనలతో రాష్ట్రంలో రాజపేట ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఆలోచించే విధంగా,మేలుకొల్పే విధంగా ఆదర్శంగా బోగ హరినాథ్ రచనలు, కవిత్వం ఉంటాయని రాజపేట మండల జర్నలిస్టుల ఫొరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తెలుపుచూ హరినాథ్ ను అభినందించారు.

# ఇప్ప వెంకటయ్య సేవలు ఆదర్శం అభినందనీయం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28రాజపేట మండలం బొందుగుల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇప్ప.వెంకటయ్య సేవలు అభినందనీయం ఆదర్శమని పలువురు కొనియాడారు.ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు నాయకులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు బంధువులు పాల్గొని మాట్లాడారు. ఇప్ప వెంకటయ్య పద్మ దంపతుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ నిరంబరుడు శ్రేయోభిలాషి బొందుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ఇప్ప వెంకటయ్య అన్నారు. తన 25 సంవత్సరాల పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని నుండి పదవి విరమణ పొందడం బాధాకరమని డీఈవో అన్నారు.విశ్రాంత పాధ్యాయుగా ఉండి పలు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని డీఈవో సత్యనారాయణ చెప్పారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్, జిల్లా పిఆర్టి యు.ఎస్ అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, రాజపేట ఎంఈఓ చంద రమేష్,ఎంపీడీవో కె.నాగవేణి, నాయబ్ తహసీల్దార్ ఎస్. వెంకట్ రెడ్డి. బొందుగుల సంధ్యారాణి, ఉపాధ్యాయులు కే.రాజేశ్వరి ఆర్.అఖిల,విద్యా వాలంటరీ సువర్ణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జంగిటి కృష్ణ,రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొంపెల్లి మనోజ్ కుమార్ బంధువుల ప్రధానోపాధ్యాయులు జే. ప్రభాకర్,పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శివకుమార్,రాజపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంతి, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్,వంచ ఉపేందర్ రెడ్డి, జంగిటి కృష్ణ,బొమ్మ కంటి బాలరాజ్, పెంటపర్తి మాదవ రేడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ షాపురం శ్రీశైలం గౌడ్,గ్రామ ప్రజలు ప్రముఖులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఇప్ప వెంకటేశ్వర్లు పద్మ దంపతులను గజమాలతో శాలువలతో మెమెంటులతో సన్మానం చేశారు.

# అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుంది





**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 28:శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ...అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయి. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేలు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దష్ప్రచారం చేస్తున్నారు.అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలి.అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుంది.కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో చెప్పారు.నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం.ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుంది.మహాకుంభమేళ తరహాలో రజతోత్సవ సభ జరుగుతుంది.25 వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించింది.సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించాము.అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాము.ప్రజలు,రైతులు,మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తాము.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపాము.కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపాము.ఫీజు రియింబర్స్ మెంట్ పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చింది.ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు.ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం.ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయి.ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయి. ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉంది.అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుషపదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యకరంగా మాట్లాడారు.ముఖ్యమంత్రి చరిత్రలో వ్యాఖ్యలు నల్ల మరకగా ఉండిపోయిందన్నారు.

# నర్మాలలో ఘనంగా శబే ఖదర్ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ముస్లిమ్ సోదరులు ఘనంగా శబే ఖదర్ వేడుకలు స్థానిక మస్జీద్ లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే పవిత్ర రంజాన్ మాసంలో 26 రంజాన్ నాడు మస్జీద్ లో శబే ఖదర్ వేడుకలు జరుపుకున్నామని హాఫిజ్ సయ్యద్ ఉస్మాన్ శబే ఖదర్ రాత్రి యొక్క గొప్ప తనాన్ని మరియు పవిత్ర రంజాన్ లో ఉండే ఉపవాసలా గురుంచి, తరావి నమాజ్ మరియు ఫిత్ర జకాత్ గురుంచి వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఖాసీం, అహ్మద్ హుస్సేన్, మహమ్మద్ అహ్మద్, ముస్తఫా, అహ్మద్, బాబా,సమీర్, రహీమ్,సోహెల్, సయుఫ్,హుస్సేన్, జమీర్, జహీర్, జాహెద్, జిలాని, సమీర్, ఆజాం, అర్ఫాత్, ఫరీద్ తదితరులు ఉన్నారు.